సాక్షి 24|7

నాగర్‌కర్నూల్

మంగళవారం 29-8-2017

1వ తేదీన ప్రారంభం



రైతు సమన్వయ సమితుల ఏర్పాటును సెప్టెంబర్ 1 నుంచి ప్రారంభించనున్నాం. ఈ సమన్వయ సమితుల సభ్యులు ఎప్పటికప్పుడు రైతులకు అవగాహన కల్పించడంతో పాటు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు రైతులకు చేర్చడంలో కీలక పాత్ర వహించనున్నారు. భవిష్యత్‌లో రైతు సమన్వయ సమితుల పాత్ర కీలకం కానుంది.

– సుజాత, వ్యవసాయ శాఖ అధికారి, వనపర్తి జిల్లా

ఇక్కడి వారు రైతులు కాదా?

* మల్లన్నసాగర్ బాధితులకే రూ.12లక్షల పరిహారం ఇస్తారా
* అన్ని ప్రాంతాల్లో ఒకే తరహా పరిహారం ఇవ్వాల్సిందే
* బీజేపీ జాతీయ నాయకుడు నాగం జనార్దన్‌రెడ్డి

16లో

– తిమ్మాజిపేట

హరితహారం లక్ష్యాన్ని చేరాలి

* సాకులు చెబితే చర్యలు తప్పవు
* ఉపాధి హామీ పథకాన్ని వినియోగించుకోండి
* జిల్లా అధికారుల సమీక్షలో కలెక్టర్ ఈ.శ్రీధర్

– నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్

వివరాలు 16లో

ఆటలతో మనోవికాసం



* క్రమశిక్షణతోనే నిర్దేశిత లక్ష్య సాధన
* చిన్నతనం నుంచే క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి
* ఎస్పీ కల్మేశ్వర్ సింగెనవర్
* ముగిసిన హైదరాబాద్ రీజియన్ తైక్వాండో పోటీలు


4లో

మినీ FOCUS సాక్షి మంగళవారం ఆగస్టు | 29 | 2017 9లో




రైతే రాజు!

* అన్నదాతలే సభ్యులుగా గ్రామ సమన్వయ సమితులు
* 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ఏర్పాటు ప్రక్రియ
* 10 నుంచి 14వరకు మండల సమితులు.. ఆపై జిల్లా స్థాయిలో...
* మంత్రి జూపల్లి కృష్ణారావు, లక్ష్మారెడ్డికి ఏర్పాటు బాధ్యతలు అప్పగించిన ప్రభుత్వం



సాక్షి, వనపర్తి: వచ్చే ఖరీఫ్ నుంచి సాగు ఖర్చుల నిమిత్తం రైతులకు ఎకరాకు రూ.4వేల చొప్పున అందించనున్నట్లు ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ఈమేరకు రైతుల వివరాలు తేల్చేందుకు రైతు సమగ్ర సర్వే చేపట్టారు. ఇదే సమయంలో పథకం అమలులో ఎలాంటి లోటుపాట్లకు తావివ్వొద్దనే భా వనతో రైతు సమన్వయ సమితుల(సంఘాల)ను ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. రైతులు వేయాల్సిన పంటలు, మద్దతు ధర

మిగతా 2వ పేజీలో ▶



రచ్చ.. రచ్చ..

ముదురుతున్న రౌడీషీటర్ల వ్యవహారం

* జిల్లాలో 70మందిని గుర్తించిన పోలీసులు
* బస్టాండ్లు, ప్రధాన సెంటర్లలో పోస్టర్ల ఏర్పాటు
* ఎస్పీకి వ్యతిరేకంగా ఎమ్మార్పీఎస్ నాయకుల ప్రదర్శనలు
* కులసంఘాలు, పోలీసుల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం

సాక్షి, నాగర్‌కర్నూల్: సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ అశాంతిని సృష్టిస్తున్న వారిని గుర్తించి, వారిపై రౌడీషీట్ నమోదు చేయడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. ఎస్పీ కల్మేశ్వర్ సింగెనవర్ జిల్లాలోని 20పోలీస్‌స్టేషన్ల పరిధిలో మొత్తం 70మంది నేర చరిత్రను గమనించి వారిని రౌడీషీటర్లుగా ప్రకటించారు. అంతటితో ఆగకుండా ఆయా మండలాల పరిధిలోని బస్టాండ్లలో, జన సంచారం ఉన్న ప్రాంతాల్లో వారి పోస్టర్లను అంటించడంతో ఈ వ్యవహారం జిల్లాలో సంచలనం సృష్టించింది. రౌడీషీటర్లుగా పోలీసులు గుర్తించినవారిలో ఎక్కువమంది దళితులే ఉన్నారన్న

మిగతా 2వ పేజీలో ▶

చట్టానికి లోబడే వ్యవహరిస్తాం



పోలీసులు ఎవరి పక్షం వహించరు. చట్టానికి లోబడే శాంతిభద్రతల పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. సామాన్య జనం శాంతియుత వాతావరణంలో జీవించాలంటే కొందరిపై చర్యలు తీసుకోక తప్పదు. అందరి నేర చరిత్రను దృష్టిలో ఉంచుకునే వారిపై రౌడీషీట్‌ను తెరిచాం. మాపై ఎవరి ఒత్తిళ్లు లేవు.

– కల్మేశ్వర్ సింగెనవర్, ఎస్పీ

రైతే రాజు!

▶ మొదటి పేజీ తరువాయి

ఎక్కడికక్కడే నిర్ణయించడంలో రైతులే సభ్యులుగా ఉండే ఈ సమితులు కీలకపాత్ర పోషించనున్నాయి. ఇందుకోసం గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో రైతు సంఘాల ఏర్పాటుపై ప్రభుత్వం ఆదివారం మార్గదర్శకాలను విడుదల చేసింది.

తొలుత గ్రామస్థాయిలో..

ప్రభుత్వం తాజాగా జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం తొలుత గ్రామస్థాయిలో రైతు సమన్వయ సమితులు ఏర్పాటుచేస్తారు. ఈ ప్రక్రియ సెప్టెంబర్ 1 నుంచి 9వ తేదీ వరకు పూర్తవుతుంది. ఆ తర్వాత 10వ తేదీ నుంచి 14 వరకు మండల సమన్వయ సమితులు, ఆ పై జిల్లా స్థాయి సంఘాలను ఏర్పాటు చేయనున్నారు. ఈ సమన్వయ సంఘాలకు నోడల్ అధికారిగా జిల్లా కలెక్టర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు వ్యవహరిస్తారు. వనపర్తి, నాగర్‌కర్నూల్, జోగులాంబ గద్వాల జిల్లాల్లో సమితుల ఏర్పాటు బాధ్యతలు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు, మహబూబ్‌నగర్ జిల్లా బాధ్యతలను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి.లక్ష్మారెడ్డిని ప్రభుత్వం అప్పగించింది.

మూడో వంతు మహిళా రైతులకే అవకాశం

రైతు సమన్వయ సంఘాల్లో మూడో వంతు మంది మహిళా సభ్యులకు అవకాశం కల్పిస్తారు. గ్రామీణ వ్యవసాయ రంగంలో మహిళల పాత్ర ఎంతో కీలకమైంది కావడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇక రైతు సమన్వయ సంఘంలో సభ్యులుగా ఉండే రైతులు వ్యవసాయం చేసే వారై ఉండాలనే నిబంధన విధించారు. గ్రామస్థాయి సమన్వయ సంఘాల్లో 15 మంది, మండల స్థాయి కమిటీ, జిల్లా స్థాయి సంఘాల్లో 24 మంది రైతులు సభ్యులుగా ఉంటారు. వీరిలో మూడో వంతు అంటే ఐదు నుంచి ఎనిమిది మంది మహిళలకు స్థానం కల్పిస్తారు. అంతేకాకుండా కులాల ప్రాతిపదికన అన్ని వర్గాల వారికి అవకాశం కల్పించనున్నారు.

రైతులకు అవగాహన కల్పించడమే బాధ్యత

రైతు సంఘాలను శక్తివంతంగా తీర్చిదిద్దాలన్న ప్రణాళికతో ఈ సమితులు ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు వెల్లడించారు. రైతులకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలపై ఈ సంఘాలు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలి. క్రాప్ కాలనీలు, ఎకరానికి రూ.4 వేల పెట్టుబడి, వాతావరణ పరిస్థితులు, పంటల రకాలు, సేంద్రియ పద్ధతులు, మార్కెటింగ్ అవకాశాలు, మూలనిధి వినియోగం, పంటల బీమా, పంటల స్టోరేజీ, సాగునీటి వాడకం, వ్యవసాయంలో నూతన పద్ధతులు, శాస్త్రీయ విధానాలు, భూమి రకాలు, సొంత విత్తనాల ఏర్పాటు, దళారి వ్యవస్థ నిర్మూలన వంటి అంశాలపై సమన్వయ కమిటీలు అవగాహన కల్పించాల్సి ఉంటుంది.

ఈనెల 31న శిక్షణ కార్యక్రమం

రైతు సమన్వయ కమిటీల ఏర్పాటు ప్రక్రియకు సంబంధించి ఈ నెల 31వ తేదీన హైదరాబాద్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో ఒక్కరోజు శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణలో జిల్లా వ్యవసాయ శాఖ, డివిజన్, మండల స్థాయి అధికారులు, టెక్నికల్ ఏఓలు పాల్గొననున్నారు. సంఘాల ఏర్పాటులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారికి అక్కడ వివరిస్తారు.

కల్వకుర్తికి అన్యాయం చేస్తే సహించం

- డిండి ద్వారా నల్లగొండకు నీటిని తరలించొద్దు
- ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి
- టీపీజేసీ ఆధ్వర్యంలో మహాధర్నా



మహాధర్నాలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి

కల్వకుర్తి: కల్వకుర్తి ప్రాంత ప్రజలకు, రైతులకు సాగు నీటి విషయంలో ప్రభుత్వం వివక్ష చూపుతోందని కేఎల్ఐ, పాలమూరు ఎత్తిపోతల పథకాలను నీరు గార్చేందుకే ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరిస్తోందని ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి పేర్కొన్నారు. సోమవారం కల్వకుర్తి ఆర్డీఓ కార్యాలయం ఎదుట టీజేఏసీ ఆధ్వర్యంలో కేఎల్ఐ పనులను వేగవంతం చేసి, నాలుగో లిఫ్టు ద్వారా చివరి ఆయకట్టు వరకు నీరందించాలని, పీఆర్ఎల్ఐని రెండు భాగాలుగా విభజించి పూడిక ఆయకట్టుకు నీరు అందించేలా చూడాలని, నార్లాపూర్ నుంచి అక్రమంగా నీటిని డిండి ద్వారా నల్లగొండకు తరలించడం ఆపి వేయాలని డిమాండ్‌తో మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్వకుర్తి ఎమ్మెల్యే వంశీచందర్‌రెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం, పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో మంత్రి జూపల్లి కృష్ణారావు తీరని అన్యాయం చేశారని, అయినా ఈ ప్రాంతానికి చెందిన టీఆర్ఎస్ నాయకులు ఆయనకు మద్దతుగా నిలుస్తున్నారని మండిపడ్డారు. జీవో నం.107 ప్రకారం డిండి ప్రాజెక్టుకు శ్రీశైలం ద్వారా నీటిని తరలింపు జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీలో చెప్పిన ప్రకారం మాట మీద నిలబడి కల్వకుర్తి ప్రాంతానికి సాగునీటి విషయంలో న్యాయం చేయాలని కోరారు. కల్వకుర్తి ప్రాంతానికి అన్యాయం చేస్తే రైతులే తగిన గుణపాఠం చెబుతారని, నల్లగొండకు నీటిని తరలించే విషయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో టీజేఏసీ నాయకులు వెంకట్‌గౌడ్, అంజనేయులు, బాలస్వామిగౌడ్, రాజేందర్, దుర్గ ప్రసాద్, గంగాధర్, అశోక్, పరశురాములు, జగన్, విజేందర్‌రెడ్డి, గణేష్, శేఖర్, షాహెద్, కండె హరిప్రసాద్ పాల్గొన్నారు.

మొక్కలు పెంచడం మన బాధ్యత: జూపల్లి



మొక్కనాటి నీళ్లు పోస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

పెంట్లవెల్లి: మొక్కలు నాటి పెంచడం మన సామాజిక బాధ్యత అని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. సోమవారం ఆయన పెంట్లవెల్లి సమీపంలో మొక్క నాటి నీళ్లు పోశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాధ్యత గల ప్రతి పౌరుడు కనీసం ఐదు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రజల ముందుకు తీసుకొస్తుందని, ప్రతి పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఎంతో కృషి చేస్తోందన్నారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి కోరారు. ప్రతి ఒక్కరూ ఇళ్ల వద్ద, పాఠశాలల్లో మొక్కలు నాటాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటరమణ, ఎంపీడీఓ నాసర్‌రెడ్డి, జెడ్పీటీసీ హన్మంతు, ఎంపీపీ చిన్న నిరంజన్‌రావు, సర్పంచ్ కోట్ల సురేందర్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజేష్, రహీం, నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.

'జీఓ నం.3కు విఘాతం కలిగించొద్దు'

మన్ననూర్: ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలు చేయడంలో ఏజెన్సీ పరిధిలోని జీఓ నంబర్ 3కు విఘాతం కలుగకుండా ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలు చేయాలని తెలంగాణ ఆదివాసి టీచర్స్ ఫెడరేషన్(టీఏ టీఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్ డిమాండ్ చేశారు. సోమవారం సంఘం ఆధ్వర్యంలో ఐటీడీఏ కార్యాలయం ముట్టడి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీడీఏ ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీస్ రూల్స్ నిబంధన వర్తింపజేయాలని, రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ద్వారా ఏర్పడే బదిలీలు, పదోన్నతులు, నియామకాలు జీఓ నం.3ని అనుసరిస్తూ చేపట్టాలన్నారు. గిరిజన ఆశ్రమ, కేజీబీవీ, గురుకులాలు, ఐటీడీఏ పరిధిలో విధులు నిర్వహిస్తున్న సీఆర్టీలను రెగ్యులర్ చేయాలన్నారు. జేఏసీ ముసుగుతో గిరిజనుల సంక్షేమం అంటూ మొసలి కన్నీరుతో వచ్చే గిరిజనేతర ఉపాధ్యాయ సంఘాలను తీవ్రంగా ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏటీడీఓ నర్సింహారెడ్డి, నాయకులు లింగయ్య, లింగస్వామి, పర్వతాలు, గోపాల్ పాల్గొన్నారు.

చీరల పంపిణీ బాధ్యతగా నిర్వహించాలి: కలెక్టర్

నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా బతుకమ్మ చీరలను పంపిణీ చేసేందుకు నిశ్చయించిందని, అధికారులందరూ ఎంతో బాధ్యతగా పంపిణీ చేయాలని కలెక్టర్ ఈ.శ్రీధర్ రెవెన్యూ అధికారులకు సూచించారు. సోమవారం తన చాంబర్‌లో ఆర్డీఓలు, తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులతో బతుకమ్మ చీరల పంపిణీపై సమావేశం నిర్వహించారు. సెప్టెంబర్ 18, 19 ,20 తేదీలలో చీరల పంపిణీకి ఏర్పాటు చేయాలన్నారు. తెల్ల రేషన్‌కార్డుల ఆధారంగా 18 ఏళ్లు పైబడిన వారు 2,69,161మంది ఉన్నట్లు గుర్తించగా, మరో 487మంది వయసు ధ్రువీకరించుకుంటే అర్హులవుతారని అన్నారు. వీరందరికీ పారదర్శకంగా పంపిణీ చేపట్టాలన్నారు. కార్యక్రమంలో జేసీ సురేందర్‌కరణ్, డీఆర్వో మధుసూదన్ నాయక్, డీఎస్ఓ మోహన్‌బాబు పాల్గొన్నారు.

రైతులకు చెక్కుల పంపిణీ

పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా భూ నిర్వాసితులకు సోమవారం ప్రజావాణి హాల్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు చేతులమీదుగా చెక్కులు పంపిణీ చేశారు.

కాన్పులు ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే జరగాలి: డీఎంహెచ్ఓ

బల్మూర్: ప్రతి ప్రసవం ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే జరగాలని లేకుంటే డాక్టర్లు, సిబ్బందిపై చర్యలు తప్పవని డీఎంహెచ్ఓ సుధాకర్‌లాల్ అన్నారు. సోమవారం ఆయన బల్మూర్ పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో వందశాతం ప్రసవాలు జరగాలనే లక్ష్యంతో అన్ని వసతులు కల్పిస్తున్నా కొందరు డాక్టర్ల నిర్లక్ష్యంతో కాన్పులకు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళుతున్నారని విచారం వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహించారని డాక్టర్ కృష్ణతో పాటు సిహెచ్ఓ సిబ్బందికి మెమోలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

క్రమశిక్షణతో చదివితేనే ఉన్నత శిఖరాలు

కోడేరు: విద్యార్థులు క్రమశిక్షణతో చదివినప్పుడే తాము అనుకున్న లక్ష్యాలు సాధించడంతో పాటు ఉన్నత స్థాయిని చేరుకోవచ్చని డీఈఓ జనార్దన్‌రావు అన్నారు. సోమవారం కోడేరులోని కస్తూర్బా పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.డీఈఓ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకున్నప్పుడే తమ లక్ష్యాన్ని సాధిస్తారని అన్నారు. విద్య పట్ల ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకున్న వారవుతారని, కృషి, పట్టుదలతో ప్రతి విద్యార్థి చదువులో రాణించాలని సూచించారు. అలాగే క్రీడారంగంపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలన్నారు.

రచ్చ.. రచ్చ..

▶ మొదటి పేజీ తరువాయి

ఆరోపణలు ఉన్నాయి. జిల్లా ఎస్పీ కల్మేశ్వర్ సింగెనవర్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారంటూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఇటీవల జిల్లాకు వచ్చి ఈ అంశంపై ప్రత్యేకంగా సభ నిర్వహించి తీవ్ర విమర్శలు చేశారు. ప్రస్తుతం గుర్తించిన రౌడీషీటర్ల జాబితాలో తమ వారిపేర్లు తొలగించకుంటే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని ఆయన ఎస్పీని టార్గెట్ చేస్తూ ప్రసంగించారు. దీంతో ఇటు పోలీసులు, అటు రౌడీషీటర్లకు మద్దతునిచ్చే కుల సంఘాలు, రాజకీయ నాయకుల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం మొదలైంది.

అధికంగా భూ దందాలే..

జిల్లాలో ఇటీవల రియల్ ఎస్టేట్ వ్యాపారం పుంజుకోవడంతో పాటు ప్లాట్ల ధరలకు రెక్కలు రావడంతో కొంతమంది అక్రమంగా డబ్బు సంపాదించేందుకు దౌర్జన్యాలకు పాల్పడుతూ వచ్చారు. ఈ నేపథ్యంలో బాధితులు వారిపై ఫిర్యాదు చేయడంతో ఆయా పోలీస్‌స్టేషన్లలో వీరిపై కేసులు నమోదయ్యాయి. విలువైన భూముల యజమానులను భయపెట్టడం, వారిపై దాడులకు పాల్పడడం, తప్పుడు ఫిర్యాదులు చేసి భయపెట్టడం వంటి చర్యలకు పాల్పడుతూ వచ్చారు. దీంతో జిల్లా ఎస్పీ కల్మేశ్వర్ సింగెనవర్ ఈ అంశంపై కొద్ది రోజులుగా అందరి నేర చరిత్రను క్షుణ్ణంగా పరిశీలిస్తూ వచ్చారు. బాధితుల ఫిర్యాదులను శ్రద్ధగా విని దౌర్జన్యాలకు పాల్పడే వారిపై రౌడీషీటర్ ఓపెన్ చేశారు.

ఎవరిపైన రౌడీషీట్ ఓపెన్ చేస్తారంటే..

రెండు కేసుల కంటే ఎక్కువ కేసులు నమోదైన వ్యక్తుల నేర చరిత్రను పోలీసులు క్షుణ్ణంగా గమనించి వారికి హెచ్చరికలు జారీ చేస్తారు. అయినా వారి ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో పాటు తరుచు నేరాలకు పాల్పడుతున్న వారిపై రౌడీషీట్ ఓపెన్ చేయాలని, మండల పోలీస్‌స్టేషన్ స్థాయిలో డీఎస్పీ, ఎస్పీకి నేరస్తుల పేర్లు ప్రతిపాదిస్తారు. ఆ జాబితాను పరిశీలించిన ఎస్పీ ఇందుకు సంబంధించి రాష్ట్రస్థాయిలోని ఉన్నతాధికారుల అనుమతి తీసుకున్న తర్వాత రౌడీషీటర్‌గా ప్రకటిస్తారు. ముఖ్యంగా హత్యలు, అత్యాచారాలు, భూదందాలు, డబ్బు కోసం ఇతరులను భయపెట్టడం, ఆస్తుల దురాక్రమణలకు పాల్పడడం, మహిళలు, యువతులపై వేధింపులకు పాల్పడడం, బెదిరించి వ్యాపారుల వద్ద చందాలు వసూలు చేసే వారిని, సంఘంలో కుల, మతపరమైన విద్వేషాలను రెచ్చగొట్టేవారిని రౌడీషీటర్‌గా గుర్తిస్తారు. చట్టంలోని సీఆర్‌పీసీ 106, 107, 108 ప్రకారం తరుచు నేరాలకు పాల్పడే వారిపై రౌడీషీట్ తెరిచేందుకు పోలీసులకు అధికారం ఉంది. ఇలా తెరిచిన వారిని ముఖ్యమైన సమయాల్లో పోలీస్‌స్టేషన్లలో, తహసీల్దార్ ముందు బైండోవర్ చేస్తూ వారిని హెచ్చరిస్తుంటారు. వీరి ప్రవర్తనలో ఐదేళ్లలో మార్పు వస్తే వారిపై ఉన్న రౌడీషీట్‌ను ఎత్తివేసే అవకాశాలున్నాయి. రౌడీషీటర్‌గా గుర్తింపు పొందిన వ్యక్తికి 60ఏళ్ల వయసు దాటితే రౌడీషీట్ నుంచి మినహాయించవచ్చు.

వివాదాస్పదంగా మారిన ఫొటోల ప్రదర్శన

రౌడీషీటర్‌గా గుర్తింపు పొందిన వారి ఫొటోలను బస్టాండ్లలో ప్రదర్శించడం జిల్లాలో వివాదస్పదంగా మారింది. పోలీసులు వీటిని అతికించడం, రౌడీషీటర్లకు చెందిన వారు వీటిని తొలగించడంతో ఇటు పోలీసులకు, అటు రౌడీషీటర్ల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మరోపక్క రౌడీషీటర్లకు మద్దతుగా రాజకీయాలకు చెందిన నేతలు, పలు సంఘాల వారు పోలీసులపై ఒత్తిడి తెచ్చారన్న ఆరోపణలు ఉన్నాయి. సంఘంలో తమ పరువు ప్రతిష్టలను దిగజార్చేందుకే ఎస్పీ కల్మేశ్వర్ ఇలా చేస్తున్నారంటూ దళిత సంఘాలు ఆరోపిస్తున్నాయి. ముఖ్యంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఎస్పీ తీరు సరైనది కాదని బహిరంగంగానే తప్పుపట్టారు. దళితులు ఎదుగుతుండడాన్ని చూడలేకే కొందరు పోలీసుల చేత కుట్ర పన్ని ఇలా అణచివేస్తున్నారని ఆయన ఆరోపించారు. స్వయంగా ఎస్పీ కూడా దళిత వర్గానికి చెందిన వాడేనని, ఇలా వ్యవహరించడం తమకు ఆందోళన కలిగిస్తుందని విస్మయం వ్యక్తంచేయడం చర్చనీయాంశంగా మారింది. మందకృష్ణ విమర్శలపై జిల్లా ఎస్పీ కల్మేశ్వర్ సింగెనవర్ స్పందించలేదు. మరోపక్క రౌడీ షీటర్ల వ్యవహారాన్ని క్షుణ్ణంగా గమనిస్తామని, మళ్లీ నేరాలకు పాల్పడితే మాత్రం పీడీ యాక్ట్ కింద వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన మరోమారు హెచ్చరించడం వీరికి మింగుడుపడడం లేదు.

కల్లులోనూ.. కక్కుర్తి!

- రూ.2కే తయారయ్యే కృత్రిమ కల్లు.. అధిక ధరలకు విక్రయం
- ఉమ్మడి జిల్లాలో ఏటా రూ.15 కోట్లకుపైగా వ్యాపారం
- విచ్చలవిడిగా కల్తీకి పాల్పడుతున్న వ్యాపారులు
- అనారోగ్యం బారినపడుతున్న ప్రజలు
- నామమాత్రపు దాడులతో సరిపెడుతున్న ఎక్సైజ్‌శాఖ



జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మహిళలు

మహబూబ్‌నగర్ క్రైం/ మహబూబ్‌నగర్ రూరల్: అతి తక్కువగా రూ.5కే అమ్మే కల్లులోనూ కొందరు వ్యాపారులు కక్కుర్తి పడుతున్నారు. ఇలా మందు కలిపిన కల్తీ కల్లు తాగడం వల్ల కొందరు దానికి బానిసలుగా మారుతూ.. అనారోగ్యం బారిన పడుతున్నారు. మహబూబ్‌నగర్ మండలంలోని గాజులపేటలో సోమవారం మధ్యాహ్నం కల్తీ కల్లు తాగడం వల్ల 15 మంది మహిళలకు వాంతులు, విరేచనాలు కావడంతో వారిని చికిత్స కోసం జనరల్ ఆస్పత్రికి తరలించారు. ఇందులో మణెమ్మ, అంజమ్మ, సత్యమ్మ, రాములమ్మ, అంజమ్మ పరిస్థితి కొంత విషమంగా ఉంది. అయితే గాజులపేటకు చెందిన శివకుమార్ మూడు రోజుల కిందట పంటకు పురుగు మందు కొడుతూ అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. సోమవారం గ్రామంలో శివకుమార్ మూడు రోజుల కార్యక్రమం నిర్వహించడంతో మృతుడి బంధువులు, కుటుంబ సభ్యులు గ్రామంలో లభించే కల్లు తాగారు. దీంతో కల్లుతో మత్తు పదార్థం ఎక్కువ మోతాదులో ఉండటం వల్ల 15 మంది అస్వస్థతకు గురైనట్లు గ్రామస్తులు ఆరోపించారు.

మహారాష్ట్ర నుంచి దిగుమతి

జిల్లాలో కల్తీ కల్లు వ్యాపారం కోసం అవసరమైన మత్తు పదార్థాలు అధికంగా కర్ణాటక నుంచి దిగుమతి చేసుకుని జిల్లా కేంద్రంలోని పలు దుకాణాల్లో నిల్వ చేసి అవసరం మేరకు ఆయా గ్రామాలకు సరఫరా చేస్తున్నట్లు సమాచారం. గద్వాల, గట్టు, నారాయణపేట, మక్తల్ ప్రాంతాలకు నేరుగా అక్కడి నుంచే తీసుకువెళ్తున్నారు. వ్యాపారులు.. మత్తు పదార్థాలు అమ్ముతున్న ఏజెంట్లు ఇరువురు ఒప్పందంతో వ్యాపారం కొనసాగిస్తున్నారు.

మచ్చుకు కొన్ని ఘటనలు..

- నవాబుపేట మండలంలోని నాలుగు గ్రామాల్లో కల్లు విక్రేతల ఇళ్లలో అబ్కారీ అధికారులు సోదాలు చేసి.. భారీ మొత్తంలో మత్తు పదార్థాలు స్వాధీనం చేసుకుని ఐదుగురిని అరెస్టు చేశారు.
- పాలకొండలో అక్రమంగా కల్తీ కల్లు అమ్ముతున్నాడని రామన్‌గౌడును అరెస్టు చేసి కల్తీ కల్లును సీజ్ చేశారు.
- నవాబుపేట మండలంలోని ఓ గ్రామంలో కల్తీ కల్లు అమ్ముతున్నారనే సమాచారంలో సీఐ బాలన్న, ఎస్‌ఐ రాంరెడ్డి ఆధ్వర్యంలో దాడులు చేయడానికి వెళ్తే నిర్వాహకులు అధికారులపై దాడులు చేశారు. ఇందులో ఇద్దరిని అరెస్టు చేశారు.
- కోయిలకోండ మండలంలో అక్రమంగా కల్లు తయారు చేస్తున్నారన్న సమాచారంతో అబ్కారీ అధికారులు దాడులు చేసి ఆల్ఫాజోలం, డైజోఫాం ఇతర మత్తు పదార్థాలను సీజ్ చేసి ఇద్దరిని అరెస్టు చేశారు.

జిల్లా కేంద్రంలోనే విక్రయాలు

చెట్ల నుంచి వచ్చిన రెండు లీటర్ల కల్లులో రసాయనాలను కలిపి వందల లీటర్ల కల్తీ కల్లు తయారు చేస్తున్నారు. తయారీకి ఉపయోగపడే పదార్థాలు జిల్లాకేంద్రంలోని ఆకులచౌరస్తా, క్లాక్‌టవర్ ప్రాంతాల్లో ఉండే వివిధ దుకాణాల్లో లభ్యమవుతున్నాయి. గుట్టుగా జరుగుతున్న ఈ విక్రయాలపై నియంత్రణ చర్యలు నామమాత్రంగా ఉంటున్నాయి. ఇటీవల ఆకుల చౌరస్తాలోని ఓ కిరాణంలో కల్లు తయారీకి కావాల్సిన పదార్థాలు దొరికినా అధికారులు చూసీ చూడనట్లు వదిలేశారన్న ఆరోపణలు ఉన్నాయి. కల్లుకు కావాల్సిన మెగ్నీషియం, సల్ఫేట్, సోడియం, బైకార్బోనేట్, సిట్రిక్ ఆమ్లంలను ఉపయోగించి కృత్రిమ కల్లును తయారు చేస్తున్నారు. కల్లులో మత్తు కోసం డైజోఫాం, క్లోరల్ హైడ్రేట్, క్లోరోఫాం, ఆల్ప్రాజోలం, శాక్రిన్ కలుపుతున్నారు.

గాజులపేటలో 25 మందికి అస్వస్థత

గాజులపేటలో ఇటీవల ఓ వ్యక్తి మృతిచెందాడు. ఆయన దినవారాలను సోమవారం నిర్వహించగా.. కార్యక్రమానికి హాజరైన బంధువులు గ్రామంలో విక్రయిస్తున్న కల్లు తాగారు. దీంతో ఒకరి తర్వాత ఒకరు దాదాపు 25 మంది దాకా అస్వస్థతకు గురయ్యారు. దీంతో బాధితులను 108లో మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఇలాంటి సంఘటనలు కొత్తేమి కావు. ఈ నెల మొదటి వారంలో కూడా ఐదుగురు గ్రామస్తులు కల్లు తాగి అస్వస్థతకు గురయ్యారు. త్వరగా గ్రామస్తులు స్పందించి వారికి చికిత్స చేయించడంతో బతికి బట్టకట్టారు. అయితే కొన్నేళ్లుగా గాజులపేటలో కల్తీ కల్లు విక్రయిస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. ఎక్సైజ్ అధికారులు నామమాత్రంగా దాడులు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

20 లీటర్ల కల్తీ కల్లు పట్టివేత

ఆత్మకూర్ (కొత్తకోట): కల్తీ కల్లును అక్రమంగా తరలిస్తున్న ఓ వ్యక్తిని ఎక్సైజ్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. సోమవారం సాయంత్రం మండలంలోని రేకులంపల్లే గ్రామానికి చెందిన కృష్ణ తన ద్విచక్రవాహనంపై కల్తీ కల్లు తరలిస్తున్నాడనే సమాచారం అందడంతో ఎక్సైజ్ ఎస్‌ఐ ఖాజామోయినుద్దీన్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. నిందుతుడిని అదుపులోకి తీసుకోవడంతోపాటు, ద్విచక్రవాహనం, 20 లీటర్ల కల్తీ కల్లును స్వాధీనం చేసుకుని కోర్టులో హాజరుపరిచినట్లు ఎస్‌ఐ చెప్పారు.

ఆరోగ్యంపై దుష్ప్రభావం..

కల్తీకల్లు తాగిన వారు మానసిక రుగ్మతల బారినపడతారు. ముఖ్యంగా నాడి వ్యవస్థ పూర్తిగా దెబ్బతింటుంది. భవిష్యత్‌లో నరాల వ్యాధులు వచ్చి పనిమీద లగ్నం చేయలేరు. మెదడు పూర్తిగా పనిచేయకుండా అయి నడవలేని పరిస్థితి వస్తుంది. ముఖ్యంగా నిద్ర రాకపోవడంతోపాటు కొంతకాలానికి మతిస్థిమితం కోల్పోవడంతో వింతగా ప్రవర్తిస్తారు. అలాగే జీర్ణాశయం, లివర్, మూత్రపిండాలు, కళ్లపై ప్రధానంగా ప్రభావం చూపిస్తుంది. పూర్తిగా జ్ఞాపక శక్తి మందగిస్తుంది.

– డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, జనరల్ ఫిజీషియన్

ఇంజనీరింగ్ విద్యార్థిని ఆత్మహత్య



సహస్ర (ఫైల్)

హత్నూర (సంగారెడ్డి): వ్యవసాయ పాలిటెక్నిక్ ఇంజినీరింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థిని హాస్టల్ గదిలో ఫ్యాన్‌కు చున్నీతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటన సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం తుర్కల ఖానాపూర్ పంచాయతీ రత్నపురి వ్యవసాయ పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. వివరాలిలా.. కల్వకుర్తికి చెందిన అనకాపల్లి రాజశేఖర్, అరబింద దంపతుల కుతూరు సహస్ర(17) రత్నపురి వ్యవసాయ పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతుంది. కొద్ది నెలల నుంచి కళాశాలలో సీనియర్ విద్యార్థినులు తనను తరచూ ఇబ్బంది పెడుతున్నారని, తనకు కళాశాల కూడా నచ్చడం లేదని సహస్ర తండ్రి రాజశేఖర్‌కు చెప్పింది. దీంతో 15 రోజుల కిందట రాజశేఖర్ కళాశాల ఏఓ భిక్షపతితో మాట్లాడారు. ఈ మేరకు హాస్టల్‌లో మహిళా వార్డెన్ లేకపోవడంతో తన ఇబ్బందులు ఎవరికి చెప్పుకోవాలే తెలియక సహస్ర ఆదివారం అర్ధరాత్రి ఆత్మహత్యకు పాల్పడింది. ఇదే గదిలో ఉంటున్న తోటి విద్యార్థిని స్రవంతి ఫ్యాన్‌కు వేలాడుతున్న సహస్రను చూసి కేకలు వేయగా మిగతా మేల్కొని ఆమెను రక్షించే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. వెంటనే ఏఓ భిక్షపతి వచ్చి యాజమన్యంతో పాటు విద్యార్థిని తండ్రి రాజశేఖర్‌కు ఫోన్‌లో సమాచారమిచ్చారు. దీంతో వారు చేరుకుని కన్నీరుమున్నీరుగా రోదించారు. కాగా, సహస్ర మతదేహం వద్ద సూసైడ్ నోట్ లభించింది. 'ఈ కళాశాల నచ్చడం లేదు. నేను కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకునే స్నేహితులు లేరు. ఈ కాలేజీ నుంచి బయటకు వెళ్తుదామంటే.. ఫ్యామిలీ ఇబ్బందులు.. అందుకే ఈ నిర్ణయం తీసుకున్న. వీలైతే నన్ను క్షమించండి. తమ్ముడిని బాగా చూసుకోండి. వాడిని మాత్రం హాస్టల్‌లో వేయకండి' అంటూ ఉందని పోలీసులు తెలిపారు. అయితే, కళాశాల యాజమాన్యం, ఏఓ భిక్షపతి వేధింపులే తన కుతూరు ఆత్మహత్యకు కారణమని సహస్ర తండ్రి రాజశేఖర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

విద్యుత్‌షాక్‌తో విద్యార్థి మృతి

నారాయణపేట రూరల్: గణేష్ మండపంలోకి వెళ్లిన ఓ విద్యార్థి ప్రమాదవశాత్తు విద్యుత్ ప్రమాదానికి గురై మృతిచెందాడు. ఈ సంఘటన మండలంలోని కోటకొండలో సోమవారం చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన చౌల కృష్ణయ్య, జ్యోతి దంపతులకు ముగ్గురు కుమారులు. పెద్ద బాబును హైదరాబాద్‌లో, మిగతా ఇద్దరు స్థానిక శ్రీచైతన్య ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో చదివిస్తున్నారు. అయితే సోమవారం రెండో కుమారుడు చింటు అలియాస్ నరేందర్(8) పాఠశాలకు వెళ్లకుండా ఇంట్లోనే ఉన్నాడు. తండ్రి పెద్దబ్బాయిని హైదరాబాద్ పంపేందుకు బస్సు ఎక్కించడానికి వెళ్లగా.. తల్లి కూలి పనులకు వెళ్లింది. ఇంట్లో ఒంటరిగా ఉన్న చింటు బయటకు వచ్చి గ్రామంలో ప్రతిష్ఠించిన గణనాథులను చూడటానికి వెళ్లాడు. ఈ క్రమంలో దాసరిగేరిలో చిన్నారులు తొలిసారి ఏర్పాటు చేసిన వినాయకుడిని చూస్తూ మండపంలోకి వెళ్లి మైక్‌సెట్‌ను పట్టుకోవడంతో విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. అటుగా వెళ్తున్న మహిళ గుర్తించి కేకలు వేయగా.. చుట్టుపక్కల వారు అక్కడికి వచ్చి విద్యుత్ సరాఫరా నిలిపివేసి బాలుడిని స్థానికంగా ప్రైవేటు వైద్యుడికి చూయించి నారాయణపేటకు తీసుకుని వచ్చారు. అప్పటికే మృతిచెందినట్లు డాక్టర్లు చెప్పడంతో తిరిగి స్వగ్రామానికి తీసుకెళ్లారు. ఈ సంఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్‌ఐ మధుసూదన్‌గౌడ్ తెలిపారు.

హత్యాయత్నం కేసులో నిందితుడికి జీవిత ఖైదు

గద్వాల క్రైం: కట్టుకున్న భార్యను హతమార్చేందుకు పన్నిన హత్యాయత్నం కేసులో పదేళ్లు జైలుశిక్షను అనభవించిన నిందితుడు సత్ప్రవర్తన కలిగిన ఖైదీగా జైలు నుంచి మూడేళ్ల కిందట జైలు నుంచి విడుదలయ్యాడు. అయితే తాను పెంచుకున్న ప్రతీకార పగతో మళ్లీ భార్యను హత్య చేసేందుకు ప్రయత్నించాడు. అడ్డుకునేందుకు వెళ్లిన కుమారుడు, కోడలిపై హత్యాయత్నం చేసి తీవ్రంగా గాయపర్చాడు. బాధితుల ఫిర్యాదు మేరకు మానవపాడు పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసి నిందితుని కోర్టులో హాజరుపర్చగా సోమవారం పది మంది సాక్షుల విచారణ అనంతరం నిందితునికి జీవిత ఖైదు శిక్ష విధిస్తూ జోగుళాంబ గద్వాల జిల్లా మూడో అదనపు సెషన్స్ కోర్టు జడ్జి శ్రీనివాస్‌కుమార్ తీర్పు చెప్పారు. కేసుకు సంబంధించిన వివరాలను గద్వాల పీపీ మహ్మద్ షఫీవుల్లా వివరించారు. మానవపాడు మండలం చెన్నిపాడుకు చెందిన పింజరి మహ్మద్ హుస్సేన్‌కు అదే గ్రామానికి చెందిన అల్లెమ్మతో వివాహం జరిగింది. ఈ నేపథ్యంలో హుస్సేన్ ఉన్మాదిగా ప్రవర్తిస్తూ భార్యపై గత పదేళ్ల కిందట హత్యాయత్నం చేశాడు. అప్పట్లో పోలీసులు కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చగా కోర్టు పదేళ్ల జైలుశిక్ష విధించింది. హుస్సేన్ జైలుశిక్షను అనుభవిస్తూ సత్ప్రవర్తన కలిగిన ఖైదీగా జైలు అధికారులు గుర్తించి మూడేళ్ల జైలుశిక్ష తగ్గించి విడుదల చేశారు. అయితే బయటకు వచ్చిన ఆయన 2016 మార్చి 28వ తేదీన స్వగ్రామానికి చేరుకొని తన భార్యపై వేట కొడవలితో దాడి చేశాడు. అక్కడే ఉన్న కుమారుడు మౌలాలి, కోడలు దౌలుబీలు అడ్డగించగా వారిపై కూడా వేట కొడవలితో దాడి చేసి తీవ్రంగా గాయపర్చాడు. ముగ్గురు తప్పించుకొని మానవపాడు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి సోమవారం గద్వాల జిల్లా కోర్టులో హాజరుపర్చగా జిల్లా జడ్జి శ్రీనివాస్‌కుమార్ పదిమంది సాక్షుల విచారణ అనంతరం హుస్సేన్‌కు రూ.2 వేల జరిమానాతోపాటు జీవితఖైదు శిక్ష విధిస్తున్నట్లు తీర్పు వెల్లడించినట్లు పీపీ తెలిపారు.

మరోకేసులో ఏడాది జైలుశిక్ష..

మహబూబ్‌నగర్ క్రైం: ఓ వ్యక్తిపై కత్తితో దాడిచేసి తీవ్రంగా గాయపరిచిన కేసులో నిందితుడికి ఏడాదిపాటు జైలుశిక్షతో జరిమానా విధిస్తూ జిల్లా కోర్టు తీర్పు ఇచ్చింది. 10.10.2016న అడ్డాకుల మండలం కందూరుకు చెందిన గూపని నాగరాజుపై అదే గ్రామానికి చెందిన నల్లబోతుల రాములు కత్తితో దాడి చేశాడు. ఈ క్రమంలో గూపని నాగరాజుకు తీవ్రగాయాలయ్యాయి. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అదేరోజు అడ్డాకుల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఆ కేసు సోమవారం జిల్లా కోర్టులో విచారణకు రావడంతో సాక్ష్యాధారాలు పరిశీలించిన తర్వాత నల్లబోతుల రాములుకు ఏడాదిపాటు జైలుశిక్ష, రూ.5 వేల జరిమాన విధిస్తూ జిల్లా న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు. అయితే నల్లబోతుల రాములు నాగరాజు అక్కను ప్రేమ వివాహం చేసుకున్నాడు. ఈ క్రమంలో 10.10.2016 దసరా పండగకు పుట్టింటికి వచ్చిన తన భార్యను నావెంట పంపించాలని అడగడంతో పండగ తర్వాత పంపిస్తామని చెప్పగా రాములు గూపని నాగరాజుతోపాటు అతని తండ్రిపై కూడా కత్తితో దాడి చేశాడు.

ఆటలతో మనోవికాసం

- క్రమశిక్షణతోనే నిర్దేశిత లక్ష్యసాధన
- తైక్వాండో పోటీల ముగింపులో ఎస్పీ కల్మేశ్వర్ సింగెనవర్





చిత్రదుర్గ క్లస్టర్‌కు మొదటి బహుమతి అందజేస్తున్న ఎస్పీ కల్మేశ్వర్ సింగెనవర్, తలపడుతున్న క్రీడాకారులు

కందనూలు(నాగర్‌కర్నూల్): ఆటలతో మానసిక వికాసంతోపాటు దేహదారుఢ్యం అలవడుతుందని ఎస్పీ కల్మేశ్వర్ సింగెనవర్ విద్యార్థులకు సూచించారు. జిల్లా బిజినేపల్లి మండలం వట్టెం నవోదయ కేంద్రీయ విద్యాలయంలో తైక్వాండో హైదరాబాద్ రీజియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలు సోమవారం ముగిసాయి. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడారు. విద్యార్థులందరూ తప్పనిసరిగా ఆటలను దినచర్యగా అలవాటు చేసుకోవాలన్నారు. ఆటలతో క్రమశిక్షణతోపాటు స్నేహభావం అలవడుతుందని ఎస్పీ సూచించారు.

క్రమశిక్షణతో శ్రమిస్తేనే..

ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులు ఆటలకు దూరమవుతున్నారన్నారు. చిన్న వయసు నుంచే ఆటలపై ఆసక్తి పెంపొందించాలన్నారు. మానసిక ఘర్షణలు, ఒంటరితనం దూరమవుతాయన్నారు. మానసికంగా ఎంతో ఉల్లాసంగా ఉంటారన్నారు. క్రమశిక్షణ అలవడుతుందని అప్పుడే ఎంతటి లక్ష్యానైనా సాధించగలరని ధైర్యానిచ్చారు.

పోటీలకు 152మంది విద్యార్థులు

మూడు రోజులుగా తెలంగాణ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, పాండిచ్చేరి, యానాం, కేరళ రాష్ట్రాలకు చెందిన దాదాపు 152మంది విద్యార్థులు ఈ ఆటలలో పాల్గొన్నారు. దీంట్లో అండర్–14, 17, 19 విభాగాలకు వివిధ సెక్షన్ల ప్రకారం బాలురు, బాలికలు ఉత్సాహంగా పాల్గొని ఆడారు. 11 క్లస్టర్లకు సంబంధించి హైదరాబాద్ రీజియన్‌లోని వరంగల్, ఆదిలాబాద్, తూర్పుగోదావరి, బెల్గాం, యానాం, బెంగళూరు గ్రామీణం, రంగారెడ్డి, చిక్‌భల్లాపూర్, చామరాజునగర్‌లకు సంబంధించిన నవోదయ విద్యార్థులు పాల్గొన్నారు. నవోదయ ప్రిన్సిపాల్ నాగరాజు, వైస్ ప్రిన్సిపాల్ మహ్మద్ అజీజ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన పోటీలు

రెండు రోజులుగా సాగిన పోటీల్లో చిత్రదుర్గ క్లస్టర్ 213 పాయింట్లతో మొదటి స్థానం, పశ్చిమగోదావరి 120 పాయింట్లతో రెండో స్థానం, ఆదిలాబాద్ క్లస్టర్ 79 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచాయి. నవోదయ విద్యాలయం జేఎన్‌యూ దర్వాడ –19 గోల్డ్ మెడల్స్‌లో ప్రథమ స్థానంలో ఉండగా ఏడు బంగారు పథకాలతో తూర్పుగోదావరి జిల్లా ద్వితీయ స్థానం, ఆరు బంగారు పథకాలతో జేఎన్‌యూ మహబూబ్‌నగర్, బెంగళూరు గ్రామీణం మూడో స్థానంలో నిలిచాయి. వీరికి ఎస్పీ కల్మేశ్వర్, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆఫీసర్ హన్మంతు చేతులమీదుగా బహుమతులు అందజేశారు.

నేడు అంతర్ జిల్లా భజన పోటీలు

వనపర్తిరూరల్: వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా మండలంలోని చందాపూర్ గ్రామంలో మంగళవారం రాత్రి 8గంటలకు అంతర్ జిల్లాల పలకలభజన పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు మల్లయ్య, రాములు, సురేష్, శివ, చంద్రశేఖర్ సోమవారం తెలిపారు. మొదటి బహుమతిగా రూ. 5,116 నగదు, ద్వితీయ బహుమతిగా రూ.3,116, తృతీయ బహుమతిగా రూ.2116గా నగదును అందజేయనున్నట్లు తెలిపారు. రూ.వంద ఎంట్రీ ఫీజు చెల్లించాలని, సభ్యులు 15మంది నుంచి 20 మధ్య ఉండాలని, డ్రస్ కోడ్‌తో పాటు క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. 99633 24348, 97050 94925, 9912208597, 9666444858ను సంప్రదించాలని కోరారు.

అథ్లెటిక్ పోటీలకు ఏర్పాట్లు పూర్తి



పోటీలకు ఏర్పాటు చేస్తున్న నిర్వాహకులు

నాగర్‌కర్నూల్: జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో మంగళవారం నిర్వహించనున్న ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. అండర్–14, అండర్–16. అండర్–18 విభాగాలలో అథ్లెటిక్స్, లాంగ్‌జంప్, షాట్‌పుట్, జావలిన్ త్రో వంటి పోటీలు నిర్వహించనున్నారు. ఈ పోటీలు అథ్లెటిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గువ్వలబాల్‌రాజు, కార్యదర్శి స్వాములు అధ్యక్షతన నర్వహించనున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 600 మంది విద్యార్థులు వివిధ విభాగాలకు తమ పేర్లను నమోదు చేయించుకున్నారు. పోటీలు ఉదయం 9గంటలకు ప్రారంభం కానున్నట్లు పోటీలకు మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు మర్రి జనార్ధన్‌రెడ్డి, ఎస్‌ఏపీ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొననున్నట్లు తెలిపారు.

జూరాలకు పెరిగిన వరద

ధరూరు(గద్వాల): ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న వరద స్వల్పంగా పెరిగినట్లు పీజేపీ అధికారులు తెలిపారు. సోమవారం ప్రాజెక్టుకు 2,546 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా జూరాల ఆయకట్టు రైతులకు సాగునీటి నిమిత్తం ఎడమ కాల్వ ద్వారా 1,190, కుడి కాల్వ ద్వారా 715 క్యూసెక్కులతో పాటు సమాంతర కాల్వద్వారా 45 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు నుంచి మొత్తం 2,025 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు పీజేపీ అధికారులు తెలిపారు. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 9.66 టీఎంసీలు కాగా ప్రస్తుతం ప్రాజెక్టులో 6.03 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

అంధత్వ రహితంగా మార్చడమే లక్ష్యం

కంటి వెలుగు రాష్ట్ర కో కన్వీనర్ కరుణాకర్



మాట్లాడుతున్న ఎంపీపీ శంకర్‌నాయక్

వనపర్తిరూరల్: అంధత్వ రహిత గ్రామాలను రూపొందించడమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని కంటి వెలుగు పథకం రాష్ట్ర కో కన్వీనర్ కరుణాకర్, ఎంపీపీ శంకర్‌నాయక్ అన్నారు. సోమవారం పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలకు కంటివెలుగు పథకం, నేత్ర దానంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ప్రభుత్వ సహకారంతో సాక్ష్యం సంస్థ కంటి వెలుగు నిర్వహిస్తుందని, కంటి బాధలతో బాధపడే వారిని గుర్తించి తగిన చికిత్స చేయనున్నట్లు చెప్పారు. కంటి సమస్యలతో సతమతమవుతున్న వారి వివరాలను అందించాలని కోరారు. కంటి విషయంలో చేపట్టాల్సిన జాగ్రత్తలను వివరించారు. జెడ్పీటీసీ వెంకటయ్యాయాదవ్, వైస్‌ఎంపీపీ సురేష్‌గౌడ్, ఎంపీడీఓ నాగేశేషాద్రిసూరి, పథకం రిసోర్స్ పర్సన్ డాక్టర్ లక్ష్మీ, కంటి వైద్య నిపుణులు శ్రీనివాసులు, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

కిక్ బాక్సింగ్ జాతీయ పోటీలకు రెఫరీగా వనపర్తివాసి

వనపర్తిటౌన్: వరల్డ్ అసోసియేషన్ ఆఫ్ కిక్‌బాక్సింగ్ ఆర్గనైజేషన్ వారు ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం రాయిపూర్‌లోని బలబీర్‌సింగ్‌జెడీకి స్టేడియంలో సెప్టెంబర్ 6నుంచి 19 నిర్వహించనున్న నేషనల్ కిక్‌బాక్సింగ్ చాంపియన్ షిప్– 2017 పోటీలు నిర్వహిస్తున్నారు. పోటీల్లో సెమి కాంట్రాక్ట్, లైట్ కాంటాక్ట్, ఫుల్‌లైట్, కిక్‌లైట్, లోకిక్, కే14, మ్యూజికల్ ఫామ్, జూనియర్, సీనియర్ పోటీలు నిర్వహిస్తున్నారు. ఇందుకు తెలంగాణ నుంచి రెఫరీగా ఇద్దరు ఎన్నికయ్యారు. వనపర్తి జిల్లాకు చెందిన గోజూరియో అండ్ కిక్‌బాక్సింగ్ అకాడమిక్ కరాటే మాస్టర్ శేఖర్ టటామి రెఫరీగా ఎంపికయ్యారు.

జయప్రకాష్‌కు సాహిత్య పురస్కారం



అవార్డుతో సత్కరిస్తున్న సిద్దారెడ్డి

పెద్దకొత్తపల్లి: సుప్రసిద్ధ రచయిత డాక్టర్ దాశరథి రంగాచార్య పురస్కారం డాక్టర్ జయప్రకాశ్‌ను వరించింది. తెలుగు భాష చైతన్య కమిటీ సాహిత్య కుటీరం ఆధ్వర్యంలో పురస్కారాన్ని ఆగస్టు24న హైదరాబాద్‌లోని బాగ్‌లింగంపల్లి సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో ప్రదానం చేశారు. తెలుగు సాహిత్య అకాడమి అధ్యక్షుడు డాక్టర్ నందిని సిద్దారెడ్డి చేతుల మీదుగా అవార్డు పంపిణీ చేశారు. డాక్టర్ జయప్రకాశ్ నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి వాసి ప్రాథమిక దేవల్‌తిర్మలాపూర్‌లో ఉన్నత విద్యను పెద్దకొత్తపల్లి ఉన్నత పాఠశాలలో అభ్యసించారు. హైదరాబాద్‌లో సార్వత్రిక పరిషత్ విశ్వ విద్యాలయంలో ఎంఏ తెలుగు పూర్తి చేశారు. సర్పంచ్ సత్యం, గ్రామస్తులు భరత్‌కుమార్‌గౌడ్, శ్రీనివాసులు, ఉసేనయ్య ఆయనను అభినందించారు.

రైల్వే ప్రైవేటీకరణను అడ్డుకుందాం

ద.మ. రైల్వే మజ్దూర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంకర్‌రావు



మాట్లాడుతున్న శంకర్‌రావు

గద్వాల అర్బన్: రైల్వే వ్యవస్థను రక్షించుకునే బాధ్యత కార్మికులపై ఉందని, రైల్వేను ప్రవేటీకరణకోసం ప్రభుత్వాలు చేసే కుట్రలను కార్మికులంతా తిప్పికొట్టాలని దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంకర్‌రావు పిలుపునిచ్చారు. ఎస్సీఆర్‌ఎంయూ ఆధ్వర్యంలో సోమవారం రైల్వేస్టేషన్ ఆవరణలో డివిజన్ ఎంప్లాయిస్ కోఆపరేటీవ్(డీఈసీ) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్మిక సంస్థల్లో ప్రధానంగా ఉన్న నాల్గింటిలో మూడు సంఘాలకు రాజకీయ పార్టీలు నేతృత్వం వహిస్తున్నాయన్నారు. కార్పొరేట్ సంస్థలకు ఆర్థికంగా వెసులుబాట్లు కల్పిస్తున్న దేశ ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ కార్మికుల కనీస వేతనాలు అమలు చేసేందుకు ససేమిరా అంటున్నారన్నారు. కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని ఇందుకు సంబంధించి పార్లమెంట్‌లో బిల్లు రానుందన్నారు. సమావేశంలో రాష్ట్ర అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ ఉదయ్‌భాస్కర్, ఏఐఆర్‌ఎఫ్ జోనల్‌కార్యదర్శి యుగంధర్, డివిజన్ సెక్రెటరీ శ్రీనివాసరావు అధ్యక్షుడు రవిందర్‌రాజు, కోశాధికారి కృష్ణ, గద్వాల శాఖ కార్యదర్శి రైల్వేశంకర్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



హలో సాక్షి..
నాగర్‌కర్నూల్ : 9493080108,
రూరల్ : 9553955696
టౌన్ : 9505219990
విద్యావిభాగం : 9059215121, 9704575988,
నాగర్‌కర్నూల్ క్రైం : 8886289624
కందనూలు : 9705377191
తాడూరు : 9440069118
తెలకపల్లి : 9705347087
తిమ్మాజీపేట : 8500180506

మురుగు కాల్వలు ఏర్పాటు చేయాలి



తాడూరు: మండలంలోని తుమ్మల సూగురులో ము రుగు కాల్వ లేక పోవడం వల్ల రోడ్డంతా అస్తవ్యస్తం గా మారింది. గతంలో ని ర్మించిన మురుగు కాల్వ లు ధ్వంసమై పనికిరాకుం డా పోయాయి. మురుగు నీరు సక్రమంగా సరఫరా కాకుండా ఎక్కడపడితే అక్కడ నిలిచి దుర్వాసన వెదజల్లుతోంది.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9493080108

మూలనపడ్డాయ్!

- విద్యార్థులకు అందని సాంకేతిక విద్య
- దృష్టిసారించని అధికారులు, ప్రజాప్రతినిధులు
- శిక్షకులు మానుకోవడంతో మూలనపడ్డ కంప్యూటర్లు



తాడూరు ఉన్నత పాఠశాలలో నిరుపయోగంగా కంప్యూటర్లు

తాడూరు: ప్రస్తుత కంప్యూటర్ యుగంలో విద్యార్థులు అన్నిరంగాలలో రాణించేందుకు ప్రభుత్వం ప్రతి పాఠశాలకు కంప్యూటర్లను అందజేసింది. దాదాపు వీటిని పదేళ్ల క్రితం మంజూరు చేసింది. తాత్కాలికంగా కంప్యూటర్ విద్య నేర్పించేందుకు కాంట్రాక్ట్ పద్ధతిన శిక్షకులను కూడా ఏర్పాటు చేశారు. ఏడాది తిరక్క ముందే శిక్షకులకు వేతనాలు ఇవ్వకపోవడంతో వారు మానుకోవడంతో ప్రస్తుతం మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో కంప్యూటర్లు లేక మూలనపడ్డాయి. ప్రభుత్వ బడుల్లోనూ నాణ్యమైన విద్య అని ఊదరగొడుతున్నా.. ఆ మేరకు వసతులు కల్పించకపోవడం శోచనీయం. ఫలితంగా పేద విద్యార్థులు సాంకేతిక విద్యకు దూరమవుతున్నారు.

మూణ్నాళ్ల ముచ్చటగానే..

మండలంలోని ఉన్నత పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలల్లో కంప్యూటర్ పరికరాలు ఏర్పాటు చేసి శిక్షకులను నియమించారు. ప్రస్తుతం ఇది మూణ్నాళ్ల ముచ్చటగానే మారింది. ఒప్పందం కుదుర్చుకున్న ప్రైవేటు కంపెనీ గడువు ముగియడంతో తప్పుకుంది. ప్రభుత్వం కొందరు ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ కల్పించి విద్యార్థులకు కంప్యూటర్ విద్యనందించాలని యోచించింది. పనిభారం అధికమవడంతో ఎవరూ ముందుకు రాలేదు. కంప్యూటర్లు ఉన్నా నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి.

ఆన్‌లైన్ చేశారు..

ప్రస్తుతం స్లిప్ టెస్ట్‌లు, త్రైమాసిక, అర్ధ సంవత్సర పరీక్షలను పూర్తిగా ఆన్‌లైన్ చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. కంప్యూటర్ పరికరాలున్నా ఇంటర్నెట్ కోసం బయటట ఆశ్రయించాల్సి వస్తుంది. మండలంలో ఆరు ఉన్నత పాఠశాలలు, ఆరు ప్రాథమికోన్నత పాఠశాలలున్నాయి. తాడూరు, సిర్సవాడ, గుంతకోడూరు యూపీఎస్, గోవిందాయిపల్లి, ఐతోల్ పాఠశాలల్లో శిక్షకులు లేక కంప్యూటర్ల బూజు దులిపే వారులేక రూ.లక్షలు వెచ్చించి పాఠశాలలకు ఇచ్చిన కంప్యూటర్లు ఎందుకూ పనికిరాకుండా పోతున్నాయి.

వృథా అవుతున్నాయి



పాఠశాలలకు మంజూరు చేసిన కంప్యూటర్ల వినియోగానికి శిక్షకులు లేక పోవడం వల్ల వృథాగా మూలనపడ్డాయి. పేద విద్యార్థులకు సాంకేతిక విద్య కలగా మిగిలింది.

– రవితేజ, విద్యార్థి, 9వ తరగతి, తాడూరు

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం



కంప్యూటర్ల శిక్షకుల గురించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. రెండేళ్లుగా శిక్షకులు లేనిమాట వాస్తవం. విద్యార్థులకు కంప్యూటర్ విద్య అందేలా చర్యలు తీసుకుంటాం.

– టి.చంద్రశేఖర్‌రెడ్డి, ఎంఈఓ, తాడూరు

న్యూస్ బాక్స్

రూ.125కే విద్యుత్ కనెక్షన్ : ఏఈ

తిమ్మాజిపేట: నిరుపేదలైన వారికి రూ.125కే విద్యుత్ కనెక్షన్ ఇవ్వనున్నట్లు విద్యుత్ ఏఈ సంతోష్‌కుమార్ తెలిపారు. తెల్ల రేషన్‌కార్డు కలిగిన లబ్ధిదారులు ఎవరైనా వచ్చి రూ.125 చెల్లించి విద్యుత్ సౌకర్యం పొందవచ్చని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గడువులోపే బిల్లు చెల్లించాలన్నారు. గడువు ముగిశాక బిల్లు చెల్లిస్తే జరిమానా రూపంలో అధికంగా డబ్బు జమ అవుతుందన్నారు. దీన్ని గమనించి రైతులు, ప్రజలు విద్యుత్ బిల్లులు చెల్లించాలని కోరారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి : బీటీపీ

నాగర్‌కర్నూల్‌రూరల్: సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పింఛన్ అమలుచేయాలని బీటీపీ జిల్లా అధ్యక్షుడు జానయ్య, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, ఆంజనేయులు, మహిళా ఉపాధ్యక్షురాలు జ్యోతి సోమవారం ఓ సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు. ఉద్యోగులైనా వారి కుటుంబాలు వీధినపడే పరిస్థితులు ఏర్పడ్డాయని, ప్రభుత్వాలు వెంటనే పాతపింఛన్ విధానమే అమలు చేయాలని కోరారు.

సోషల్ మ్యాప్ ద్వారా రైతులకు అవగాహన



సోషల్ మ్యాప్ ద్వారా వివరిస్తున్న విద్యార్థినులు

తిమ్మాజిపేట: మండలంలోని గుమ్మకొండలో రావేప్ విద్యార్థినులు రైతులకు అవగాహన కల్పించారు. గ్రామానికి చెందిన గ్రామపటాన్ని వేసి ఏయే కార్యాలయాలు ఎక్కడ ఉన్నాయో వివరించారు. ఆ భూముల రకాన్ని బట్టి పంటలు వేసుకోవాలని సూచించారు. గుమ్మకొండ గ్రామం, పంట భూములు, పంటలను కళ్లకు కట్టినట్లు వివరించారు. కార్యక్రమంలో రావేప్ విద్యార్థినులు శ్వేత, కుష్బు తదితరులు ఉన్నారు.

క్రీడాకారులకు దిక్సూచి ధ్యాన్‌చంద్



ధ్యాన్‌చంద్‌కు నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

కందనూలు: క్రీడాకారులకు దిక్సూచి ధ్యాన్‌చంద్ అని గంగారం ఇన్‌చార్జ్ హెచ్‌ఎం సతీష్ అన్నారు. జాతీయ క్రీడాదినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం బిజినేపల్లి మండలంలోని గంగారం జెడ్పీహెచ్‌ఎస్‌లో ఉపాధ్యాయులు, విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేవలం ఆటలలో ప్రతిభ కనబర్చి ఆంతర్జాతీయ స్థాయికి చేరుకున్న క్రీడాకారులు చాలామంది ఉన్నారని.. వారిని ఆదర్శంగా తీసుకొని ప్రావిణ్యం సాధించాలన్నారు. అనంతరం విద్యార్థులకు ఖోఖో, కబడ్డీ, హాకీ, వాలీబాల్ నిర్వహించారు. ఉపాధ్యాయులు సురేష్, సువర్ణ, ప్రకాశ్, రాంమోహన్‌రావు, అశ్రాప్ పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

తెలకపల్లి: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని తహసీల్దార్ రాంచంద్రయ్య, ఎంపీడీఓ కాశిందిని, ఎస్సై కనకయ్య, ఎంఈఓ రాజశేఖర్‌రావులు అన్నారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో సోమవారం గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మండల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అండర్–14, 17 విభాగంలో పాఠశాలల నుంచి 200మంది విద్యార్థులు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్‌లో పాల్గొన్నారు. తెలకపల్లి సర్పంచ్ నిర్మల ఈ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడారు. క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యంతోపాటు ఆరోగ్యంగా ఉంటారన్నారు. 80మందిని 31న జరిగే తాలుకా స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎస్జీఎఫ్ఐ సెక్రెటరీ డీకే.ప్రసాద్‌గౌడ్, పీఈటీపీఏటీఎస్ అధ్యక్షుడు యాదయ్య, హెచ్‌ఎం వెంకట్‌రెడ్డి, పీఈటీలు సీతారాం, శ్రీనివాసులు, ఆంజనేయులు, బాలయ్య, సంధ్యారాణి, మల్లయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సమాన వేతనం కల్పించాలని ధర్నా



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్: జిల్లాలోని కస్తూర్బా పాఠశాలల్లో పనిచేస్తున్న స్పెషల్ ఆఫీసర్లు, కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్లకు సమాన పనికి సమాన వేతనం అందించాలని కోరుతూ.. ఆదివారం టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎన్.శ్రీధర్‌శర్మ మాట్లాడుతూ.. సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం సమాన పనికి సమాన వేతనం ఇవ్వడంలేదన్నారు. అనంతరం జేసీ సురేందర్‌కరణ్‌కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర కార్యదర్శి కె.జంగయ్య తదితరులు పాల్గొనారు.

లోకల్ వాయిస్


డబుల్ బెడ్రూం మంజూరు చేయాలి



తాడూరు: మండల కేంద్రంలో డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టారు. ప్రభుత్వం నిరుపేదలకు ఇస్తామన్న డబుల్ బెడ్రూం ఇళ్లు కట్టించి ఇవ్వాలి. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతోమంది ఇళ్లలేక పూరి గుడిసెల్లోనే జీవనం సాగిస్తున్నారు. గత ప్రభుత్వంలో నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి బిల్లులు అందని లబ్ధిదారులకు బిల్లులు మంజూరు చేయాలి.

– బుచ్చయ్య, తాడూరు

రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలి



సిర్సవాడ నుంచి మాదారం మీదుగా కల్వకుర్తికి వెళ్లే ఆరు కిలోమీటర్ల మెటల్ రోడ్డును బీటీగా మార్చాలి. ఆరు కిలోమీటర్ల మెటల్ రోడ్డు గుంతలమయమై రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తోంది.

– యాదయ్య, అంతారం

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

వాతావరణం

రానున్న 24 గంటల్లో గుజరాత్, కొంకణ్, అలాగే ముంబైలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తూర్పు రాజస్తాన్, పశ్చిమ మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, కేరళలో మోస్తరు వర్షం పడుతుంది. దక్షిణ తమిళనాడు మినహా మిగిలిన ప్రాంతాల్లో చిరుజల్లులు పడే అవకాశం ఉంది.

గుంటూరు / మహబూబ్‌నగర్ వాతావరణం

గరిష్టం కనిష్టం

32.8°/24.8° / 30.3°/23.7°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.2	26.6
కోల్‌కతా	32.2	26.4
బెంగళూరు	26.2	20.5
ముంబై	28.7	24.2
చెన్నై	31.8	27.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
ఒంగోలు	34.0/26.8	నల్లగొండ	30.0/25.4
అనంతపురం	33.0/24.2	ఆదిలాబాద్	30.0/22.1
గుంటూరు	32.8/24.8	ఏలూరు	29.7/25.6
నెల్లూరు	32.6/25.6	తాడేపల్లిగూడెం	29.7/25.6
చిత్తూరు	32.5/26.5	ఖమ్మం	29.2/21.4
తిరుపతి	32.5/26.5	కరీంనగర్	29.1/26.0
కడప	31.2/25.5	నిజామాబాద్	28.9/24.0
వరంగల్	30.7/24.5	కాకినాడ	28.1/26.0
శ్రీకాకుళం	30.6/25.5	హైదరాబాద్	27.1/22.3
విజయనగరం	30.6/25.5	రంగారెడ్డి	27.1/22.3
విజయవాడ	30.3/25.2	విశాఖపట్నం	27.0/24.0
మహబూబ్‌నగర్	30.3/23.7	రాజమండ్రి	26.7/25.6
కర్నూలు	30.2/23.4	మెదక్	26.6/21.3

బుల్లితెర

W

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 కాకినాడ ఓట్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 కాకినాడ ఓట్
ఉ.10.30 కాకినాడ ఓట్
మ.02.30 కాకినాడ ఓట్
సా.04.30 కాకినాడ ఓట్
సా.05.00 కాకినాడ ఓట్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 సోగ్గాడి పెళ్ళాం
ఉ.09.30 గోపి గోడమీద పిల్లి
మ.12.00 జెమిని
మ.03.00 అల్లరి ప్రియుడు
రా.09.00 బంగారు బుల్లోడు




మూవీస్ నౌ
ఉ.08.50 హూ యామ్ ఐ?
ఉ.11.05 మోడరన్ టైమ్స్
మ.12.50 ఆక్టోపస్సీ
సా.04.35 ట్రెమోర్స్ 2
రా.06.35 యాంట్-మ్యాన్



హెచ్‌బీవో
ఉ.06.40 రష్ అవర్ 2
ఉ.11.59 మ్యాన్ ఆఫ్ స్టీల్
మ.02.28 ద ఇటాలియన్ జాబ్
సా.04.26 వెల్కమ్ టు ద జంగిల్
రా.09.00 ద హ్యాంగోవర్-2



స్టార్ గోల్డ్
ఉ.06.50 రామాయణ: ద ఎపిక్
ఉ.09.05 వాంటెడ్
మ.12.20 ధృవ
మ.03.40 గంగాజల్
సా.06.55 సింగం రిటర్న్స్



మా మూవీస్
ఉ.07.00 సిసింద్రీ
ఉ.09.00 హలో బ్రదర్
మ.12.00 ఆవిడా మా ఆవిడే
మ.03.00 రాజన్న
సా.05.00 శిరిడి సాయి



జీ క్లాసిక్
ఉ.06.29 గోపిచంద్ జాసూస్
ఉ.09.24 శిఖర్
మ.12.25 దీవార్
మ.03.05 రంగ్
రా.10.42 భవానీ జంక్షన్



సస్యరక్షణలో పసుపు అట్టలు

- ప్రతి పంట సాగులో తప్పనిసరైన పురుగు మందుల వాడకం
- ఇటీవల గణనీయంగా పెరిగిన వినియోగం
- నాలుగు పద్ధతుల్లో సమగ్ర సస్యరక్షణ
- భారీగా తగ్గనున్న పురుగు మందుల వాడకం
- అలంపూర్ ఏడీఏ మహ్మద్ ఖాద్రీ సూచనలు, సలహాలు

అలంపూర్: పంట సాగులో పురుగు మందుల వినియోగం పెరిగింది. మన దేశంలో పురుగు మందుల వినియోగం 1955లో 200 టన్నులు ఉండగా.. ప్రస్తుతం 1,50,000 టన్నుల వినియోగం అవుతున్నట్లు అలంపూర్ వ్యవసాయ శాఖ ఏడీఏ మహ్మద్ ఖాద్రీ తెలిపారు. మన దేశంలో హెక్టారుకు సగటున 0.5 కిలోలు, అమెరికాలో 1.5 కిలోలు, ఐరోపాలో 2.5 కిలోలు, జపాన్‌లో కిలోలు పురుగు మందులు వాడకం జరుగుతుందన్నారు. అయితే సమగ్ర సస్యరక్షణ ద్వారా ఈ పురుగు మందుల వినియోగాన్ని గణనీయంగా తగ్గించవచ్చని ఏడీఏ పేర్కొన్నారు. సూచనలు, సలహాలు ఆయన మాటల్లోనే..

సమగ్ర సస్య రక్షణలో 4 పద్ధతులు

1. సాగు పద్ధతి
2. యాంత్రిక పద్ధతి
3. జీవ నియంత్రణ పద్ధతి
4. పర్యావరణ హిత క్రిమి సంహారక మందులు

➡ యాంత్రిక పద్ధతులు సమగ్ర సస్యరక్షణతో ముఖ్య పాత్రను పోషిస్తాయి. అలాంటి వాటిలో కొన్ని..

➡ నారు మొక్కకు చివరులు తుంచి వేయడం
➡ చీడపీడలు ఆశించి భాగాన్ని తుంచి వేయడం
➡ పక్షి స్థావరాలు ఏర్పాటు చేయడం
➡ దీపపు ఎరలు నెలకోల్పడం
➡ శత్రు గుడ్ల సముదాయాన్ని సేకరించి నాశనం చేయడం
➡ రాత్రిపూట గుడ్లపై మంటలు వేయడం
➡ పసుపు పచ్చ అట్టలు (జిగురు పూసినవి) ఏర్పాటు చేసుకోవడం



పసుపు పచ్చ అట్టల పాత్ర..

టమాట, మిరప ఇతర పంటల్లో రసం పీల్చే పురుగుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా తెల్ల దోమ, పచ్చ దోమ, తామర పురుగుల ఉధృతి ఎక్కువగా ఉంటుంది. తెల్ల దోమ వలన మిరప పంటకు జెమిని వైరస్, కుకుంబర్ మొజాయిన్ వైరస్ ఆశిస్తుంది. దీని వలన పంటకు తీవ్రమైన నష్టాన్ని కలుగజేస్తుంది. వీటిని అరికట్టడానికి వినూత్నమైన సమగ్ర సస్యరక్షణలో భాగంగా పసుపు రంగు అట్టలు ఏ రకమైన పురుగునైనా ఆకర్షించే గుణం ఉంటుంది. ఈ పసుపు రంగు అట్టలను కట్టెలకు పెట్టి సాళ్ల వెంబడి క్రమపద్ధతిలో అమర్చాలి. ఈ అట్టలకు జిగురు లేదా గ్రీసు పూస్తే ఈ జిగురుకు తెల్ల దోమ, పచ్చ దోమ, ఎర్ర నల్లి, తామర పురుగులు అంటుకోని చనిపోతాయి. దీనితో ముడత తెగులు పూర్తిగా తగ్గిపోతుంది. రసాయనిక పురుగుల మందులు వాడకుండా అతి తక్కువ ఖర్చుతో రసం పీల్చే పురుగులను నియంత్రించే ఈ మ్యాజిక్ ప్లెటు ఎకరానికి 20 నుంచి 30 వరకు అమర్చుకోవాలి. దీనికి ఎకరాకు వెయ్యి వరకు ఖర్చు అయ్యే అవకాశం ఉంటుంది.

పసుపు పచ్చ అట్టలు దొరికే చిరునామా..

- ✦ హార్మోని ఎకోటెక్ లిమిటెడ్ : హైదరాబాద్
- ✦ నెట్ ఫారం టెక్నాలజీస్ : సికింద్రాబాద్
- ✦ గ్రీన్ ఏకోసిస్టం : నాసిక్
- ✦ జీఎం బయోసైడ్స్ : పుణె

భవిష్యం



మేషం: ముఖ్యమైన కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. మిత్రులతో స్వల్ప వివాదాలు. ఆలోచనలు కలసిరావు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

వృషభం: పనులు విజయవంతంగా సాగుతాయి. ఆప్తుల నుంచి శుభవార్తలు. వాహనయోగం. చర్చల్లో పురోగతి. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతులు.

మిథునం: అప్రయత్న కార్యసిద్ధి. ప్రముఖుల నుంచి ముఖ్య సందేశం. వస్తులాభాలు. పాతమిత్రుల కలయిక. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూల పరిస్థితి.

కర్కాటకం: శ్రమ తప్పదు. పనుల్లో అవాంతరాలు. వ్యయప్రయాసలు. అనారోగ్యం. కుటుంబసభ్యులతో వివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళం.

సింహం: వ్యవహారాలలో అవరోధాలు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబంలో చికాకులు. ఆరోగ్యభంగం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో మార్పులు.

కన్య: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థిక ప్రగతి. నూతనోత్సాహంతో ముందడుగు వేస్తారు. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు మంచి గుర్తింపు.

తుల: వ్యవహారాలలో అవరోధాలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిళ్లు.

వృశ్చికం: కుటుంబంలో శుభకార్యాలు. ఆకస్మిక ధన, వస్తులాభాలు. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. వ్యాపార విస్తరణ. ఉద్యోగులకు నూతనోత్సాహం.

ధనుస్సు: ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో అకారణంగా విరోధాలు. దూరప్రయాణాలు. ఆరోగ్యసమస్యలు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప చికాకులు.

మకరం: కుటుంబసభ్యులతో సఖ్యత. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. వస్తులాభాలు. పాతమిత్రుల కలయిక. వృత్తి, వ్యాపారాలలో ముందడుగు.

కుంభం: అనుకూల సమాచారం. ఇంటాబయటా ప్రోత్సాహం. ఆర్థికాభివృద్ధి. భూవివాదాల పరిష్కారం. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి.

మీనం: కుటుంబ, ఆరోగ్య సమస్యలు. వృథా ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. మిత్రులతో కలహాలు. వ్యాపారాలు నిరాశాజనకంగా ఉంటాయి. ఉద్యోగులకు పనిభారం.

– సింహంభట్ల సుబ్బారావు

తిరుమల సమాచారం

తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి, క్యూ వెలుపలకు వచ్చింది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు
రూ.50 గదులు	–	ఖాళీ లేవు
రూ.100 గదులు	–	ఖాళీ లేవు
రూ.500 గదులు	–	ఖాళీ లేవు

సేవలు..

సహస్రదీపాలంకరణ సేవ	–	ఖాళీ లేవు
వసంతోత్సవం	–	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	ఖాళీ లేవు

మంగళవారం ప్రత్యేక సేవ : అష్టదళ పాదపద్మారాధన



లైసెన్స్ ఉన్న షాపుల్లోనే ఎరువులు కొనాలి

దేవరకద్ర: వ్యవసాయ శాఖ నుంచి లైసెన్స్ పొందిన షాపుల్లోనే ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేయాలని జిల్లా వ్యవసాయాధికారి సుచరిత అన్నారు. సోమవారం దేవరకద్ర మార్కెట్ ఆవరణలో మన గ్రోమోర్ ఆధ్వర్యంలో జరిగిన రైతుల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కొందరు గ్రామాలకు నేరుగా వచ్చి విత్తనాలు, మందులు విక్రయిస్తారని వాటిని కొనుగోలు చేయవద్దని, నకిలీ విత్తనాలు, మందులు అమ్మే అవకాశం ఉందని రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. మన గ్రోమోర్‌లో ఎంఆర్‌పీకే ఎరువులు విక్రయిస్తారని, అలాగే దేవరకద్రలో జైకిసాన్ కేంద్రం కూడా త్వరలో ప్రారంభమవుతుందన్నారు. రైతులు ఎరువులను మోతాదులో వేసుకోవాలని అధికంగా ఎరువులు వేయడం వల్ల భూములు నిస్సారంగా అవుతాయని హెచ్చరించారు. ప్రతిరైతు తప్పనిసరిగా భూసార పరీక్ష చేయించాలని, దీని వల్ల భూముల స్వరూపం తెలుస్తుందని.. తద్వారా ఏ మేరకు ఏ ఎరువులు వాడాలో తెలుస్తుందన్నారు. ఏ పంటలు వేసుకుంటే అధిక దిగుబడి వచ్చే అవకాశం ఉందనే విషయం కూడ వెల్లడి అవుతుందన్నారు. రైతులు నీటి లభ్యతను బట్టి పంటలను వేసుకోవాలని, పంటలకు చీడ పీడలు తగిలితే వ్యవసాయాధికారుల సూచనలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో ఏడీఏ యశ్వంత్‌రావు, ఏఓ కిరణ్‌కుమార్, మన గ్రోమోర్ అధికారులు సురేష్, రాజారెడ్డి, రైతులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జేడీఏ సుచరిత



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	133	156

- రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణిస్తున్న వనపర్తి క్రీడాకారులు
- 1956–57 మధ్యలో జాతీయ క్రీడకు పునాది
- 1965లోనే జిల్లా హాకీ అసోసియేషన్ ఏర్పాటు
- తెలంగాణలో తొలి హాకీ అకాడమీ మంజూరు
- హాకీకి కేరాఫ్‌గా నిలిచిన వనపర్తి

హాకీకి అందలం..!

స్పోర్ట్స్



వనపర్తిలో హాకీ శిక్షణ పొందుతున్న క్రీడాకారులు

నేడు అంతర్జాతీయ క్రీడా దినోత్సవం

వనపర్తి టౌన్: ధ్యాన్‌చంద్ స్ఫూర్తిని వనపర్తి పుణికి పుచ్చుకుంది. ఐదు దశాబ్దాలుగా వనపర్తి హాకీకి కేరాఫ్‌గా మారింది. నిరుపేద, దళితులు, గిరిజన విద్యార్థులను సైతం రాష్ట్రస్థాయి క్రీడాకారులుగా గుర్తింపు తెచ్చుకున్నారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభకనబరుస్తూ ఉమ్మడి జిల్లాలోనే వనపర్తికి ప్రత్యేక గుర్తింపు వచ్చింది. 1956–57 మధ్యకాలంలో వనపర్తి హాకీ క్రీడకు నారాయణదాస్, ఖాజామైనొద్దీన్, రామాంజనేయు లు పునాది వేశారు. నాటి నుంచి నేటి వరకు హాకీ వనపర్తికే కేరాఫ్‌గా మారి రాష్ట్రంలో హాకీపర్తిగా పేరు గడించింది. ఆ తర్వాత కాలంలో జగన్‌మోహన్ రెడ్డి, సురేందర్ (వనపర్తి బాలుర ఉన్నత పాఠశాల), వెంకటరెడ్డి, కుమార్, మన్యం, నిరంజన్‌గౌడ్ వ్యాయామ ఉపాధ్యాయులు హాకీ క్రీడకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. 1965 లోనే అవిభక్త జిల్లా హాకీ అసోసియేషన్ వనపర్తిలోనే ఉండటం హాకీ ప్రాధాన్యతను చెప్పకనే చెబుతుంది. అసోసియేషన్‌కు నారాయణ ప్రథమ అధ్యక్షుడిగా వ్యవహరించారు. ఇక్కడ హాకీ క్రీడ శిక్షణకు బాలుర కళాశాల మైదానానికి వైద్యుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బాలకిష్టయ్య పేరున క్రీడా ప్రాంగణం తీర్చిదిద్దారు. నేడు అంతర్జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని 'సాక్షి' ప్రత్యేక కథనం..

ఖేలో ఇండియాలో ఆడా..



ఐదేళ్ల కిందట గ్రౌండ్‌లో ఆడుతుంటే అప్పట్లో తోటి మిత్రుల ఉత్సాహంతో హాకీ క్రీడ ఆడేందుకు ఇష్టపడ్డాను. 2014లో చిత్తూరు, 2015 అనంతపురం, 2015 వనపర్తి, 2016లో నిజామాబాద్‌లో, జాతీయ స్థాయి అండర్–14 జార్ఖండ్ 2013, 2015 అండర్–17 పంజాబ్, 2016లో అండర్–19 జాతీయ స్థాయిలో 2016–17 గుజరాత్‌లో ఖేలో ఇండియాలో ఆడాను. – ఈ.నవీన్, ప్యాటగడ్డ

జాతీయస్థాయిలో రాణించా..



మా అమ్మ కూలీ పనిచేస్తూ నన్ను చదవించింది. బాలుర పాఠశాలలో పేడో తరగతి చదువుతున్నప్పుడు ఉపాధ్యాయుడు సురేందర్‌రెడ్డితో హాకీ క్రీడ నేర్చుకున్నాను. ఇప్పటి వరకు రాష్ట్రస్థాయిలో 8 సార్లు, జాతీయ ఐదు సార్లు ఆడాను. మంచి క్రీడాకారుడిగా పేరు తెచ్చుకున్నందుకు మా తల్లిదండ్రులు సంతోషిస్తున్నారు. – సంతోష్, నాగమ్మతండా

ఆరో తరగతి నుంచి..



నేను 2011లో ఆరో తరగతి చదువుతున్నప్పటి నుంచే మక్కువ పెరిగింది. దీంతో వనపర్తిలో వ్యాయామ ఉపాధ్యాయుడు నిరంజన్‌గౌడ్ దగ్గర శిక్షణ తీసుకున్నాను. జాతీయ స్థాయిలో 2014లో, భోపాల్‌లో 2015. పంజాబ్‌లో 2016లో, 2017 జూనియర్స్‌లో మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో ఆడాను. హాకీ క్రీడలో రాణిస్తున్నందుకు కూలీ పనులు చేసుకునే మా తల్లిదండ్రులు ఎంతో సంతోషపడుతున్నారు. – ఆదిత్యసాగర్, కదుకుంట్ల

వనపర్తి నంబర్ వన్..

జాతీయ స్థాయిలో 2008 నుంచి ఇప్పటి వరకు 550 మంది క్రీడాకారులు, రాష్ట్ర స్థాయిలో ప్రతి ఏడాది 140 మంది క్రీడాకారులు, జిల్లాస్థాయిలో అయితే లెక్కకు మించి పాల్గొని వనపర్తి సత్తా చాటారు. అంతే కాకుండా స్థానిక ఎస్టీ గురుకుల పాఠశాల విద్యార్థినులు సైతం హాకీలో రాణిస్తు ప్రముఖుల మన్ననలు పొందుతున్నారు. ఇలా వనపర్తి హాకీ క్రీడాకారులు ఎక్కడ ఆడినా మనదే పైచేయిగా నిలుస్తున్నారు. ఇప్పటి వరకు వనపర్తి జట్టు బహుమతి తీసుకోకుండా ఉన్న సందర్భాలు లేవని పీడీలు, సీఈటీలు పేర్కొంటున్నారు. రాష్ట్రంలో ఎక్కడ రాష్ట్రస్థాయి పోటీలు జరిగినా స్థానిక క్రీడాకారులు పాల్గొంటూ వనపర్తి పేరును ద్విగిణీకృతం చేస్తున్నారు. అదేవిధంగా జాతీయ స్థాయి పోటీల్లోనూ రాణించారు.

స్వరాష్ట్రంలో తొలి అకాడమీ..

వనపర్తి హాకీ పేరు గుర్తింపును గ్రహించిన తెలంగాణ ప్రభుత్వం స్వరాష్ట్రంలో తొలి హాకీ అకాడమీ భవనం వనపర్తికి మంజూరుకు చేసింది. దీంతో ఇక్కడి క్రీడాకారులు జాతీయ స్థాయిలో విజేతలుగా నిలిచేందుకు దోహదం చేసినుంది. ఇటీవల అకాడమీకి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించిన యువజన, క్రీడల అభివృద్ధి శాఖ త్వరలోనే దీనిని వినియోగంలోకి తేనుంది.

చిచ్చరపిడుగు.. మహ్మద్ ఖయ్యూం

మోయినుద్దౌలా క్రికెట్ గోల్డ్ కప్ టోర్నీలో ప్రతిభ



భారత క్రికెటర్ సురేష్‌రైనాతో మహ్మద్ ఖయ్యూం

గద్వాల: హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) ప్రతి సంవత్సరం నిర్వహించే ప్రతిష్టాత్మక మోయినుద్దౌలా క్రికెట్ గోల్డ్ కప్ టోర్నీకి గద్వాలకు చెందిన యువ క్రీడాకారుడు మహ్మద్ ఖయ్యూం ఎంపికయ్యారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతున్న పోటీల్లో ఈ చిచ్చర పిడుగు ఆల్‌రౌండర్ ప్రతిభతో రాణిస్తున్నారు. గద్వాలకు చెందిన మహ్మద్ ఖయ్యూం ఇంటర్మీడియట్ పూర్తిచేశారు. గత ఐదేళ్లుగా మహ్మద్ ఖయ్యూం క్రికెట్‌లో నిలకడగా రాణిస్తున్నారు. చాలా టోర్నీలను ఒంటిచేత్తో గెలిపించారు. ఎడమ చేతి వాటం స్పిన్నర్‌గా, బ్యాట్స్‌మెన్‌గా మొత్తంగా జట్టులో ఆల్‌రౌండర్‌గా ప్రతిభ చాటుకున్నాడు. ఉమ్మడి జిల్లా క్రికెట్ జట్టుకే తలమానికంగా నిలిచిన ఖయ్యూం హెచ్‌సీఏ అంతర్ జిల్లాల రెండు రోజుల లీగ్ టోర్నీలో సత్తా చాటారు. బ్యాటింగ్, బౌలింగ్‌లో అసమాన ప్రతిభ చూపారు. ప్రస్తుతం మోయినుద్దౌలా గోల్డ్ కప్ టోర్నీలో తెలంగాణ కంబైన్డ్ జిల్లాల జట్టు నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. భారత జట్టు తరపున ఆడుతున్న క్రికెట్ క్రీడాకారులు సురేష్‌రైనా, ఇర్ఫాన్ పఠాన్, అంబటిరాయుడు తదితర సీనియర్ క్రీడాకారుల సరసన మహ్మద్ ఖయ్యూం ఆడటం విశేషం.

భారత్ జట్టు తరపున ఆడాలనుంది..



క్రికెట్‌లో మెరుగైన నైపుణ్యాలు పెంచుకొని భారత్ జట్టు తరపున ఆడాలని ఉంది. మొదట రంజీ ట్రోఫీ, అండర్–19 భారత్ జట్టుకు ప్రాతినిధ్యం వహించేందుకు విశేషంగా కృషిచేస్తున్నాను. కోచ్ శ్రీనివాసులు, సంఘం కార్యదర్శి బీఎస్ ఆనంద్‌ల ప్రోత్సాహంతో ఈ స్థాయికి ఎదిగాను. మోయినుద్దౌలా గోల్డ్ కప్‌లో ఆడటం కొత్త అనుభూతినిచ్చింది. – మహ్మద్ ఖయ్యూం, క్రికెట్ క్రీడాకారుడు, గద్వాల

ఖయ్యూం ఆడిన టోర్నీలు..

- 2012 ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి అండర్–14 క్రికెట్ టోర్నీలో ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున ప్రాతినిధ్యం వహించి సెంచరీ సాధించడంతోపాటు 12 వికెట్లు తీసి ఆల్‌రౌండర్‌గా సత్తాచాటారు.
- 2013లో అండర్–17 ఎస్‌జీఎఫ్ టోర్నీలో 13 వికెట్లతోపాటు 130 పరుగులు చేసి ప్రతిభ చూపి పంజాబ్‌లో జరిగిన జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికయ్యారు.
- 2016 రంగారెడ్డిలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్–19 క్రికెట్ టోర్నీలో జిల్లా జట్టు తరపున ప్రాతినిధ్యం వహించారు. ఆ టోర్నీలో 100 పరుగుల తోపాటు 17 వికెట్లు తీసి మధ్యప్రదేశ్‌లో జరిగిన జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.
- ఒకే సంవత్సరంలో జరిగిన అండర్–16, 19 హెచ్‌సీఏ కంబైన్డ్ జిల్లాల జట్టుకు ప్రాతినిధ్యం వహించారు. వీటితోపాటు పలు క్లబ్‌లు నిర్వహించిన క్రికెట్ పోటీల్లో పాల్గొని రాణించారు.
- తాజాగా మోయినుద్దౌలా గోల్డ్ కప్ క్రికెట్ టోర్నీకి ఉమ్మడి జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

రికార్డుల రాణి.. లావణ్యరెడ్డి

- పీటీ ఉషను ఓడించిన తిమ్మాజీపేట అథ్లెట్
- 70 మెడల్స్ సాధించిన క్రీడాకారిణి
- స్పోర్ట్స్ కోటాలో రైల్వేలో ఉద్యోగం



లావణ్యరెడ్డి

తిమ్మాజీపేట (నాగర్‌కర్నూల్): 1995 సంవత్సరంలో అనామక అథ్లెట్‌గా రన్నింగ్ పోటీల్లో పాల్గొన్న తిమ్మాజీపేట క్రీడాకారిణి ఏకంగా ఒలంపిక్‌లో పతకం తెచ్చిన పీటీ ఉషనే ఓడించి చరిత్ర సృష్టించింది. గ్రామీణ స్థాయి నుంచి ఎదిగి వంద మీటర్లు, 200, 400 మీటర్ల ఈవెంట్లలో తన అద్భుత ప్రదర్శనతో బంగారు, రజత, కాంస్య పతకాలు సాధించింది. అథ్లెటిక్స్‌లో తిమ్మాజీపేట మండలానికి చెందిన లావణ్యరెడ్డి దేశంలోనే అత్యంత వేగంగా పరిగెత్తే మహిళగా పేరుగాంచింది.నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజీపేట మండలం ఇప్పలపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు రంగారెడ్డి, లక్ష్మీదేవమ్మ కూతురు లావణ్యరెడ్డి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జరిగిన రన్నింగ్ పోటీల్లో అనేక పతకాలు సాధించింది. రైల్వే లావణ్యరెడ్డి పరుగుపందాన్ని తన ప్రొఫెషన్‌గా ఎంచుకుంది. ఒకటి నుంచి ఐదో తరగతి వరకు ఇప్పలపల్లిలో, ఐదు నుంచి పదో తరగతి వరకు తిమ్మాజీపేట జెడ్పీహెచ్ఎస్, కల్వకుర్తిలో ఇంటర్, హైదరాబాద్ రెడ్డి ఉమెన్స్ కాలేజీలో డిగ్రీ పూర్తి చేసింది. పీఈటీ నాగోజీరావు సహకారంతో అథ్లెటిక్స్ పోటీల్లో అడుగు పెట్టి అనేక విజయాలు సాధించింది. 1994 నుంచి 2002 వరకు జరిగిన అనేక రాష్ట్ర, అంతర్జాతీయ స్థాయి రన్నింగ్ పోటీల్లో పాల్గొని 70కిపైగా పతకాలు సాధించింది.

సాధించిన విజయాలు

- 1995 సంవత్సరం చెన్నైలో జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో వంద మీటర్లలో సిల్వర్, 200, 400 మీ.లో కాంస్య పతకం గెలుపొందింది. ఈ పోటీల్లోనే లావణ్యరెడ్డి పీటీ ఉషను 200 మీటర్ల పరుగులో ఓడించింది. అయినా నిర్వాహకులు ఆమెను విజేతగా ప్రకటించలేదు.
- 1995 కలకత్తాలో జరిగిన అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఛాంపియన్ షిప్‌లో 200 మీటర్లలో రజతం, వంద మీటర్లలో కాంస్య పతకం గెలుపొందింది. అంతకు ముందు లూథియానాలో జరిగిన మాస్టర్స్ జూనియర్ నేషనల్ అథ్లెటిక్స్ పోటీల్లో 100 మీటర్ల పరుగులో గోల్డ్ మెడల్ సాధించి ఫాస్టెస్ట్ గర్ల్స్‌గా అవార్డు అందుకుంది.
- 1994 హైదరాబాద్‌లో జరిగిన జూనియర్స్ నేషనల్ పోటీల్లో వంద మీ.లో బంగారు, 100, 200 మీటర్లలో సిల్వర్ సాధించింది. అదే ఏడాది హైదరాబాద్‌లో జరిగిన ఉమెన్స్ నేషనల్ చాంపియన్‌షిప్‌లో 4''400 మీటర్లలో బంగారు పథకం, 4''100 మీటర్లలో సిల్వర్ పతకం సాధించింది.
- 1996 కలకత్తాలో జరిగిన ఓపెన్ అథ్లెటిక్స్ పోటీలలో 200, 4''400 మీటర్లలో మూడు బంగారు పతకాలు సాధించింది. అదే సంవత్సరం ఢిల్లీలో జరిగిన ఆలిండియా రైల్వే చాంపియన్‌షిప్‌లో వంద మీటర్లలో బంగారు, 200, 400 మీటర్లలో సిల్వర్ పతకాలను సాధించింది.
- 1995, 96లో జరిగిన ఆలిండియా రైల్వే పోటీలలో వంద, 200, 400 మీటర్లలో మూడు బంగారు పతకాలను సాధించి ఫాస్టెస్ రన్నరప్ ఉమెన్‌గా నిలిచింది.
- 1996లో ఢిల్లీలో జరిగిన సీనియర్ డొమెస్టిక్ చాంపియన్‌షిప్‌లో వంద మీటర్లలో రజతం, ఆసియన్ చాంపియన్‌షిప్ వంద మీటర్లలో బంగారు పతకం సాధించింది.
- ఏడో ఆసియన్ ఫెడరేషన్ చాంపియన్‌షిప్ చెన్నైలో జరిగిన పోటీలలో 4''400, 4''100 పోటీల్లో బంగారు పతకాలను సాధించి రికార్డులు సృష్టించింది.
- 1997 మాస్కోలో జరిగిన వరల్డ్ రైల్వే అథ్లెటిక్స్ పోటీల్లో 4''100 మీటర్లలో రజత పతకం సాధించింది.
- 1998 కొలంబోలో షాప్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో 4''400 మీటర్ల పరుగుపందెంలో రజత పతకం సాధించింది.

నేడు నాగర్‌కర్నూల్‌కు రాక..

రన్నింగ్ పోటీల్లో అనేక విజయాలు సాధించిన లావణ్యరెడ్డి మంగళవారం నాగర్‌కర్నూల్‌లో జరిగే జిల్లాస్థాయి అథ్లెటిక్ పోటీలకు హాజరుకానుంది. సికిందరాబాద్‌లోని రైల్వే శాఖలో ఆఫీస్ సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న లావణ్యరెడ్డి జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షురాలిగా ఇటీవల నియమితులయ్యారు. బుధవారం నాగర్‌కర్నూల్‌లో జరిగే అథ్లెటిక్ పోటీలను ఆమె ప్రారంభిస్తారు.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో చెరువులు, కుంటలు వట్టిపోవడంతో గణనాథుల నిమజ్జనానికి నీళ్లు కరువయ్యాయి. బీచుపల్లిలో కృష్ణమ్మ ప్రవాహం లేకపోవడంతో భక్తులు అయోమయంలో పడ్డారు. సోమవారం రాత్రి ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసినా చెరువుల్లో పెద్దగా నీళ్లు చేరే పరిస్థితి లేదు. ఈ మేరకు నీళ్లు లేని చెరువులపై 'సాక్షి' ఫోకస్

కరుణించని గంగమ్మ

బీచుపల్లిలో తగ్గిన ప్రవాహం



ఇటిక్యాల(అలంపూర్): ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని పలు ప్రాంతాలు, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల నుంచి భారీ గణపయ్యలు నిమజ్జనోత్సవానికి బీచుపల్లి వద్ద కృష్ణానది చెంతకు చేరుకోవడం ప్రతి ఏటా ఆనవాయితీ. ఈ ఏడాది నిమజ్జనోత్సవానికి కృష్ణానదిలో నీటి ప్రవాహం తక్కువగా ఉండటంతో గణపయ్య నిమజ్జనోత్సవానికి ఇబ్బందులు ఏర్పడే పరిస్థితి. జోగుళాంబ గద్వాల జిల్లా బీచుపల్లి వద్ద గణేష్ నిమజ్జనానికి ప్రతి పల్లె మొదలుకొని పట్టణాల్లో కొలువు దీరిన గణేష్ విగ్రహాలు చేరుకుంటాయి. ప్రతి ఏడాది వేల సంఖ్యలో గణేష్ విగ్రహాలు ఇక్కడ నిమజ్జనమవుతాయి. భారీ వరద ప్రవాహం ప్రవహిస్తే తప్ప బీచుపల్లి వద్ద కృష్ణమ్మ పరవళ్లు కనిపించవు.

నిమజ్జనానికి నీటి కష్టాలు



ధరూరు(గద్వాల): వినాయక నిమజ్జనాలకు నీళ్ల కష్టాలు తప్పేలాలేవు. మండలంలో మొత్తం 25 విగ్రహాలను ప్రతిష్ఠించారు. వాటిని ధరూరు పెద్ద చెరువులో నిమజ్జనం చేసేవారు. ప్రస్తుతం చెరువులో నీళ్లు లేని పరిస్థితి.

అయోమయంలో భక్తులు



చక్రాపూర్‌లో నీళ్లులేని వీరప్పకుంట

మూసాపేట(దేవరకద్ర): మండలంలోని 12గ్రామాల్లో ఇంతవరకు చెరువుల్లోకి నీళ్లు చేరలేదు. చక్రాపూర్‌లోని వీరప్పకుంటకు దాదాపు 14విగ్రహాలకు పైగా నిమజ్జనానికి తరలిస్తారు. ఈ ఏడాది నీళ్లులేక అయోమయంలో పడ్డారు.

అచ్చంపేట: చుక్కనీరు లేని అమ్రాబాద్ లోకేశ్వరం చెరువు





అచ్చంపేట: పదర మండలం కోడోన్‌పల్లిలో నీళ్లులేని కొత్తచెరువు



అచ్చంపేట: బల్మూర్ మండలం వీరంరామాజీపల్లి చెరువు



నవాబుపేట: నీరులేక ఎండిపోయిన లోకిరేవు చెరువు



నవాబుపేట: నీళ్లులేని ఇప్పటూర్ లెంకల చెరువు



అచ్చంపేట: చుక్కనీరు లేని లింగాల పెద్దకర్ణం కుంట

14ఏళ్లుగా ప్రతిష్ఠిస్తున్నాం



14ఏళ్లుగా ధరూరులో విగ్రహాలను ప్రతిష్ఠిస్తున్నాం. ఏటా ఇక్కడే నిమజ్జనం చేసేవాళ్లం. ఈ సారి వర్షాలు లేక చెరువుకు నీళ్లు చేరలేదు. నిమజ్జనానికి ఇబ్బంది తప్పేలా లేదు. యువకులు ఇతర ప్రాంతాల్లో నిమజ్జనానికి వెళ్తే అక్కడ జరగరానిది జరిగితే ఇబ్బందే. అయినా తప్పదు అన్ని జాగ్రత్తలు తీసుకుని నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లను చేసుకుంటున్నాం.

- పద్మనాభాచార్యులు, ధరూరు

శ్రీశైలం వెళ్లాల్సిందే..



ఊర్లో పూజలు చేసి సమీప చెరువులో నిమజ్జనం చేస్తేనే శుభం జరుగుతుందని నమ్మకం. కాని అలాంటి పరిస్థితి కనిపించడం లేదు. గతంలో నవరాత్రులు ప్రారంభం కాగానే వర్షం కురిసి చెరువులు నిండేవి. కనీసం నిమజ్జనానికైనా నీళ్లు ఉండేవి. ఈ ఏడాది అలాంటి దాఖలాలు లేవు. శ్రీశైలం వెళ్లి నిమజ్జనం చేయాలని అలోచనలో ఉన్నాం.

- రాజు, యువజన సంఘం అధ్యక్షుడు, నవాబుపేట

ఐదు గ్రామాలకు ఒకే చెరువు




ఇప్పటూర్ లెంకల చెరువలో ఐదు గ్రామాలకు సంబంధించిన గణనాథుల నిమజ్జనం జరిగేది. దాదాపుగా 50కి పైగా పెద్ద విగ్రహాలు నిమజ్జనం జరుగుతాయి. కాని చెరువులో చుక్క నీరు లేదు. నిమజ్జనం ఎలా అని ఆలోచనలో పడ్డాం. ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి రాలేదు.

- శ్రీశైలం, చెన్నరెడ్డిపల్లి, నవాబుపేట



ఇదీ చేనేత లెక్క



రాష్ట్రంలో మగ్గాలు : 16,879

వరంగల్ నుంచి గజవెల్లి షణ్ముఖరాజు :

రాష్ట్రంలో చేనేత మగ్గాల లెక్క తేలింది. చేనేత కార్మికులకు చేయుత ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా ఇటీవల రెవెన్యూ శాఖ, చేనేత జౌళి శాఖ మండలాల వారీగా సర్వే నిర్వహించింది. రాష్ట్ర వ్యాప్తంగా 16,879 మగ్గాలున్నట్లు గుర్తించింది.

ఏడు జిల్లాల్లో మగ్గాలే లేవు

రాష్ట్రంలో 24 జిల్లాల్లోనే చేనేత మగ్గాలు ఉన్నాయి. ఏడు జిల్లాల్లో మగ్గాలు లేవు. మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, కామారెడ్డి, నిర్మల్, వికారాబాద్, మేడ్చల్, ఆదిలాబాద్ జిల్లాల్లో మగ్గాలు లేవని గుర్తించారు.

అక్రమాలకు చెక్..

గతంలో చేనేత కార్మికులుగా పనిచేయని వారు సైతం ప్రభుత్వం అందించే పథకాల్లో భాగస్వాములై లబ్ధి పొందారు. ఇక అలాంటి వారికి చెక్ పెట్టి అసలైన చేనేత కార్మికుడికే లబ్ధి చేకూర్చాలనే ఉద్దేశంతో మగ్గాలకు బార్ కోడింగ్, జియో ట్యాగ్ చేశారు. ఇక చేనేతతో ఇళ్లు గడవక వలస వెళ్లిన వారు ప్రభుత్వ సర్వే పరిధిలోకి రాలేదు. ఇన్నాళ్లూ ఇదే వృత్తిలో ఉండి కష్టనష్టాలు పడ్డామని తమకూ న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

మగ్గాలకు జియోట్యాగింగ్, బార్‌కోడ్



వర్కింగ్ మగ్గాలకు ప్రభుత్వం జియో ట్యాగింగ్ ఇస్తోంది. ఒక్కో మగ్గానికి బార్ కోడ్‌ను ఏర్పాటు చేసి నకిలీలకు చెక్ పెడుతున్నారు. ఇప్పటికే మగ్గాలకు జియోట్యాగింగ్ ప్రక్రియ పూర్తి చేశారు. కార్వే సంస్థ ద్వారా మగ్గం నేస్తున్న కార్మికుడి ఫొటోతో సహా జియో ట్యాగ్ చేశారు. జిల్లా పేరు, మండలం, గ్రామం.. తదితర వివరాలను నమోదు చేశారు.

వీరి పరిస్థితేంటి?

చేనేత వస్త్రం తయారు కావాలంటే ఒక్క నేస్తేనే సరిపోదు. నూలు దారాన్ని తొలుత డైయింగ్ చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత కండెలకు నూలును చుట్టాల్సి ఉంటుంది. ఇలా రెండు రకాలుగా చేసిన తర్వాతే మగ్గం దగ్గరికి నూలు దారం చేరుతుంది. ఇక డిజైన్ వర్క్ చేసే కార్మికులనూ ప్రభుత్వం విస్మరించింది. చేనేత వృత్తిలోనే గత కొన్నేళ్లుగా కొనసాగుతున్న తమ పరిస్థితేంటని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



నత్తనడకన చైల్డ్ ఇన్ఫో- ఆధార్ అనుసంధానం

మూడో గడువూ సరిపోదు!

కొలను దివాకర్‌రెడ్డి / ఈరగాని భిక్షం :

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆధార్ నంబర్లను చైల్డ్ ఇన్ఫోతో అనుసంధానం చేసే ప్రక్రియ నత్తనడకన సాగుతోంది. ఇప్పటివరకు రాష్ట్రంలో ఒక్క జిల్లాలో కూడా 100 శాతం ఆధార్ అనుసంధానం కాలేదు. ఇప్పటికే రెండుమార్లు గడువిచ్చి పొడిగించిన ప్రభుత్వం తాజాగా ఈ నెల 31వ తేదీలోపు ఎట్టిపరిస్థితుల్లోనూ ఆధార్ నమోదు ప్రక్రియను సంపూర్ణంగా పూర్తి చేయాలంటూ డీఈఓలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ తేదీ వరకు కూడా ఆధార్ నమోదు పూర్తిచేయని పాఠశాలలకు, సంబంధిత ప్రధానోపాధ్యాయులకు నోటీసులు జారీ చేయాలని, అవసరమైతే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది.

యూడైస్ లెక్కల ప్రకారం రాష్ట్రంలోని 41,337 పాఠశాలల్లో చదువుతున్న 58,66,786 మంది విద్యార్థుల్లో.. ఇప్పటివరకు 45,41,674 మంది విద్యార్థుల ఆధార్ నంబర్లను మాత్రమే చైల్డ్ ఇన్ఫోతో అనుసంధానం చేశారు.



మొత్తంగా 77.4 శాతం విద్యార్థుల ఆధార్ నంబర్లను మాత్రమే ఇప్పటి వరకు చైల్డ్ ఇన్ఫోకు అనుసంధానం చేశారు. ఈనెల 31వ తేదీలోగా మిగిలిన 22.6 శాతం అనుసంధానం చేయాల్సి ఉంది.

విద్యార్థుల ఆధార్ అనుసంధానంలో చివరి స్థానాల్లో ఉన్న జిల్లాలు..

	జిల్లా	విద్యార్థులు	సీడింగ్	శాతం
01.	మేడ్చల్	5,21,702	3,61,748	69.3
02.	భూపాలపల్లి	90,082	62,752	69.7
03.	నాగర్‌కర్నూల్	1,29,629	92,499	71.4
04.	రంగారెడ్డి	5,44,263	3,97,567	73.0
05.	మహబూబాబాద్	1,08,524	79,739	73.5
06.	జోగులాంబ	1,03,074	76,505	74.2
07.	వరంగల్ అర్బన్	1,72,375	1,29,422	75.1
08.	భద్రాద్రి	1,57,159	1,19,302	75.9
09.	హైదరాబాద్	8,22,508	6,27,626	76.3
10.	వికారాబాద్	1,54,577	1,18,280	76.5

77.4%

తెలంగాణలోని అన్ని జిల్లాల్లో చైల్డ్ ఇన్ఫోతో విద్యార్థుల వివరాల అనుసంధానం అయిన శాతం..

86.4%
నిర్మల్ జిల్లా తొలిస్థానం

69.3%
మేడ్చల్ జిల్లా చివరి స్థానం

ఈ ఏడాది ప్రారంభంలో విద్యాశాఖ ఆధార్ సీడింగ్‌ను పూర్తి చేయాలని ఆగస్టు 10వ తేదీ వరకు గడువిచ్చింది. ప్రక్రియ ముందుకు సాగకపోవడంతో 20వ తేదీ వరకు పొడిగించారు. అయినా 100 శాతం ఆధార్ అనుసంధానం కాకపోవడంతో చివరి అవకాశంగా ఈ నెల 31వ తేదీ వరకు ఎట్టి పరిస్థితుల్లో అనుసంధానం చేయాలని ఆదేశాలిచ్చారు.

రాష్ట్రంలోని 31 జిల్లాల్లో ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాలు కలిపి యూడైస్ (యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టం ఫర్ ఎడ్యుకేషన్) కోడ్ కలిగిన పాఠశాలలు 41,337 ఉన్నాయి.

ఈ సీడింగ్‌తో విద్యార్థుల కచ్చితమైన సంఖ్య తెలియనుంది.

అవినీతి అంతానికే..

విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో అక్రమాలను నిరోధించేందుకు, పూర్తి పారదర్శకత పాటించేందుకే ప్రభుత్వం విద్యార్థుల సమగ్ర సమాచారం నమోదుకు చర్యలు చేపట్టింది. నమోదులో జాప్యంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.

నీట మునిగిన డీవాటరింగ్ పంపులు

నెట్టెంపాడు ఫేజ్-1లో పనిచేయని సెన్సర్లు

- ప్రధాన లిఫ్ట్ మోటార్లకు పొంచి ఉన్న ముప్పు
- మంత్రి హరీశ్‌రావు ఆదేశాలతో నెట్టెంపాడుకు చేరుకున్న అధికారులు
- ఇరిగేషన్ ఈఎన్‌సీ, సీఈ, మంత్రి ఓఎస్డీ పరిశీలన




అధికారులతో వివరాలు తెలుసుకుంటున్న గద్వాల కలెక్టర్ రజత్‌కుమార్‌సైనీ

నీటిలో మునిగిపోయిన డీవాటరింగ్ మోటార్లు



సాక్షి, గద్వాల: నెట్టెంపాడు ఫేజ్–1లో ఊట నీటిని ఎత్తిపోసే పంపులు నీటమునిగాయి. సెన్సర్లు పనిచేయకపోవడంతో ఆటోమేటిక్ మోటార్లు పనిచేయలేదు. అధికారులు సకాలంలో గుర్తించకపోవడంతో డీవాటరింగ్ పంపులు నీట మునిగాయి. సుమారు 10మీటర్ల నీళ్లు వచ్చినట్లు అధికారులు గుర్తించారు. ఆటోమెటిక్ మోటార్లు ఫెయిల్ కావడం, చిన్న లీకేజీ ఉండటం వల్ల నీళ్లు లోపలికి చేరాయని అధికారులు చెబుతున్నారు. ఆదివారం మధ్యాహ్నం 1.30గంటలకు నీటని ఎత్తిపోశారు. అనంతరం మోటార్లు ఆటోమెటిక్‌గా పనిచేయాల్సి ఉన్నా చేయలేదు. దీంతో అక్కడి సిబ్బంది 6గంటలకు పరిస్థితిని పరిశీలించి సెన్సర్లు పనిచేయలేదని గుర్తించారు. కిందికి వెళ్లి చూసే సరిగే పంపులు నీట మునిగాయి. ప్రస్తుతం వచ్చిన నీరు 293.4మీటర్ వద్ద ఉన్నాయి. నీటిని లిఫ్ట్ చేసే ప్రధాన మోటార్లు 298.3మీటర్ల వద్ద ఉన్నాయి. కాబట్టి వాటికి ఎలాంటి ప్రమాదం లేదు. ఒకవేళ అధికారులు వీలైనంత తొందరగా నీటిని ఎత్తిపోయకపోతే ప్రధాన మోటార్లకు ప్రమాదం ఉండే అవకాశం ఉంది. అవి నీటిలో మునిగాయంటే కోట్లల్లో నష్టం వాటిల్లనుంది. ప్రస్తుతం జూరాలకు ఇన్‌ఫ్లో తగ్గడం వల్ల లిఫ్ట్‌లు పనిచేయడం లేదు. ఒకవేళ వరద పెరిగిందంటే లిఫ్ట్‌లు పనిచేయాల్సి ఉంటుంది. అంతలోపు నీటి మునిగిన పంపులను బయటికి తీసి, అధికారులు సిద్ధం చేయాల్సి ఉంది.

నెట్టెంపాడు ఫేజ్-1కు చేరుకున్న ఇరిగేషన్ అధికారులు

2014లో కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌లో మోటార్లు మునిగిపోయి భారీ నష్టాన్ని మిగిల్చిన సంఘటనను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు ఆదేశాలతో భారీ నీటి పారుదల శాఖ ఈఎన్‌సీ మురళీధర్, జెన్‌కో డైరెక్టర్ రాజు, సీఈ ఖగేందర్, మంత్రి హరీశ్‌రావు ఓఎస్‌డీ శ్రీధర్ దేశ్ పాండే, ఎస్‌ఈ రఘునాథరావు నెట్టెంపాడు స్టేజ్–1కు చేరుకున్నారు. డీవాటరింగ్ పంపులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 10మీటర్ల లోతులో నీరు వచ్చిందని, చిన్న లీకు ఉండటం వల్లే ఇలా జరిగిందన్నారు. కేఎల్ఐ నుంచి సబ్‌మర్సిబుల్ పంపులు తెప్పించామని, రెండు రోజుల్లో నీటిని ఖాళీ చేస్తామని తెలిపారు. ప్రతి గంటకు కేవలం ఒక్కఇంచు మాత్రమే నీరు పెరుగుతుందని, వాటి వల్ల మోటార్లకు ఎలాంటి ఇబ్బందిలేదని వెల్లడించారు. రెండు రోజుల్లో నీటిని పూర్తిగా తొలగించి మోటార్లను సిద్ధం చేస్తామన్నారు.

పరిశీలించిన కలెక్టర్

విషయం తెలియడంతో కలెక్టర్ రజత్‌కుమార్‌సైనీ నెట్టెంపాడు ఫేజ్–1ను పరిశీలించారు. అధికారులతో మాట్లాడి కారణాలు తెలుసుకున్నారు. ప్రధాన మోటార్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గద్వాల మండల ఎంపీపీ సుభాన్, ధరూర్ మండలం వైస్‌ఎంపీపీ వెంకట్రామిరెడ్డి, రైతులు నెట్టెంపాడు ఫేజ్–1 లిఫ్ట్ వద్దకు వచ్చి అధికారులతో మాట్లాడారు. వరదలు వచ్చే నాటికి లిఫ్ట్‌లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రాజెక్టులకు అడ్డుపడుతున్నదెవరు ?

- సీఎం కేసీఆర్ స్పష్టత ఇవ్వాలి
- బీజేపీ జాతీయ నేత నాగం జనార్దన్‌రెడ్డి


జడ్చర్ల టౌన్ : ఉదండాపూర్ సమీపంలో రిజర్వాయర్ మ్యాప్‌ను పరిశీలిస్తున్న నాగం, తదితరులు

భూత్పూర్/జడ్చర్ల టౌన్: పాలమూరులో ప్రాజెక్టులను అడ్డుకుంటున్నట్లు తనపై ఆరోపణలు చేస్తున్న సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు.. ఎక్కడ తాను అడ్డుపడ్డానో స్పష్టత ఇవ్వాలని బీజేపీ సీనియర్ నాయకుడు నాగం జనార్దన్‌రెడ్డి డిమాండ్ చేశారు. తాను కోర్టును ఆశ్రయిస్తే ఎక్కడ స్టే వచ్చిందో చెప్పాలన్నారు. భూత్పూర్ మండలంలోని కర్వెనలో జరుగుతున్న ప్రాజెక్టు, జడ్చర్ల మండలంలో ఉదండాపూర్ రిజర్వాయర్ పనులను సోమవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. మల్లన్నసాగర్, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్వాసితులకు ఎకరాలకు రూ.6నుంచి రూ.12లక్షల పరిహారం ఇస్తూ పాలమూరులో మాత్రం తక్కువ చెల్లిస్తుండడం సరికాదన్నారు. పాలమూరు రైతులకు అన్యాయం చేస్తూ, వారు మళ్లీ వలస వెళ్లేలా చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగురావు నామోజీ, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు పద్మజారెడ్డి, నాయకులు రతంగ్‌పాండు రెడ్డి, ఎగ్గని, రవీందర్‌రెడ్డి, మద్దూర్ కరుణాకర్ రెడ్డి, సత్తూర్ సత్తయ్య, హరినాథ్, అనుప నర్సింహులు, నరేందర్,

బీజేపీతో పొత్తు ఉండదు..

మహబూబ్‌నగర్ ఎంపీ జితేందర్‌రెడ్డి

- 112 అసెంబ్లీ, 16 ఎంపీ స్థానాల్లో టీఆర్ఎస్ పోటీ
- ఏడు అసెంబ్లీ, ఒక పార్లమెంట్ స్థానం ఎంఐఎంకు..


మాట్లాడుతున్న జితేందర్‌రెడ్డి, పక్కన జిల్లా అధ్యక్షుడు శివకుమార్

సాక్షి ప్రతినిధి, మహబూబ్‌నగర్: రాష్ట్రంలో ఏ ఎన్నికల్లో కూడా బీజేపీతో తమకు పొత్తు ఉండదని టీఆర్ఎస్ పార్లమెంటరీ పక్షనేత, మహబూబ్‌నగర్ ఎంపీ జితేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్‌లోని తన స్వగృహంలో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో 112అసెంబ్లీ, 16 పార్లమెంట్ స్థానాల్లో టీఆర్ఎస్ పోటీ చేస్తుందని అన్నారు. మిగతా ఏడు అసెంబ్లీ, ఒక పార్లమెంట్ స్థానం ఎంఐఎంకు కేటాయించనున్నట్లు తెలిపారు. గంగ, యమున తహజీబ్ మాదిరిగా ఎంఐఎంతో మాత్రమే తమపార్టీ పొత్తు ఉంటుందని చెప్పారు. కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఉన్నందున రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా అంశాల వారిగానే తమ పొత్తు ఉంటోందని అన్నారు. ఇక.. టీఆర్ఎస్ నుంచి బీజేపీలోకి ఏ ఒక్క నాయకుడు కూడా చేరబోరన్నారు. కేవలం మీడియాను అడ్డుపెట్టుకుని బీజేపీ మైండ్‌గేమ్ ఆడుతోందన్నారు. అదే విధంగా పాలమూరు జిల్లాలో అఖిలపక్షం పేరిట అన్నిపార్టీలు కలిసి చేసిన ధర్నాలో అర్థంలేదని ఎద్దేవా చేశారు. పనిలేని వారంతా కలిసి ప్రజల్లో లేనిపోని అపోహలు కల్పిస్తున్నారని మండిపడ్డారు. పాలమూరు–రంగారెడ్డి నుంచి డిండికి 0.5టీఎంసీ నీటి తరలింపు వల్ల పాలమూరు ఆయకట్టుకు ఎలాంటి నష్టం ఉండదని అన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో 7.5లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చి తీరుతామన్నారు. అభివృద్ధి సూచీలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని తెలిపారు. కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ ప్రకటించిన ర్యాంకింగ్‌లో 20.7శాతంలో మొదటి స్థానంలో నిలిచినట్లు వివరించారు. రెండో స్థానంలో నిలిచిన ఛత్తీస్‌గఢ్ కేవలం 10.6శాతం వృద్ధి రేటు మాత్రమే నమోదు చేసిందన్నారు.

అన్యాయాన్ని చక్కదిద్దుతున్నాం

60ఏళ్లుగా జిల్లాకు జరిగిన అన్యాయాన్ని టీఆర్ఎస్ ప్రభుత్వం చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నదని అన్నారు. సమైక్య పాలకుల హయాంలో ఉమ్మడి పాలమూరులో లక్ష ఎకరాల ఆయకట్టుకు మాత్రమే నీరిచ్చారని చెప్పారు. తమ ప్రభుత్వం కేవలం మూడున్నర ఏళ్లకాలంలోనే పాలమూరు ఆయకట్టును 4.5లక్షల ఎకరాలకు తీసుకెళ్లామన్నారు. పాలమూరు– రంగారెడ్డి ప్రాజెక్టు నిర్దేశిత కాలంలో పూర్తి చేసి 7.5లక్షల ఎకరాలకు నీళ్లందిస్తామన్నారు. బీజేపీ నేత నాగం జనార్దన్‌రెడ్డిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రాజెక్టుల టెండర్లలో అవకతవకలు జరిగితే తన వద్ద ఉన్న ఆధారాలతో న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చన్నారు. కానీ రైతుల పేర్లు చెప్పుకుంటూ కోర్టుల్లో కేసులు వేస్తూ ప్రాజెక్టు పనులకు అడ్డు తగులుతున్నారని విమర్శించారు.

75 సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నాం..

దేశ చరిత్రలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో 75సంక్షేమ పథకాలను సీఎం అమలుచేస్తున్నారని పేర్కొన్నారు. సంక్షోభం నుంచి వ్యవసాయరంగాన్ని గట్టెక్కించడం కోసం ప్రాజెక్టుల నిర్మాణం, పెట్టుబడి, ధాన్యానికి మద్దతు ధర అనే మూడు అంశాలతో ముందుకెళ్తున్నామన్నారు. వచ్చేసీజన్ నుంచి రైతన్నకు ప్రభుత్వమే పెట్టుబడి ఇస్తుందన్నారు. అందుకోసమే భూసమగ్ర సర్వే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సెప్టెంబర్ 15నుంచి ప్రారంభమయ్యే ఈ సర్వే కోసం జిల్లాకు చెందిన మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలందరూ ఒక్కొక్కరూ 3 గ్రామాలను తీసుకొని పర్యవేక్షించనున్నారని తెలిపారు. దీనిద్వారా బినామీ ఆస్తులన్నీ బయటపడతాయన్నారు.

ఎంఆర్ టీకాపై అపోహలు వీడాలి

పాలమూరు: కొందరు ఎంఆర్ టీకాపై ఏ మాత్రం అవగాహన లేకుండా సృష్టిస్తున్న అపోహలను ఎవరు కూడా నమ్మొద్దని డీవైఓ డాక్టర్ రజిని కోరారు. మహబూబ్‌నగర్‌లోని లిటిల్ స్కాలర్స్ హైస్కూల్‌లో విద్యార్థులకు సోమవారం టీకాలు వేసిన ఆమె మాట్లాడుతూ 9నెలల నుంచి 15ఏళ్ల లోపు ఉన్న బాలబాలికలకు తప్పనిసరిగా ఎంఆర్ టీకా వేయించాలన్నారు. తద్వారా భవిష్యత్‌లో ఎలాంటి వ్యాధులు దరిచేరవని స్పష్టం చేశారు. టీకాల విషయంలో పిల్లల తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళన చెందొద్దని, సెప్టెంబర్ 25లోగా టీకాలు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ బాధ్యులు నటరాజ్, డాక్టర్ రఫీక్, నాగరాజు, జలజం సత్యనారాయణ పాల్గొన్నారు.

రైతుల పడిగాపులు


లారీ వద్ద క్యూ కట్టిన రైతులు

బాలానగర్(జడ్చర్ల): ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న వరుణుడు జిల్లాపై కరుణ చూపిస్తున్నాడు. దీంతో పంటలు సాగు చేస్తున్న రైతులు ఎరువుల కోసం బారులు తీరారు. స్థానిక సింగిల్ విండో కార్యాలయానికి ఎరువుల లారీ రావడంతో సోమవారం ఉదయం పెద్దసంఖ్యలో రైతులు ఇలా బారులు తీరిన కనిపించారు. దీంతో మండల వ్యవసాయ అధికారి ప్రశాంత్‌రెడ్డి ఆధ్వర్యాన ఎరువులు పంపిణీ చేయడంతో పాటు మరో నాలుగు లోడ్ల స్టాక్ కోసం జిల్లా అధికారులకు నివేదించారు. సహకార సంఘం చైర్మన్ జగన్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫైళ్లు పెండింగ్‌లో ఉంచొద్దు..

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): అటవీ శాఖకు సంబంధించి ఫైళ్లను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అటవీ శాఖ అడిషనల్ పీసీసీఎఫ్ శోభ జిల్లా అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నుంచి సోమవారం ఆమె వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా శోభ మాట్లాడుతూ ఆర్‌అండ్‌బీ రోడ్లకు అటవీ భూములేమైనా అడ్డు వస్తున్నాయా అని ఆరా తీశారు. రోడ్ల నిర్మాణానికి సంబంధించి ఫైళ్లు పెండింగ్‌లో ఉంటే వెంటనే పరిష్కరించాలన్నారు. అలాగే, ప్రాజెక్టులు, మిషన్ భగీరథ విషయాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలన్నారున. వీసీలో డీఎఫ్ఓ గంగారెడ్డి, ఆర్‌అండ్‌బీ ఈఈ పుల్లాదాస్ పాల్గొన్నారు.

పూటకో మాటతో చిచ్చు

కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి

- ఉమ్మడి పాలమూరుకు అన్యాయం చేస్తే సహించం
- నల్లగొండకు నీటిని తీసుకెళ్లే యత్నం మానుకోవాలి
- ఉమ్మడి జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నాలు

నిరంకుశ పాలన సాగిస్తున్న సీఎం కేసీఆర్



ధర్నాలో మాట్లాడుతున్న డీకే అరుణ

మహబూబ్‌నగర్(భగీరథకాలనీ): రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులపై పూటకోమాట మాట్లాడుతూ జిల్లాలు, ప్రాంతాల మధ్య చిచ్చు రేపుతోందని, రాజకీయంగా పబ్బం గడుపుకోవడానికే ఇలాంటి మతిలేని చేష్టలకు దిగుతుందని కేంద్ర మాజీమంత్రి, కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత ఎస్.జైపాల్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు జిల్లాల మధ్య వివక్ష చూపుతున్నారని అన్నారు. సోమవారం నీళ్ల కోసం, నిర్వాసితుల కోసం అనే నినాదంతో విపక్ష పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నాలు నిర్వహించారు. మహబూబ్‌నగర్‌లోని ధర్నాచౌక్‌లో నిర్వహించిన ధర్నాలో జైపాల్‌రెడ్డి మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడే నిర్మాణాత్మకమైన పనులు చేయడంలో విఫలమైందని అన్నారు. ప్రజలను మభ్య పెట్టేందుకు సాధ్యంకాని హామీలు గుప్పించారని, వాటిని అమలుచేయడం లేదని చెప్పారు. చివరి దశ నిర్మాణంలో ఉన్న కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా ప్రాజెక్టులకు కేవలం రూ.వెయ్యి కోట్లను కేటాయించి పూర్తిచేస్తే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 2లక్షల ఎకరాలకు సాగునీరందించే అవకాశం ఉందన్నారు. కానీ ప్రభుత్వం మాత్రం ఈ ప్రాజెక్ట్‌లకు నిధులు ఇవ్వకుండా జిల్లాపై వివక్ష చూపుతోందన్నారు. కమీషన్లు దండుకోవడానికే కొత్త ప్రాజెక్ట్‌లను తెరపైకి తెస్తున్నారని విమర్శించారు. డిండి ద్వారా నల్లగొండ జిల్లాకు నీటిని తరలించడాన్ని వ్యతిరేకిస్తూ జిల్లాకు చెందిన అధికార పార్టీ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు మాకుమ్మడిగా లేఖ రాస్తే సీఎం స్పందించడం లేదని చెప్పారు. అయినా జిల్లా అధికార పార్టీ ప్రజాప్రతినిధులు సిగ్గు లేకుండా పదవులపై కొనసాగుతున్నారని అన్నారు. ప్రాజెక్ట్‌ల నిర్మాణాలు, నీటి వాటా కేటాయింపుల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు అన్యాయం చేస్తే ఊరుకోబోమన్నారు. డీసీసీ అధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్, టీడీపీ మహబూబ్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎన్‌పీ వెంకటేష్, పాలమూరు అధ్యయన వేదిక అధ్యక్షుడు రాఘవాచారి, వామన్‌కుమార్, కౌన్సిలర్ కట్ట రవికిషన్‌రెడ్డి, ఖాజాపాష, బ్రహ్మయ్య, రాజేశ్వర్‌రెడ్డి, బెనహర్ పాల్గొన్నారు. అనంతరం అఖిల పక్షం ఆధ్వర్యంలో కలెక్టరేట్‌కు చేరుకుని కలెక్టర్‌కు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు.

మంత్రులకు, ఎమ్మెల్యేలకు సిగ్గుండాలి

సాగునీటి కేటాయింపుల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు అన్యాయం చేసేలా సీఎం కేసీఆర్ ప్రయత్నాలు సాగిస్తుంటే, ఈ చర్యను ఖండించాల్సిన పాలమూరు మంత్రులు, ఎమ్మెల్యేలు సిగ్గులేకుండా సీఎం నిర్ణయానికి మద్దతు పలికారు. ఉమ్మడి పాలమూరు జిల్లాకు అన్యాయం జరిగేలా డిండి ప్రాజెక్ట్ ద్వారా నల్లగొండ జిల్లాకు నీటిని తరలించడానికి సీఎం ప్రయత్నిస్తున్నారు. ఈ చర్యను మానుకోపోతే ఉద్యమిస్తాం. పాలమూరు జిల్లా పూర్తిగా సస్యశ్యామలంగా మారిన తరువాతే ఇతర జిల్లాలకు నీటిని తరలించాలి.

– గద్వాల ఎమ్మెల్యే డీకే అరుణ

పాలమూరుకు నష్టం చేయొద్దు



డిండి ద్వారా నల్లగొండకు నీటిని తరలిస్తే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పూర్తిగా నష్టపోతుంది. ఇప్పటికే కరువు కోరల్లో చిక్కుకుంది. ఇక్కడి ప్రజలకు నష్టం కలిగే విషయాలపై, ప్రభుత్వ నిర్ణయంపై అభిప్రాయాలు వ్యక్తం చేసిన ప్రజాసంఘాల నాయకులపై ప్రభుత్వం మౌఖిక దాడులకు దిగడం సరికాదు. డిండి ఎత్తును పెంచడంతో పాలమూరు జిల్లాలో 10వేల ఎకరాలు నీట మునుగుతాయి. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని శ్రీశైలం బ్యాక్‌వాటర్ వద్ద నుంచి కాకుండా జూరాల, శ్రీశైలం బ్యాక్‌వాటర్ మధ్యన నిర్మిస్తే మరింత ఉపయోగకరంగా ఉంటుంది.

– ప్రొఫెసర్ హరగోపాల్

మలిదశ ఉద్యమానికి సిద్ధం



టీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తే రాష్ట్రం బాగుపడుతుందని ఆశించిన ప్రజల ఆశలు ఆవిరయ్యాయి. జిల్లా ప్రజలను మరింత కుంగదీసేలా ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతోంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు అన్యాయం చేసేలా ప్రభుత్వం నల్లగొండకు నీటిని తరలించడం తగదు. సీఎం కేసీఆర్ పాలమూరు జిల్లాపై వివక్ష చూపుతున్నారు. ప్రజాసంక్షేమాన్ని గాలికి వదిలేసేలా ప్రభుత్వం పనిచేస్తోంది .

– యెన్నం శ్రీనివాస్‌రెడ్డి,
తెలంగాణ ఇంటిపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు

జిల్లాకో నష్టపరిహారమా..

జడ్చర్ల : ప్రాజెక్టుల కింద భూములు కోల్పోయిన రైతులకు తెలంగాణ ప్రభుత్వం ఒక్కో జిల్లాలో ఒక్కోరకంగా పరిహారం చెల్లించడం ఏమిటని జడ్చర్ల తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన ధర్నాలో జైపాల్‌రెడ్డి ప్రశ్నించారు. మల్లన్నసాగర్ ప్రాజెక్ట్‌కు సేకరించిన భూములకు రూ.15నుంచి రూ.20లక్షలు నష్టపరిహారం ఇచ్చి, గజ్వేల్‌లో, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాలో ఒక్కోరకంగా ఇవ్వడం న్యాయమేనా అని ప్రశ్నించారు. మాజీ ఎంపీ మల్లు రవి, ప్రొఫెసర్ హరగోపాల్, వల్లూరు సర్పంచ్ విజయలక్ష్మి, ప్రసంగించారు.

జిల్లాకు అన్యాయం చేస్తే ఊరుకోం..



ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజలకు అన్యాయం జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోంది. ఇక్కడి ప్రజలకు అన్యాయం చేయాలని చూస్తే ఊరుకోబోం. నల్లగొండకు నీటిని తరలించాలని చూస్తే పెద్దఎత్తున ఉద్యమిస్తాం. రాష్ట్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడటం తగదు. జిల్లా ప్రజల ప్రయోజనాల తర్వాతే ఏదైనా అనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలి.

– మరియమ్మ, **వైఎస్‌ఆర్ సీపీ జిల్లా అధ్యక్షురాలు**

హరిత లక్ష్యాన్ని అధిగమిద్దాం



మొక్క నాటి నీళ్లుపోస్తున్న మంత్రి జూపల్లి

చిన్నంబావి(వనపర్తి): హరితహారం లక్ష్యాన్ని అధిగమించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఉపాధి సిబ్బంది, అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన మండలంలోని వెలగొండ, దగడపల్లి, పెద్దదగడ, లక్ష్మిపల్లిలో మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని చెప్పారు. అందరి సహకారంతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని, ముందుచూపుతో ముఖ్యమంత్రి చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలు, ప్రజాప్రతినిధులను కోరారు. నాటిన మొక్కలు ఎండిపోతే గ్రామఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధి సిబ్బందిపై వేటు తప్పదని హెచ్చరించారు. మరుగుదొడ్ల నిర్మాణానికి ఇంకుడుగుంతలు తవ్వుకున్నట్లైతే వెంటనే ప్రభుత్వం మరుగుదొడ్లను నిర్మిస్తుందని చెప్పారు. మొదటి విడతగా మండల పరిధిలోని చెల్లెపాడు, చిన్నమారు, వెల్టురు గ్రామంలో వందశాతం మరుగుదొడ్ల నిర్మాణానికి కృషి చేస్తున్నామన్నారు. డీఆర్‌డీఓ గణేష్ ఎంపీడీఓ అఫ్జలుద్దీన్, తహసీల్దార్ నదీమ్, ఎస్‌ఐ కె.తిరుపాజి, మార్కెట్‌కమిటీ చైర్మన్ రామచంద్రారెడ్డి, ఎంపీపీ లావణ్యప్రసాద్, మాజీ జెడ్పీటీసీ కృష్ణప్రసాద్‌యాదవ్, గ్రామసర్పంచ్‌లు నాగారాజు, ఖాదర్‌యాదవ్, బీచుపల్లియాదవ్, ప్రభావతమ్మ, ప్రమీలమ్మ, తేజారెడ్డి, ఏపీఎం వెంకటేష్ పాల్గొన్నారు.

రబీకి ముందుగానే నీళ్లిస్తాం

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి
- ఎంజే–3 కేఎల్‌ఐ కాల్వ పనులను పరిశీలన
- పనులు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం



జయన్న తిర్మలాపూర్ శివారులో ఎంజే-3 కేఎల్‌ఐ కాల్వ పనులను పరిశీలిస్తున్న నిరంజన్‌రెడ్డి

గోపాల్‌పేట : కల్వకుర్తి ఎత్తిపోతల పథకం(కేఎల్‌ఐ) నుంచి కాల్వల ద్వారా ఖరీఫ్‌కు సాగునీరు రావడం కొంతవరకు ఆలస్యమైన రబీ సీజనుకు మాత్రం ముందుగానే నీళ్లు వస్తాయని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి రైతులకు భరోసా ఇచ్చారు. మండలంలోని మున్ననూరు, జయన్న తిర్మలాపూర్ గ్రామాలను సోమవారం ఉదయం నిరంజన్‌రెడ్డి సందర్శించారు. రెండు గ్రామాల రైతులతో కలిసి జయన్న తిర్మలాపూర్ శివారులో జరుగుతున్న ఎంజే–3 కేఎల్‌ఐ కాల్వ పనులను పరిశీలించారు. యంత్రాలను పెంచి కాల్వ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. డిస్ట్రిబ్యూటరీ–8లో జరుగుతున్న ఎంజే–3 కాల్వ పనుల పురోగతిని ఎస్‌ఈ భద్రయ్య, డీఈలు లోకీలాల్, సత్యనారాయణగౌడ్‌తో నిరంజన్‌రెడ్డి ఫోన్‌లో మాట్లాడారు. ఎంజే–3 కాల్వ పూర్తిచేస్తే జయన్న తిర్మలాపూర్, మున్ననూరు, అప్పాయపల్లి, శ్రీనివాసపురం మీదుగా పెద్దగూడెం ఖాన్ చెరువు వరకు సాగునీరు తీసుకెళ్లవచ్చన్నారు. కాల్వ పనులు నాణ్యవంతంగా జరిగేలా ఇంజనీర్లు పర్యవేక్షిస్తూ ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. అంతకుముందు మున్ననూరులో హర్షకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.50వేల చెక్కును నిరంజన్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో నాయకులు, రైతులు తిరుపతయ్యయాదవ్, నీలారెడ్డి, శ్రీనువాసులు, రాములుయాదవ్, శేకర్‌యాదవ్, కృష్ణారావు, రామకృష్ణ, వెంకట్‌రెడ్డి, నాగశేషయ్య, గోపాల్, జయరాముడు, బాలయ్య, మహేష్, వెంకటయ్య, కృష్ణయ్య, ఎర్రయ్య, దేవయ్య, పర్వతాలు, చంద్రయ్య, నరసింహ, బీసయ్య ఉన్నారు.

‘హామీలు విస్మరించిన ప్రభుత్వాన్ని సాగనంపాలి’

మాగనూర్: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చని ప్రభుత్వాన్ని ప్రజలు సాగనంపాలని మహాసంపర్క్ అభియాన్ రాష్ట్ర అధ్యక్షుడు కొండయ్య అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీజేపీ నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. డబుల్‌బెడ్ రూం ఇళ్లు, దళితులకు భూ పంపిణీ, కేజీ టు పీజీ, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వంటివి ఏవీ నెరవేర్చలేదన్నారు. నియోజకవర్గంలో సంగెంబండ ప్రాజెక్టును సత్వరమే పూర్తిచేసి రైతుల పొలాలకు సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మండలంలోని పెద్దవాగుతీరంలో వర్షాలు లేక బోరుబావులు ఎండిపోయాయని, తక్షణమే డ్యాంలోని నీరు కొంత వాగులోకి విడుదల చేస్తే బోర్లు రిచార్జ్ అవుతాయని అన్నారు. అనంతరం డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ వెంకటేశ్వరగుప్తకు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కుర్వ హన్మంతు, కర్నెస్వామి, మండల పార్టీ అధ్యక్షుడు జయానంద్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గసభ్యులు విద్యాసాగర్, జిల్లా ఉపాధ్యక్షుడు సోమశేఖర్‌గౌడ్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్‌సాగర్, మండల నాయకులు క్రిష్ణయ్య, అశోక్‌గౌడ్, నారాయణ, మారెప్ప, కనకరాజు, శ్రీనివాసులు, తిమ్మప్ప పాల్గొన్నారు.

కృష్ణానదిలో స్వల్పంగా నీటి ప్రవాహం

ఇటిక్యాల(అలంపూర్): బీచుపల్లి వద్ద కృష్ణానదిలో నీటి ప్రవాహం స్వల్పంగా ఉంది. సోమవారం సాయంత్రం మహబూబ్‌నగర్ డీఎస్పీ భాస్కర్, గద్వాల డీఎస్పీ బాలకోటి, అలంపూర్ సీఐ సురేష్, మహబూబ్‌నగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఈ ప్రవాహాన్ని పరిశీలించారు. నదిలో నీళ్లు పెద్దగా లేకపోవడం వల్ల భారీ విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి ఉందని చెప్పారు. వినాయక నిమజ్జనం ఉండటంతో కృష్ణానది చెంతన ఇప్పటికే భారీ క్రేన్లు ఏర్పాటుచేశారు.

సాక్షి
నాగర్‌కర్నూల్
మంగళవారం । ఆగస్టు । 29 । 2017
మన నాగర్‌కర్నూల్



వెండితెర



నాగర్‌కర్నూల్‌లో
రవి: జయ జానకి నాయక
రమణ: అర్జున్‌రెడ్డి
రామకృష్ణ: వివేకం

లంబోదరుడికి ఎస్పీ పూజలు

నాగర్‌కర్నూల్ క్రైం: పట్టణంలో స్థానిక పోలీసు స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన సురక్ష గణపతి పూజలో సోమవారం ఎస్పీ కల్మేశ్వర్ సింగెనవార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జిల్లా కేంద్రంలో ప్రతిష్ఠించిన గణపతి మండపాలను పరిశీలించి ఉత్సవ కమిటీ నిర్వాహకులను నిమజ్జన వివరాలను అడిగితెలుసుకున్నారు. పట్టణంలోని ఓ వినాయక మండపం నిర్వాహకులు నిమజ్జనానికి డీజే పెడుతున్నారనే సమాచారంతో పోలీసులు శివ, రాములను అదుపులోకి తీసుకొని తహసీల్దార్ ఎదుట హాజరుపర్చినట్లు ఎస్సై వెంకట్‌రెడ్డి తెలిపారు.



కొనసాగుతున్న వినాయక పూజలు



కందనూలులో అన్నదానం చేస్తున్న సభ్యులు



గౌరారంలో పూజలు నిర్వహిస్తున్న నిర్వాహకులు



తిమ్మాజిపేట: బోయగేరిలో పూజలు

కందనూలు: జిల్లా కేంద్రంలోని వివిధ మండపాలలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాల వద్ద భక్తులు పెద్దసంఖ్యలో హాజరై పూజలు నిర్వహిస్తున్నారు. సంతబజార్‌లోని సెలక్షన్ సిండికేట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా గణపతికి ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ చేశారు. వివేకానంద యువక బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి గణపతికి అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. ఫ్రెండ్స్ యూత్, హౌసింగ్ బోర్డు, ఎర్రగడ్డ, బీఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద యువక బృందాల ఆధ్వర్యంలో భజనలు, పూజలు నిర్వహించారు.

తెలకపల్లి: మండలంలోని అన్ని గ్రామాలలో ప్రత్యేక మండపాల్లో కొలువైన గణనాథులు ఘనంగా పూజలందుకుంటున్నారు. మండల కేంద్రంలో శ్రీకాంతేశ్వర, గౌరారంలో నాగభూషనయ్య వినాయక విగ్రహాల వద్ద పూజలు నిర్వహించారు. ఉండ్రాళ్లతో నైవేద్యం సమర్పించారు. భక్తబృందం, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట: మండలంలో వాడవాడలా కొలువుదీరిన గణనాథుడు పూజలందుకుంటున్నాడు. సోమవారానికి నాలుగో రోజు కావడంతో భక్తులు పూజలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. మండల వ్యాప్తంగా 150విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు చేస్తున్నారు. తమ కోర్కెలను తీర్చాలని గణనాథులను వేడుకుంటున్నారు. బుధవారం తిమ్మాజిపేటలో వినాయక నిమజ్జనం సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

హైకోర్టు తీర్పును అమలుచేయాలి

నాగర్‌కర్నూల్ క్రైం: ఏజెన్సీ ధ్రువీకరణ పత్రాలు ఇచ్చేందుకు హైకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని సోమవారం గిరిజన సంఘం ఆధ్వర్యంలో జేసీ సురేందర్‌కరణ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శంకర్‌నాయక్ మాట్లాడుదారు. ఇప్పటికైనా గిరిజనుల పట్ల అందరూ సహృదయంతో మెలగాలని కోరారు.

రిజర్వాయర్లు నిర్మించాలని వినతి

నాగర్‌కర్నూల్ క్రైం: కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగంగా అచ్చంపేట, కల్వకుర్తి ప్రాంతాల్లో నూతనంగా రిజర్వాయర్లను నిర్మించాలని కోరుతూ సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జేసీ సురేందర్ కరణ్‌కు వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో జిల్లా నాయకురాలు కె.గీత, కె.నవీన్, సత్యనారాయణ, నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

అర్బన్ రెసిడెన్షియల్‌లో బాలురకు ప్రవేశాలు

నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్: ప్రస్తుతం విద్యాసంవత్సరంలో నూతనంగా ఏర్పాటు చేసిన అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో అర్హులైన బాలురకు ప్రవేశాలు కల్పిస్తున్నట్లు ఎంఈఓ జయశ్రీ సోమవారం ప్రకటనలో తెలిపారు. మధ్యలో చదువును మానేసినవారు, కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా పాఠశాలలకు వెళ్లలేని వారు, అనాథలకు 6,7,8, తరగతుల్లో ప్రవేశాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

వర్క్‌షాప్‌ను సందర్శించిన డీఈఓ

నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్: ఒకటి నుంచి 9వ తరగతి వరకు అక్టోబర్ 9 నుంచి జరిగే ఎస్ఏ–1 పరీక్షలకు నిష్ణాతులైన 32మంది పాఠ్యాంశాల ఉపాధ్యాయులతో జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో తయారు చేస్తున్న ప్రశ్నపత్రాల వర్క్‌షాప్‌ను డీఈఓ జనార్దన్‌రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన తయారు చేస్తున్న ప్రశ్న పత్రాలను పరిశీలించారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

తాడూరు: మండల పరిధిలోని ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని సోమవారం ప్రత్యేకాధికారి సాయిసుమన్, తహసీల్దార్ టి.చంద్రశేఖర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వివిధ రకాల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు రిజిష్టర్లను పరిశీలించి గైర్హాజరైన విద్యార్థుల గురించి ఆరాతీశారు. ఒకేరోజు ఇంత మంది ఎందుకు గైర్హాజరయ్యారని జీహెచ్ఎం పర్వత్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు దగ్గరుండి భోజనం అందించారు.

నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన సీఐ



పరిశీలిస్తున్న సీఐ, నగర పంచాయతీ కమిషనర్

నాగర్‌కర్నూల్ క్రైం: గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని నాగనూల్ చెరువులో నిమజ్జనం చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్‌రెడ్డి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాగర్‌కర్నూల్ కేసరిసముద్రం చెరువులో నీరు లేకపోవడం వల్ల పట్టణ సమీపంలోని నాగనూల్ చెరువులో గణేష్ నిమజ్జనం చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు నిమజ్జన కార్యక్రమ తేదీలను స్థానిక పోలీస్‌స్టేషన్‌లో నమోదు చేసుకోవాలని కోరారు. 30 నుంచి నిమజ్జనం చేయటానికి నాగనూల్ చెరువు గట్టు దగ్గర క్రేన్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎస్సై వెంకట్‌రెడ్డి, కమిషనర్ జయంత్‌కుమార్, ఎలక్ట్రిసిటీ ఏఈ మేఘనాథ్, ఉత్సవ కమిటీ చైర్మన్ రాంచందర్, వీహెచ్‌పీ అధ్యక్షులు నారాయణరెడ్డి తదితరులున్నారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి

తెలకపల్లి: సీపీఎస్ విధానాన్ని రద్దు చేస్తూ పాత పింఛన్ విధానం పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయులు, ఉద్యోగులు విడివిడిగా ఎంఈఓ, ఎంపీడీఓలకు వినతిపత్రాలు అందజేశారు. సెప్టెంబర్ ఒకటిన సామూహిక సెలవును కోరుతూ డ్రాయింగ్ ఆఫీసర్లకు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయం సిబ్బంది, గ్రామ పంచాయతీ అటెండర్ జాఫర్, నాగరాజు తదితరులు ఎంపీడీఓకు వినతిపత్రం ఇచ్చారు. తెలకపల్లి ఎంఈఓ కార్యాలయం వద్ద ఉపాధ్యాయులు ఎంఈఓ రాజశేఖర్‌రావుకు సెప్టెంబర్ ఒకటిన సామూహిక సెలవు కావాలని డిమాండ్ చేస్తూ సీపీఎస్ మండల అధ్యక్షుడు డి.ఆంజయ్యకుమార్, కార్యదర్శి ఆంజనేయులు, జిల్లా కోశాధికారి శ్రీనివాసులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నేతలు వినతిపత్రం ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టబోయే సామూహిక సెలవును ఇవ్వాలని డిమాండ్ చేశారు.

టీడీపీ నాయకుల సంబరాలు

తెలకపల్లి: మండల కేంద్రంలో టీడీపీ మండల అధ్యక్షుడు వి.ఆంజనేయులు ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. నంద్యాల ఉపఎన్నికలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి ఘన విజయం సాధించడంపై తెలకపల్లి నెహ్రూ చౌరస్తాలో సోమవారం టీడీపీ నాయకులు బాణాసంచా పేల్చి విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. వచ్చేఎన్నికల్లో టీడీపీ సత్తా చాటుతుందని, టీడీపీ హయాంలోనే రాష్ట్ర ప్రజలకు సేవలందాయన్నారు. కార్యక్రమంలో ఆంజనేయులు, శివ, శేఖర్ పాల్గొన్నారు.

ప్రజావాణికి రెండు దరఖాస్తులు

తిమ్మాజిపేట: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి రెండు దరఖాస్తులు వచ్చాయి. అమ్మపల్లి సర్పంచ్ ప్రవీణ్‌కుమార్ గ్రామానికి ఆనుకుని ఉన్న గుట్టకు క్రషర్ మిషన్ వల్ల ఇళ్లు పగుళ్ల వస్తున్నాయని పేర్కొన్నారు. వెంటనే ఆ మిషన్ పర్మిషన్ రద్దు చేయాలన్నారు. తహసీల్దార్ సుదర్శన్‌రెడ్డి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రాజెక్టుల బాటకు తరలిన కార్యకర్తలు

తాడూరు: బీజేపీ సీనియర్ నేత నాగం జనార్దన్‌రెడ్డి సోమవారం తలపెట్టిన ప్రాజెక్టుల బాట కార్యక్రమానికి మండల బీజేపీ నాయకులు తరలివెళ్లారు. బీజేపీ మండల అధ్యక్షుడు టి.బాలకృష్ణ, బాలగౌడ్,లక్ష్మయ్య, మల్లేష్, వెంకటేష్, కేశవులు వెళ్లారు.

Zone Guide

నేడు జానపద కళాకారులకు సన్మానం

కందనూలు: ప్రపంచ జానపద కళాకారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జానపద కళలకు అంకితభావంతో పని చేస్తున్న జానపద కళాకారులకు కందనూలు కళా సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని నేషనల్ హైస్కూల్‌లో సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి మురళీధర్‌రావు సోమవారం తెలిపారు.

డయల్ యువర్ డీఎంకు స్పందన

కందనూలు: డయల్ యువర్ డీఎం కార్యక్రమానికి సోమవారం నాలుగు ఫిర్యాదులు వచ్చినట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ రాజీవ్ ప్రేమ్‌కుమార్ తెలిపారు. ప్రయాణికులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు హైదరాబాద్‌కు నాన్‌స్టాప్ బస్సులను నడిపేందుకు కృషిచేస్తామని, జిల్లా కేంద్రం నుంచి భద్రాచలానికి కూడా నడిపే ఆలోచనలో ఉన్నామన్నారు.

సామూహిక సెలవుకు సెర్ప్ మద్దతు

నాగర్‌కర్నూల్‌రూరల్: తెలంగాణ ఎంప్లాయీస్ జేఏసీ ఆధ్వర్యంలో సీపీఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న ఉద్యమానికి తెలంగాణ ఐకేపీ, సెర్ప్ ఉద్యోగుల సంఘం తరుపున మద్దతు ప్రకటిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు బెస్త నిరంజన్ సోమవారం తెలిపారు.

సామాజిక తెలంగాణకు ఉద్యమిద్దాం

నాగర్‌కర్నూల్‌రూరల్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్‌చార్జీల పెంపునకు నిరసనగా చేపట్టిన బషీరాబాగ్ నిరసన కార్యక్రమంలో చంద్రబాబు ప్రభుత్వం నిరంకుశంగా కాల్పులు జరిపిన గుర్తుగా ఆ అమరవీరుల స్ఫూర్తితో సామాజిక తెలంగాణ కోసం ఉద్యమించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వి.పర్వతాలు అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీపీఎం జిల్లా నాయకులు గీత, శ్రీనివాస్, శంకర్, నవీన్, నరేందర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

క్రీడామైదానం పరిశీలన

నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్: జెడ్పీహెచ్ఎస్ మైదానంలో మంగళవారం నిర్వహించే పైకా పోటీలను పకడ్బందీగా నిర్వహించాలని డీఈఓ జనార్దన్‌రావు అన్నారు. సోమవారం ఆయన మైదానం ప్రాంగణాన్ని పరిశీలించి మాట్లాడారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని డీఈఓ పేర్కొన్నారు.

డిప్యూటీ డీఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీ

కందనూలు: స్థానిక ఏరియా ఆస్పత్రిని సోమవారం డిప్యూటీ డీఎంహెచ్ఓ వెంకటదాసు ఆకస్మికంగా సందర్శించి ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్న సిబ్బందిని పలు విషయాలు అడిగితెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇప్పటి వరకు జిల్లావ్యాప్తంగా 95శాతం మంది పిల్లలకు టీకాలు వేయడం పూర్తయినట్లు చెప్పారు. స్వల్పకాలంలోనే టీకాల కార్యక్రమం సుమారు 2లక్షల మంది పిల్లలకు వేయడంపై హర్షం వ్యక్తం చేశారు. వైద్య సిబ్బందిని అభినందించారు. వైద్యులు గాయత్రి, బీకే. లాల్, రమాదేవి, ఆశ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్టెతస్కోప్‌లో శబ్దం పెద్దగా వినిపించడానికి కారణం?



డా. శెట్టెం ఆంజనేయులు
సబ్జెక్టు నిపుణులు

జనరల్ స్టడీస్
ఫిజిక్స్
ప్రత్యేకం



మాదిరి ప్రశ్నలు

1. ఆల్‌ఫ్రెడ్ నోబెల్ కింది వాటిలో ఏ ఆవిష్కరణలో భాగస్వామి?
1) కాస్మిక్ కిరణాలు 2) డైనమైట్
3) డైనమో 4) పెన్సిలిన్

2. భూ స్థిరమైన ఉపగ్రహ పరిభ్రమణ కాలం ఎంత?
1) 365 రోజులు 2) 30 రోజులు
3) ఒక రోజు 4) 12 గంటలు

3. 'గ్రీన్ హౌస్ ప్రభావం' ఏర్పడటానికి కారణం?
1) కింది వాతావరణం చల్లబడటం
2) ఉపరితల వాతావరణం వేడెక్కడం
3) ఉపరితల వాతావరణం చల్లబడటం
4) కింది వాతావరణం వేడెక్కడం

4. జడత్వం ఏ భౌతికరాశి ధర్మం?
1) బలం 2) గాఢత
3) ద్రవ్యరాశి 4) ఘనపరిమాణం

5. కణాల వ్యవస్థపై బాహ్య బలాలు పనిచేయకపోతే, ఆ వ్యవస్థ ద్రవ్యరాశి కేంద్రం..?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) శూన్యంగా ఉంటుంది
4) స్థిరంగా ఉంటుంది

6. కంప్యూటర్లలోని సమాకలన(integrated circuit) వలయాల్లో ఉపయోగించే మూలకం ఏది?
1) ఇనుము 2) మెగ్నీషియం
3) అల్యూమినియం 4) సిలికాన్

7. 'దృశా తంతువులు' (Optical fiberes) కింది వాటిలో ఏ సూత్రంతో పనిచేస్తాయి?
1) వక్రీభవనం
2) సంపూర్ణాంతర పరావర్తనం
3) వికిరణం 4) వివర్తనం

8. 'కాస్మాలజీ' దేనికి సంబంధించిన అధ్యయనం?
1) చర్మ సౌందర్య సాధన ద్రవ్యాలు
2) విశ్వం 3) నేరం
4) రాత ప్రతులు

9. ఘర్షణ..?
1) గతి త్వరణాన్ని పెంచుతుంది
2) కదిలే సమూహాన్ని పూర్తిగా ఆపుతుంది
3) గతి వేగాన్ని తగ్గిస్తుంది
4) గతిపై ఎలాంటి ప్రభావం చూపదు

10. ఒక ఖగోళ శాస్త్రవేత్త చంద్రుడిపై నుంచి ఆకాశాన్ని చూస్తే అది ఏ రంగులో కనిపిస్తుంది?
1) ఎరుపు 2) నలుపు
3) నీలం 4) తెలుపు

11. 'దయోడ్'(Diode) ఉపయోగం ఏమిటి?
1) ధన ఆవేశాన్ని రుణావేశంగా మారుస్తుంది
2) విద్యుద్విశ్లేషణకు (Electrolysis)
3) ఏకాంతర విద్యుత్‌ను (AC)ను ఏకముఖ విద్యుత్‌గా (DC) మారుస్తుంది
4) విద్యుత్ ఉత్పత్తి చేయడానికి

12. 'న్యూక్లియర్ బాంబ్'లో ట్రిగ్గర్‌గా ఉపయోగించేది ఏది?
1) క్రిట్రాన్ 2) MOSFET
3) ఘనస్థితి రిలే 4) సాలినాయిడ్

13. వజ్రం దేని రూపాంతరం?
1) సిలికాన్ 2) కార్బన్
3) హైడ్రోజన్ 4) సోడియం

14. శిలలు, ఖనిజాల్లో ఎక్కువ భాగం ఉండే మూలకం ఏది?
1) ఇనుము 2) కార్బన్
3) సిలికాన్ 4) సోడియం

15. కండరాల నొప్పులు, పక్షవాతం వ్యాధుల చికిత్సలో ఉపయోగించే వికిరణం?
1) అతినీలలోహిత కిరణాలు
2) మైక్రో తరంగాలు
3) పరారుణ వికిరణం
4) రేడియో పౌనఃపున్య వికిరణాలు

16. డయాలిసిస్, రక్త మార్పిడికి ఉపయోగించే నాళికలను ఏ పదార్థంతో చేస్తారు?
1) పాలి ఇథిలిన్ 2) పాలి సిలికాన్
3) పాలి వినైల్ క్లోరైడ్
4) పాలి బ్యుటెన్

17. 'గన్ కాటన్'గా పిలిచే శక్తిమంతమైన విస్ఫోటనకారి ఏది?
1) పొటాషియం క్లోరైడ్
2) సెల్యులోజ్ నైట్రేట్
3) పొటాషియం నైట్రేట్
4) సెల్యులోజ్ అసిటేట్

18. బావి నుంచి నీటి బకెట్‌ను తీస్తున్నప్పుడు, బకెట్ గురించి ఏం అనుకుంటాం?
1) నీటి పై భాగంలో బకెట్ తేలికగా ఉన్నట్లు
2) నీటి పై భాగంలో బకెట్ బరువుగా ఉన్నట్లు
3) నీటి నుంచి బయటకు వస్తున్నప్పుడు సాంద్రత తగ్గినట్లు
4) నీటి నుంచి బయటకు వస్తున్నప్పుడు ద్రవ్యరాశి పెరిగినట్లు

19. 'గాలిలో ఎగురుతున్న పక్షి' న్యూటన్ ఎన్నో సూత్రానికి ఉదాహరణ?
1) 1 2) 2 3) 3 4) 2, 3

20. ఆటోమొబైల్స్‌లో హైడ్రాలిక్ బ్రేక్‌లు వేసే విధానం దేని ప్రత్యక్ష అనువర్తనం?
1) బెర్నౌలీ సిద్ధాంతం
2) టోరిసెల్లియన్ సిద్ధాంతం
3) పాస్కల్ సూత్రం
4) ఆర్కిమెడిస్ సూత్రం

21. సోనోగ్రఫీలో ఉపయోగించే తరంగాలు?
1) మైక్రో తరంగాలు
2) పరారుణ తరంగాలు
3) శబ్ద తరంగాలు
4) అతిధ్వని తరంగాలు

22. డాక్టర్ స్టెతస్కోప్‌లో శబ్దం పెద్దగా వినిపించడానికి కారణం?
1) అనునాద శబ్దం
2) సంపోషక వ్యతికరణం
3) తరంగాల అధ్యారోపణ సిద్ధాంతం
4) శబ్ద పరావర్తనం

23. ఎరుపు గాజు పలక నుంచి ఒక పుస్తకం అట్టను చూసినప్పుడు అది ఎరుపుగా కనిపిస్తే, వాస్తవానికి దాని రంగు?
1) ఎరుపు 2) తెలుపు
3) ఆకుపచ్చ 4) ఎరుపు లేదా తెలుపు

24. రేడియో ద్వారా మనం వింటున్న తరంగాలు ఏవి?
1) అనుదైర్ఘ్య తరంగాలు
2) తిర్యక్ తరంగాలు 3) స్థిర తరంగాలు
4) అనుదైర్ఘ్య, పురోగామి తరంగాలు

సమాధానాలు

1) 2	2) 3	3) 4	4) 3	5) 4
6) 4	7) 2	8) 2	9) 3	10) 2
11) 3	12) 1	13) 2	14) 3	15) 3
16) 2	17) 2	18) 2	19) 3	20) 3
21) 4	22) 4	23) 4	24) 4	

Use Euclid's division algorithm to find..



కట్టా కవిత,
స్కూల్ అసిస్టెంట్,
కోదండాపూర్, మహబూబ్‌నగర్.

పదో తరగతి
మ్యాథమెటిక్స్ (ఇం.మీ.)
ప్రత్యేకం

Real Numbers

Euclid's Division Lemma

Let 'a' and 'b' any two positive integers. Then there exist two unique whole numbers q, r such that

$a = bq + r, o \leq r \leq b$

Here 'a' is called the dividend, b is called the divisor, q is called the quotient, r is called the remainder.

Alternatively

Dividend = Divisor × Quotient + Remainder

1. Use Euclid's division algorithm to find the HCF of 135, 225.

Sol: Given numbers are 135, 225.

Start with the larger integer, that is 225.

Apply the division lemma to 225, 135, $225 = 135 \times 1 + 90$

Since the remainder $90 \neq 0$, we apply the division lemma to 135 and 90, to get $135 = 90 \times 1 + 45$

We consider the new divisor 90, the new remainder 45, apply the division lemma to get $90 = 45 \times 2 + 0$

The remainder has now become zero, so our procedure stops.

Since the divisor at this stage is 45.

∴ The HCF of 225, 135 is 45.

2. Use Euclid's division lemma to show that the square of any positive integer is of the form 3m or 3m+1 for some integer m.

Sol: Let 'a' be any positive integer. We apply the division lemma with a, b= 3

Since $o \leq r < 3$, the possible remainders are 0, 1, 2. i.e. 'a' can be 3p or 3p+1 or 3p+2, where 'p' is the quotient. Now$(3p)^2 = 9p^2 = 3(3p^2)$

Which can be written in the form 3m

Again $(3p+1)^2 = 9p^2 + 6p+1 = 3(3p^2+2p)+1$

Which can be written in the form 3m+1.

Lastly $(3p+2)^2 = 9p^2 + 12p + 4$
$= (9p^2 + 12p + 3) + 1$
$= 3(3p^2 + 4p + 1) + 1$

Which can be written in the form 3m+1.

∴ The square of any positive integer is either of the form 3m or 3m+1 for some integer m.

Model Problems

- Use Euclid's division algorithm to find the HCF of 1651, 2032.
- Show that any positive odd integer is of the form 4q+1 or 4q+3, where q is some integer.
- Use Euclid's division lemma to show that the cube of any positive integer is of the form 9m, 9m+1 or 9m+8.
- Using Euclid's division algorithm find whether the pair of numbers 847, 2160 are coprime or not.

The Fundamental Theorem of Arithmetic

Every composite number can be expressed (Factored) as a product of primes, this factorization is unique, apart from the order in which the prime factors occur.

In general, given a composite number x, we factorize it as

$x = p_1p_2...p_n$, where $p_1, p_2, ... p_n$ are primes and written in ascending order. i.e. $p_1 \leq p_2 \leq ... \leq p_n$

Ex: $156 = 2 \times 2 \times 3 \times 13$
$= 2^2 \times 3^1 \times 13^1$

$3825 = 3 \times 3 \times 5 \times 5 \times 17$
$= 3^2 \times 5^2 \times 17$

1. Express each of the following number as a product of its prime factors.

i) 5005 ii) 7429 *(Communication)*

Sol: i) $5005 = 5 \times 7 \times 11 \times 13$

ii) $7429 = 17 \times 19 \times 23$

2. Check whether 6^n can end with the digit '0' for any natural numbers n. *(Reasoning proof)*

Sol: n is any natural number.

If n = 1, then $6^n = 6^1 = 6$


If n = 2, then $6^n = 6^2 = 36$

If n = 3, then $6^n = 6^3 = 216$ ....

From the above, we can say that 6^n can be end with 6 only.

∴ For any natural number n, 6n cannot end with the digit '0'.

3. Find the value of x, y, z in the given factor tree



(Visualization & Representation)

Sol: From the factor tree.

$z = 5 \times 7 = 35$

$y = 2 \times z = 2 \times 35 = 70$

$x = 2 \times y = 2 \times 70 = 140.$

How many persons live between..



Y. Arunveera Kumar
Subject Expert
IACE, Nellore

MODEL QUESTIONS

Directions (Q.No.1-5): Study the following information carefully and answer the questions given below:

Seven persons namely P, Q, R, S, T, U and V are planning to go for vacation in different months i.e. July, May, August, September, June, February and December, but not necessarily in the same order also each of them want to see different-different temples of India i.e. Akshardham, Somnath temple, Shiridi temple, Trimbakeshwar temple, Konark Sun temple, Kapaleeshwarar temple and Simhachalam temple, but not necessarily in the same order. All persons are arranged in an order from top to bottom.

There are two persons sit between the person who wants to see Konark Sun temple and the one who is immediate above the one, who is planning to go on December. The person, who is planning to go on December, is not immediate above the person, who is planning to go on May. Four persons sit between R and S. Neither V nor T is planning to go on December and May. The person who wants to see Somnath temple is planning to go on June. The person, who wants to see Kapaleeshwarar temple is is above the person, who wants to see Trimbakeshwar temple (but not immediate above). Q sits below R and one person sits between Q and U. Only One person sits between the person, who wants to see Akshardham and the person, who wants to see Konark Sun temple, who is planning to go on July. There are three person sit between the one who is planning to go on June and V. The person, who wants to see Shiridi temple is planning to go on May and sits immediate above the person, who wants to see Konark Sun temple. U wants to see Kapaleeshwarar temple and he is not planning to go on August and September. V is planning to go on September and he does not want to see Akshardham. Two persons sit between U and T. T does not want to see that location, which is immediate below the person, who is planning to go on July.

1. How many persons are between the person, who is planning to go on July and the person, who wants to see Trimbakeshwar temple?
a) Five b) Four c) Two
d) None e) Three

2. Who among the following persons is immediate above the person, who wants to see Akshardham?
a) T b) R c) S
d) Q e) None of these





3. Which of the following location P wants to see?
a) Akshardham
b) Kapaleeshwarar temple
c) Konark Sun temple
d) Trimbakeshwar temple
e) None of these

4. Four of the following five are alike in a certain way and hence they form a group. Which one of the following does not belong to that group?
a) Trimbakeshwar temple
b) June c) U d) T
e) Shiridi temple

5. The person, who wants to see Simhachalam temple, is planning to go on which of the following month?
a) August b) February
c) July d) September
e) None of these

Directions (Q.No. 6 - 7): In each group of questions below are three/four/ five set of statements followed by two conclusions. You have to choose the correct set of statements that does logically satisfies given conclusions separately. Assume the given statements to be true even if they seem to be at variance from commonly known facts.

6. ***Statements:***
1: No L is B. No B is a C. Some C are P.
2: All L are B. All B are C. No C is P.
3: All L are B. No B is a C. Some C are P.
4: All L are B. No B is a C. No C is P.
5: All L are B. All B are C. Some C are P.
Conclusions:
I: No L is a C II: Some P is C.
a) Only Statements 1 and statement 2
b) Only Statement 2
c) Only Statement 3
d) Only Statement 4
e) Only Statement 5

7. ***Statements:***
1: All Debug are copy. All copies are Bugs. No copy is Virus. No Virus is computer.
2: Some Debugs are copy. All copies are Bugs. Some copies are Virus. All Viruses are computer.
3: All Debugs are copy. All copies are Bugs. No copy is computer. All Viruses are Bugs
4: All Debugs are copy. All copies are Bugs. No Virus is copy. Some Viruses are Computers
5: Some Debugs are copy. All copies are Bugs. No copy is Computer. Some Viruses are Computers.
Conclusions:
I: Some Viruses are Debug is a possibility.
II: Some Bugs are not Computers
a) Only Statements 1 and statement 2
b) Only Statements 2 and statement 3
c) Only Statements 3 and statement 5
d) Only Statements 4 and statement 5
e) Only Statement 5

Directions (Q.No. 8-10): In the questions below are given some conclusions followed by five set of statements. You have to choose the correct set of statements that logically satisfies given conclusions definitely. Assume the given statements to be true even if they seem to be at variance from commonly known facts.

8. ***Conclusions:***
I: Some T is R. II: Some U is P.
Statements:
a) Some Q is P. All Q is R. No S is Q. All S is T. Some S is U.
b) Some R is P. All R is Q. No S is R. Some S is T. All T is U.
c) All S is Q. Some P is S. No S is R. Some R is T. All T is U.
d) All U is Q. All P is U. No U is R. Some R is S. All S is T.
e) None of these.

9. ***Conclusions:***
All F are G. Some C is Q
Statements:
a) All F is R. Some G is Q. All R is G. All Q is C. No Q is S.
b) All F is R. Some G is C. No R is G. Some Q is G. All Q is S.
c) All F is E. Some G is Q. All E is G. All S is Q. No C is G.
d) Some S is F. All G is E. No F is C. All E is F. Some Q is C.
e) None of these.

10. ***Conclusions:***
I: Some B is E. II: No E is F.
Statements:
a) All B is D. Some A is C. All C is D. No D is E. All B is F.
b) Some A is F. All F is C. No C is D. Some B is C. All E is B.
c) All F is C. Some A is E. All E is B. No D is B. Some D is F.
d) Some A is D. All D is F. No F is E. Some E is C. All C is B.
e) None of these.

Directions (Q.No.11-15): Study the following information carefully and answer the below questions.

Eight persons A, B, C, D, E, F, G and H live in an 8 storeyed building. They have different professions engineer, lawyer, teacher, doctor, chef, banker, businessman and manager not necessarily in the same order. The floors are numbered 1-8 from bottom to top.

The banker lives just above B who lives at a gap of 4 floors from the manager. Not more than 2 persons live above the manager.

G lives 2 floors below the manager's floor. G and the doctor live at a gap of 3 floors. F lives at a gap of 2 floors from the doctor. E is the engineer and lives just below C. A lives 3 floors above D. The businessman lives just above the lawyer who lives at a gap of one floor from the teacher. B is not the teacher and D is not the lawyer.

11. On which of the following floors does the engineer live?
a) Floor 7 b) Floor 6 c) Floor 3
d) Floor 2 e) Floor 1

12. Who among the following is the chef?
a) D b) B c) A
d) C e) H

13. How many persons live between H and the Lawyer?
a) One b) Two c) Three
d) Four e) More than four

14. Who among the following lives just above the doctor?
a) Teacher b) Manager
c) Chef d) Engineer
e) Nobody, he lives on the top floor

15. What is the profession of the person who lives on floor 6?
a) Engineer b) Manager
c) Businessman
d) Lawyer e) Chef

Key with Solutions


(1-5)

Person	Month	Temple
R	May	Shiridi temple
T	July	Konark Sun Temple
Q	June	Somnath temple
P	August	Akshardham
U	February	Kapaleeshwarar Temple
S	December	Simhachalam Temple
V	September	Trimbakeshwar temple


1) b 2) d 3) a 4) d 5) e

(6-10)


6) c;
From statement 3,




7) c;
From statement 3,




From statement 5,




8) d;



9) a;



10) d;



(11-15)

8	H	Manager
7	A	Teacher
6	G	Businessman
5	F	Lawyer
4	D	Banker
3	B	Chef
2	C	Doctor
1	E	Engineer

11) e 12) b 13) b 14) c 15) c


కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి






దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న తాళంచెవితో ఒక డోర్ ఓపెన్ చేసుకుని బయటికి వచ్చే మార్గం కనుక్కోండి. తాళంచెవితో ఒక డోర్ మాత్రమే ఓపెన్ అవుతుంది.



నాన్నా చెప్పవా?

కైపర్ మండలాన్ని ఎప్పుడు కనుగొన్నారు?



సౌరమండలంలో సూర్యుడి నుంచి 1200 కోట్ల కిలోమీటర్ల నుంచి 1500 కోట్ల కిలోమీటర్ల దాకా (300 కోట్ల కి.మీ.ల దూరం) విస్తరించి ఉన్న ప్రాంతాన్ని కైపర్ వృండలం (కైపర్ బెల్ట్) అని అంటారు. సౌరమండలపు అంతిమ సరిహద్దు ప్రాంతంగా భావించబడుతున్న ఈ మండలంలో లెక్కలేనన్ని ఖగోళ పదార్థాలు ఉండటమే గాక, అవి కూడా గ్రహాల లాగే సూర్యుని చుట్టూ పరిభ్రమిస్తున్నాయి. 1930లో ప్లూటోని కనుగొన్నాక, దానికి అవతల కూడా అనేక ఖగోళ శకలాలతోను, నక్షత్ర ధూళితోనూ నిండిన ప్రదేశం ఒకటి ఉండి ఉండవచ్చునని శాస్త్రజ్ఞులు భావించసాగారు. అయితే దీనికి సరైన ఆధారమేమీ లభించకపోవడంతో కొన్ని దశాబ్దాలదాకా ఇది కేవలం ఊహలకే పరిమితమైపోయింది. 1992లో తొలిసారిగా క్ైపర్ బెల్ట్‌లో 150మైళ్ల వ్యాసంతో ఉండే ఖగోళ రాశి కనిపించింది. ఆ తరువాత అతి తక్కువ కాలంలోనే దాదాపు అదే సైజులో ఉండే మరెన్నో ఖగోళ రాశులను కనుగొన్నారు. దాంతో కైపర్‌బెల్ట్ అనేది వాస్తవమే అని తేలింది. 2002లో ఈ మండలంలో కనిపించిన 'క్వవార్' ఖగోళ రాశి దాదాపు ప్లూటోలో సగం వ్యాసంతో (1300కి.మీ.లు) ఉంటూ, దాని నుంచి 100 కోట్లకి.మీ.ల దూరంలో ఉండటం విశేషం. ఆస్టరాయిడ్ మండలంలోలాగానే కైపర్ మండలంలోనూ కోట్లాది ఖగోళ శకలాలు ఉన్నప్పటికీ, అవి చిన్నగాను, భూమి నుంచి చాలా దూరంగాను ఉన్నందువల్ల, ఇప్పటిదాకా కేవలం 500కుపైగా శకలాల గురించి మాత్రమే శాస్త్రజ్ఞులు సమాచారాన్ని సేకరించగలిగారు. అన్నట్లు ప్లూటో కూడా ఈ మండలంలోని ఖగోళ పదార్థమే.

ఔరా!

భూమి నుంచి చంద్రునికి దారి ఉంటే..
కారులో 100కి.మీ వేగంతో వెళితే
6 నెలల్లోగా చేరుకోవచ్చు.



గుర్తించండి


కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

- moth
- palm
- nail
- raft
- bridge
- tongue
- booties
- feather

y	u	r	k	v	h	t	x	n
u	b	f	l	a	g	i	t	e
e	r	y	m	s	t	m	i	b
u	e	n	o	e	m	r	p	b
g	h	n	t	i	i	a	a	r
n	t	b	h	t	n	f	l	i
o	a	k	l	o	a	t	m	d
t	e	e	e	o	i	x	z	g
d	f	i	v	b	l	x	j	e

నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 5 నీడల్లో రంగులలో ఉన్న డైనోసార్ నీడ ఏదో గుర్తించండి




కనుక్కోండి

పక్కన ఉన్న బొమ్మల్లో రెండు బొమ్మలు ఒకేలా ఉన్నాయి. అవేమిటో కనుక్కోండి.



కింద ఇచ్చిన ఎలుగుబంటి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి



ఇక్కడి వారు రైతులు కాదా?



వట్టెం రిజర్వాయర్ వద్ద మాట్లాడుతున్న నాగం జనార్దన్‌రెడ్డి

తిమ్మాజిపేట: మల్లన్న సాగర్ భూ నిర్వాసితులకు ఇచ్చిన పరిహారం ఇక్కడి వారికి ఎందుకు ఇవ్వడం లేదని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే నాగం జనార్దన్‌రెడ్డి ప్రశ్నించారు. సోమవారం ఆయన మండలంలోని పోతిరెడ్డిపల్లి వద్ద జరుగుతున్న వట్టెం రిజర్వాయర్ పనులను పరిశీలించారు. అక్కడి పనుల తీరును పరిశీలించి విలేకరులతో మాట్లాడారు. తాను ప్రాజెక్టుకు అడ్డుపడుతున్నానని, కోర్టుల్లో కేసులు వేశానని మాట్లాడుతున్న సీఎం.. తాను ఎక్కడ అడ్డుపడుతున్నది నిరూపించాలన్నారు. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టును 30నెలల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చి ఆ పని చూడకుండా తనపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. మల్లన్నసాగర్ భూ నిర్వాసితులకు రూ.12లక్షల వరకు పరిహారం ఇచ్చిన ప్రభుత్వం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో భూములు పోతున్న రైతులకు రూ.మూడున్నర, నాలుగున్నర లక్షలు ఎలా ఇస్తారని, ఇక్కడి రైతులు రైతులు కాదా అని ప్రశ్నించారు. ప్రభుత్వం అన్ని ప్రాంతాల రైతులకు ఒకేలా పరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

అవినీతిని ప్రశ్నిస్తే ఉలుకెందుకు?

తాను రిజర్వాయర్ నిర్మాణం కోసం ఒండ్రు మట్టిని తరలిస్తే సమర్థిస్తానని అన్నారు. గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం క్యూబిక్ మీటర్‌కు ఎంత ధర ఇస్తుందో అది చెల్లించి, తరలిస్తే ఇబ్బంది లేదన్నారు. కానీ నియోజకవర్గంలోని టీఆర్ఎస్ నాయకులకు కోట్ల రూపాయలు ఇచ్చి రైతులను దగా చేసి ఒండ్రుమట్టిని తరలిస్తే మంచి పద్ధతి కాదన్నారు. ఒండ్రుమట్టిలో కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డ నాయకులను ప్రశ్నిస్తే వారు ఎందుకు ఉలికి పడుతున్నారని అన్నారు. అవినీతికి పాల్పడ్డ ఎంతటి వారినైనా వదలిపెట్టనన్నారు. ఈయన వెంట బీజేపీ నాయకులు నాగూరావ్ నామాజీ, పద్మజారెడ్డి, పాలమ్‌బీజేపీ మండల అధ్యక్షుడు హర్యానాయక్, పలువురు నాయకులున్నారు.

ప్రజావాణికి 61 ఫిర్యాదులు

నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్: ప్రజావాణికి ఫిర్యాదుల సంఖ్య తగ్గింది. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి 61 ఫిర్యాదులు అందాయి. మారుమూల గ్రామాల నుంచి సమస్యల పరిష్కారం కోసం వస్తున్న ప్రజలను మళ్లీ మళ్లీ తిప్పుకోకుండా వారి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జేసీ వీఎల్ సురేందర్‌కరణ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన డీఆర్వో మధుసూదన్‌నాయక్‌తో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక్కో ఫిర్యాదుదారుడి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖాధికారులను పిలిపించి సమస్యలకు పరిష్కారం చూపాలని ఆదేశించారు. చాలా ఫిర్యాదులు వచ్చినవే మళ్లీ మళ్లీ వస్తున్నాయని, ఇలాంటి సమస్యలను రాకుండా చూడాలని పలుమార్లు సూచించినా పట్టించుకోకపోవడం సరైంది కాదన్నారు. సమస్యలకు ఎప్పటికప్పుడు పరిష్కారం చూపాలన్నారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న జాయింట్ కలెక్టర్ సురేందర్‌కరణ్

బాధితులకు న్యాయం చేయాలి: ఏఎస్పీ



ఫిర్యాదులను స్వీకరిస్తున్న ఏఎస్పీ అనసూయ

నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్: జిల్లాలో ఆయా పోలీస్‌స్టేషన్లలోనే సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా అధికారులు పని చేయాలని జిల్లా అదనపు ఎస్పీ అనసూయ అన్నారు. సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా బాధితుల నుంచి వచ్చిన ఫిర్యాదులు స్వీకరించారు. కల్వకుర్తి మండలం మాడ్చాలకి చెందిన జి.రజిత తన సొంత గ్రామానికి వెళ్తుండగా అదే గ్రామానికి చెందిన శ్రీశైలం బెదిరింపులకు పాల్పడుతున్నారని, తిమ్మాజిపేటకి చెందిన సి.లక్ష్మి గతంలో పోలీస్‌స్టేషన్‌లో కేసు పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఫిర్యాదు చేసింది. ఇలా దాదాపు 15మంది బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం ఏఎస్పీ ఆయా మండలాల పోలీస్‌స్టేషన్ల పరిధిలోనే బాధితులకు న్యాయం జరిగేలా అధికారులు పనిచేయాలని ఫోన్లు చేసి ఆదేశించారు.

భూమిని అమ్మి.. దౌర్జన్యం చేస్తున్నారు..



''మా నాన్న కొన్న భూమిని అమ్మిన వ్యక్తులే మళ్లీ లాక్కొని దౌర్జన్యానికి దిగుతున్నారు. 1982లో మా నాన్న కుమ్మెరలో ఎకరా 24గంటల భూమిని కొన్నారు. ఆయన మరణించాక ఈ మధ్య అమ్మిన వ్యక్తులు తిరిగి ఆ భూమిని లాక్కునేందుకు ప్రయత్నం చేస్తున్నారు. అది పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు కిందికి వస్తుందని, ఎక్కువ డబ్బులు వస్తాయనే ఆశతో చట్ట ప్రకారం అమ్మినప్పటికీ రికార్డుల్లో వారి పేరు అక్రమంగా రాయించుకుని మాపై దౌర్జన్యానికి దిగుతున్నారు.''

– పాటుమీది చంద్రశేఖర్, కుమ్మెర, నాగర్‌కర్నూల్

నగర పంచాయతీలో విలీనం వద్దు



''గ్రామంలో వర్షాధారంపైనే పంటలు పండించుకునే వారు ఉన్నారు. కొంతమంది నిరుపేదలు, భూమిలేని వారు ఉపాధి కోసం వలస వెళ్లారు. ఇలాంటి తరుణంలో గ్రామాన్ని నగర పంచా యతీలో కలపడం సరి కాదు. నగర పంచాయతీలో విలీనం చేయడం వల్ల ప్రతి కుటుంబం ఇంటి పన్నులు, నల్లా పన్ను లు కట్టలేక ఇబ్బందులు పడాల్సి వస్తుంది.''

– మనోహరమ్మ, ఉయ్యాలవాడ సర్పంచ్

ప్రోత్సాహకం అందించండి

''ఈ మధ్యే కులాంతర వివాహం చేసుకున్నాం. ఇద్దరం వికలాంగులం. ఒకే దగ్గర చదువుకుని ఒకరినొకరం ఇష్టపడి కులాంతర వివాహం చేసుకున్నాం. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాం. ప్రభుత్వపరంగా ప్రోత్సాహకం అందించి ఆదుకోండి.''

– అతినారపు భీమ్,మంగమ్మ, గుడ్లనర్వ, బిజినేపల్లి

హరితహారం లక్ష్యాన్ని చేరాలి



మాట్లాడుతున్న కలెక్టర్ ఈ.శ్రీధర్

నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్: రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి జిల్లా అధికారికి ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేసుకోవాలని కలెక్టర్ ఈ.శ్రీధర్ ఆదేశించారు. సోమవారం కలెక్టర్ తన చాంబర్‌లో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి అధికారుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా అధికారులు వర్షాలు రావడం లేదని, నీరు లేదని తదితర సాకులు చెబుతూ కాలం గడపడం సరికాదన్నారు. సాకులు చెప్పుకుంటూ కాలం గడిపితే మెమోలు ఇవ్వాల్సి వస్తుందని హెచ్చరించారు. ఉపాధి హామీ పథకాలను వినియోగించుకుని తమకు నిర్దేశించుకున్న లక్ష్యాన్ని 61శాతమైనా పూర్తి చేయాలని సూచించారు. చాలాచోట్ల మొక్కలను పలు సంస్థలు పెద్ద మొత్తంలో నాటినా ఆన్‌లైన్‌లో నమోదు చేయకపోవడం వల్ల జిల్లా స్థానం వెనకబడి ఉందన్నారు. నాటిన ప్రతి మొక్కకు ఆన్‌లైన్‌తో పాటు జియో ట్యాగింగ్ చేయాలన్నారు. 29లక్షల గుంతలు తీయించినా కేవలం 15లక్షలు మాత్రమే ఆన్‌లైన్‌లో నమోదు చేశారని, వీటికి కూలి చెల్లింపులు కూడా సరిగా జరగడం లేదన్నారు. ఎంపీడీఓలు బాధ్యత తీసుకుని వీటిని పూర్తిస్థాయిలో కంప్లీట్ చేయాలన్నారు. అమ్రాబాద్ మండలంలో ఈ ఏడాది 62 శాతం ప్రోగ్రెస్ సాధించడంపై మండల అధికారులను అభినందించారు. ఇప్పటికే చాలా జిల్లాలో లక్ష్యాన్ని చేరుకునే దిశలో ఉన్నందున మన జిల్లాకు సంబంధించి సెప్టెంబర్ చివరి కల్లా వందశాతం లక్ష్యం పూర్తి చేయాలని, అప్పటికీ లక్ష్యం పూర్తి చేయకుంటే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో డీఎఫ్ఓ జోజీ, డీఆర్వో మధుసూదన్‌నాయక్, జిల్లా వ్యవసాయాధికారి సింగారెడ్డి, జిల్లా అధికారులు, ఎంపీడీఓలు, ఏపీఓలు పాల్గొన్నారు.

హలో సాక్షి..
అచ్చంపేట : 9440032423, అచ్చంపేట రూరల్ : 9440821061, పదర : 9010719443, లింగాల : 9951584583
ఉప్పునుంతల : 9441302253, బల్మూర్ : 9490142765, మన్ననూర్ : 9505507685, అమ్రాబాద్ : 9490046935



మన అచ్చంపేట
సాక్షి
నాగర్‌కర్నూల్
మంగళవారం । ఆగస్టు । 29 । 2017

అధికారుల గైర్హాజర్

- అధికారులందరూ 'ప్రజావాణి'కి హాజరవ్వాలి
- ఆర్డీఓ అమరేందర్

అచ్చంపేట: మండల కేంద్రాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి మండల అధికారులు హాజరు కావాలని అచ్చంపేట ఆర్డీఓ అమరేందర్ అన్నారు. సోమవారం అచ్చంపేట మండల రెవెన్యూ కార్యాలయం మందిరంలో జరిగిన ప్రజావాణికి హాజరైన ఆయన చాలా మంది అధికారులు ప్రజావాణికి హాజరు కాకుండా కిందిస్థాయి అధికారులను పంపిస్తున్నారని ఇదీ మంచి పద్ధతి కాదన్నారు. మరోసారి ఇలాగే జరిగితే హాజరు కాని అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. అత్యవసరమైతే అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ పాండు, ఎంపీడీఓ సుధాకర్, ఎంఈఓ చందునాయక్, ఎక్సైజ్ సీఐ శ్రావణ్‌కుమార్, సీడీపీఓ దమయంతి, ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాసులు, ఏపీఎం విజయ్ పాల్గొన్నారు.



అచ్చంపేట: ప్రజావాణిలో పాల్గొన్న ఆర్డీఓ

ఒకే దరఖాస్తు

బల్మూర్: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి ఒకే ఒక్క దరఖాస్తు వచ్చింది. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి సప్తగిరి, తహసీల్దార్ అంజిరెడ్డి, ఈఓపీఆర్డీ వెంకటేశ్వర్లు, ఏఈ రాబర్టు, ఎంఈఓ రామారావు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

స్పందన కరువు

లింగాల: మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి స్పందన కరువైంది. దరఖాస్తుల కోసం అధికారులు వేచి చూడాల్సి వచ్చింది. కార్యక్రమంలో తహసీల్దార్ శరబందు, ఎంపీడీఓ వెంకట్‌ప్రసాద్, ఏఓ నాగార్జునరెడ్డి, ఎంఈఓ పాండు, హెల్త్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు పుష్ప, నాగేశ్వరి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరిస్తున్నాం

అమ్రాబాద్: ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరిస్తున్నట్లు తహసీల్దార్ కృష్ణయ్య తెలిపారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఎంపీడీఓ రవిబాబు, ఎస్‌ఐ జహంగీర్‌యాదవ్, ట్రాన్స్‌కో ఏఈ మాన్యానాయక్, ఎంఈఓ బాలకిషన్, ఏపీఎం శ్రీనివాసులు ఉన్నారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న తహసీల్దార్

చినుకు పడితే చిత్తడే



వెల్టూరులో బురదమయంగా మారిన రోడ్డు

ఉప్పునుంతల: మండలంలోని వివిధ గ్రామాల్లో అంతర్గత రోడ్లు చిన్నపాటి వర్షాలకు చిత్తడిగా మారుతున్నాయి. నడువడానికి వీలు లేకుండా ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు, పాలకులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9440032423

న్యూస్ బాక్స్

సివిల్ ఆస్పత్రిలో కంటి వైద్యశిబిరం

అచ్చంపేట రూరల్: పట్టణంలోని ప్రభుత్వ సివిల్ ఆస్పత్రిలో సోమవారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. 65మందిని పరీక్షించి 35మందికి కంటిలో శుక్లాలు ఉన్నట్లు గుర్తించి మహబూబ్‌నగర్ ఆస్పత్రికి రెఫర్ చేశారు. శిబిరాన్ని ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ తారాసింగ్ ప్రారంభించి రోగులను పరీక్షించారు. కార్యక్రమంలో వైద్యులు గణేష్, శివ, బాల్‌రాం, సిబ్బంది ప్రభు, అశోక్‌ప్రసాద్, నర్సింహ, వెంకటయ్య పాల్గొన్నారు.



రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ తారాసింగ్

బస్టాండ్ నిర్మాణం చేపట్టాలి

పదర: మండల కేంద్రంలో బస్టాండ్ నిర్మాణం చేపట్టాలని నేతాజీ యువ జన సంఘం మండల అధ్యక్షుడు జబ్బుకల్యాణ్ యాదవ్‌తహసీల్దార్ జోసెఫ్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో శ్రీకాంత్, రమేష్, సాయికుమార్, ఎల్లయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ

పదర: స్థానిక అంబేద్కర్ కాలనీలో సోమవారం సీసీ రోడ్ల నిర్మాణానికి సర్పంచ్ రాయ శ్రీనివాసులు భూమిపూజ నిర్వహించారు. కార్యకమంలో నాయకులు రాంబాబు, ముచ్చపోతు తిర్పతయ్య, రామ్మూర్తి, కోయ్యల చంద్రయ్య, సాంబయ్య, వెంకటయ్య, ఆంజనేయులు పాల్గొన్నారు.

మీ సేవ కేంద్రం ప్రారంభం

ఉప్పునుంతల: మండలంలోని వెల్టూరులో కొత్తగా మంజూరైన మీ సేవ కేంద్రాన్ని సోమవారం అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాల్‌రాజు ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ జంగయ్య, ఎంపీటీసీ సర్వేశ్వర్, నాయకులు నర్సింహరెడ్డి, లింగమయ్య తదితరులు ఉన్నారు.

చదువుతో పాటు క్రీడలు అవసరం

లింగాల: చదువుతో పాటు క్రీడలపై మక్కువ పెంచుకుని మంచి క్రీడాకారులుగా తయారు కావాలని జెడ్పీటీసీ సభ్యురాలు మాకం పార్వతమ్మ, ఎస్‌ఐ విష్ణు విద్యార్థులను కోరారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఒక రోజు మండలస్థాయి క్రీడలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను డివిజన్‌స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని ఎంఈఓ పాండు అన్నారు. కార్యక్రమంలో పీడీ పాండు, ఉపాధ్యాయులు శ్యాంసుందర్‌గౌడ్, వెంకటయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న జెడ్పీటీసీ, ఎస్‌ఐ

రోడ్లపై వరినాట్లతో బీజేపీ నిరసన

బల్మూర్: మండలంలోని తుమ్మెన్‌పేటలో అంతర్గత రోడ్లు బురదమయంగా మారుతున్నా సీసీలకు నోచుకోవడం లేదని బీజేపీ బీసీ సెల్ మండల అధ్యక్షులు రమేష్ విమర్శించారు. సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో తుమ్మెన్‌పేటలోని రోడ్లపై ఉన్న బురదలో స్థానికులతో కలిసి వరినాట్లు వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంటనే ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసి గ్రామస్తుల ఇబ్బందులు తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సురెష్, బద్రి, సీతయ్య, తిరుపతి,,విజయ్, మల్లేష, భాస్కర్, జగదీష్ పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

అచ్చంపేట రూరల్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని, సెప్టెంబర్ ఒకటిన హైదరాబాద్‌లో నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని సోమవారం వాల్‌పోస్టర్లు విడుదల చేశారు. అనంతరం ఏడీఏ విజయనిర్మలకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు వెంకటనారాయణరెడ్డి, చందులాల్, రఘునాథ్‌రెడ్డి,నాగిరెడ్డి, లక్ష్మిరాగసంధ్య, సీతారాం, జగదీష్, వసీమాభేగం, శ్రీలత, మధు, కృష్ణమోహన్, రవి, ప్రదీప్ పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

నాలుగు నెలలుగా అందని పింఛన్



ఉప్పునుంతల: నాలుగు నెలలుగా పింఛన్ రావడంలేదు. ఇప్పటికే పలుమార్లు పంచాయతీ కార్యదర్శిని కలిసి పింఛన్ రావడం లేదంటూ చెప్పినా ఈనెలలో కూడా రాలేదంటున్నారు. వచ్చే పింఛన్‌తో ఖర్చులు వెళ్లదీసుకుంటున్న నాకు ఇబ్బందిగా ఉంది. దయచేసి పింఛన్ ఇప్పించండి.

– ముడావత్ చంద్రు, వృద్ధుడు, దేవదారికుంట తండా

తాగునీటి ఎద్దడి నివారించండి



ఉప్పునుంతల: మండలంలోని రాయిచేడ్‌లో తాగునీటి ఎద్దడి నెలకొంది. బోర్లలో నీరు రావడం లేదు. కొన్ని బోర్ల దగ్గర గంటకు 10బిందెల నీళ్లు కూడా పట్టుకోలేకపోతున్నాం. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు మిషన్ భగీరథలో మా ఊరుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.

– చింతకుంట్ల ఉస్సేన్, రాయిచేడ్

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో



వెండితెర



అచ్చంపేటలో

సాయిరాం : నేనే రాజు నేనే మంత్రి

సత్యలక్ష్మి : అర్జున్‌రెడ్డి

గ్యాస్ సమాచారం

అచ్చంపేట రూరల్: భారత్ గ్యాస్ సిలిండర్ కోసం ఈనెల 27న బుకింగ్ చేసుకున్న వినియోగదారులకు బుధవారం సరఫరా చేస్తారు. వినియోగదారులు తమ సెల్‌ఫోన్ ద్వారా 9440156789 నంబర్‌కు డయల్ చేసి బుకింగ్ చేసుకోవచ్చని భారత్ గ్యాస్ మేనేజర్ గోపాల్ తెలిపారు.

ఇక్కడ ముంచి.. అక్కడికి నీళ్లా?

ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నాలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

అచ్చంపేట: ఉమ్మడి పాలమూరు జిల్లాకు పూర్తిస్థాయిలో సాగునీరు ఇచ్చిన తర్వాత ఎక్కడికైనా నీళ్లు తీసికెళ్లితే మాకు ఎలాంటి అభ్యంతరం లేదని అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. సోమవారం అచ్చంపేట ఆర్డీఓ కార్యాలయం ఎదుట ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలు, ప్రజాస్వామిక వాదుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లా భూములను ముంచుతూ నల్గొండకు నీరు తరలించే నార్లాపూర్–డిండి ఎత్తిపోతలను ప్రభుత్వం ముందుకు తేవడం విడ్డూరంగా ఉందన్నారు. దీంతో అచ్చంపేట నియోజకవర్గంలో భూములు కోల్పోవడం తప్పా సాగునీరు అందే పరిస్థితి లేదన్నారు. కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చారకొండ వెంకటేష్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి కొండూరు చంద్రశేఖర్, తోకల శ్రీనివాస్‌రెడ్డి, మంజూరు అహ్మద్, సీపీఎం డివిజన్ కార్యదర్శి ఎల్.దేశ్యానాయక్, సీఐటీయూ డివిజన్ కార్యదర్శి మల్లేష్ తతదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ

Zone Guide

నేడు, రేపు స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు

లింగాల: మండలంలోని అంబట్‌పల్లి, లింగాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఈనెల 29, 30 తేదీల్లో సూల్క్ కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ పాండు, హెచ్‌ఎం తాహెర్‌పాష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 29న అంబట్‌పల్లిలో, 30న లింగాల ఉన్నత పాఠశాలలో సమావేశం ఉంటుందని తెలిపారు.

అమ్రాబాద్: అమ్రాబాద్ క్లస్టర్ ఉపాధ్యాయులకుమంగళవారం కాంప్లెక్స్ సమావేశం నిర్వహించనున్నట్లు జీహెచ్ఎం పాండు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఉదయం నిర్వహించే ఈ కాంప్లెక్స్ సమావేశానికి క్లస్టర్ ఉపాధ్యాయులు హాజరు కావాలని తెలిపారు.

పంటల బీమా రూ.99లక్షలు విడుదల

లింగాల: మండలానికి 2014 ఖరీఫ్‌లో మొక్కజొన్న పంటకు సంబంధించి పంటల భీమా సొమ్ము రూ.9 లక్షలు విడుదలైనట్లు ఏఓ నాగార్జునరెడ్డి సోమవారం తెలిపారు. మండలంలోని రాయవరం, అంబడిపల్లి, సూరాపూర్, మాడాపూర్, మానాజీపే గ్రామాలకు చెందిన 806మంది పంటల బీమా చేశారని తెలిపారు. బీమా సొమ్మును వారి ఖాతాలో జమ చేస్తామని తెలిపారు.

రైతు ప్రభుత్వమిది

- ఎమ్మెల్యే గువ్వల బాల్‌రాజ్
- టీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశం

అచ్చంపేట రూరల్: రైతులకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తూ రైతు పక్షపాత ప్రభుత్వంగా టీఆర్‌ఎస్ ప్రభుత్వం కొనసాగుతోందని ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. సోమవారం సాయంత్రం పట్టణంలోని కందూరి ఎల్లయ్య ఫంక్షన్ హాలులో నియోజకవర్గ స్థాయి టీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ త్వరలో నేరుగా గ్రామాలకు తాను స్వయంగా వచ్చి రైతు కమిటీలను పారదర్శకంగా ఏర్పాటు చేస్తామన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు. కార్యకర్తలు ప్రభుత్వ పథకాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో నగరపంచాయతీ చైన్ తులసీరాం, వైస్ ఛైర్మన్ బంధం రాజు, ఎంపీపీలు పర్వతాలు, మంజుల, భాగ్యలక్ష్మి, వైస్ ఎంపీపీ కిషన్‌నాయక్, జెడ్పీటీసీ మాకం పార్వతమ్మ, నాయకులు మనోహర్, నర్సింహాగౌడ్, రాంబాబునాయక్, కేటీ తిరుపతయ్య, బాలయ్య, చెన్నకేశవులు, సీఎం రెడ్డి, పోశం గణేష్, వెంకట్‌రెడ్డి, కోట కిషోర్, రామాచారి, నర్సింహారెడ్డి, నారాయణరావు, గణేష్ రావు, నర్సయ్యయాదవ్, మంత్రియానాయక్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

ఉప్పునుంతల: మండలంలోని వెల్టూరులో ఆదివారం రాత్రి ఉప్పరి లక్ష్మమ్మ ఇంట్లో ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో ఇంట్లోని వస్తువులు దగ్ధమై రూ.50వేల నష్టం జరిగింది. సోమవారం అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాల్‌రాజు బాధిత కుటుంబాన్ని సందర్శించి పరామర్శించారు. రూ. 10 వేలు ఆర్థికసాయం ఎమ్మెల్యే అందజేశారు. అలాగే ఎంపీపీ తిప్పర్తి అరుణ నర్సింహరెడ్డి రూ.3 వేలు, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ జయంతి గణేష్ రూ.2వేలు, గ్రామానికి చెందిన సుదర్శన్ రెడ్డి రూ.2వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జంగయ్య, ఎంపీటీసీ సర్వేశ్వర్ తదితరులు ఉన్నారు.

ఇంటర్వ్యూ

హద్దులు లేక భూవివాదాలు

అనసూయ, సర్వేయర్, ఉప్పునుంతల

(అంశం : భూముల సర్వే)



ఉప్పునుంతల: సర్వే నెంబర్ల వారీగా ఉన్న హద్దురాళ్లు సరిగా లేకపోవడంతోనే రైతుల మధ్య భూ వివాదాలు చోటు చేసుకుంటాయని మండల సర్వేయర్ అనుసూయ తెలిపారు. భూముల సర్వే వివరాలను సోమవారం ఆమె సాక్షికి ఇచ్చిన ఇంటర్వ్యూలో వివరించారు.

ప్రశ్న: భూ వివాదాలు తలెత్తకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.?

జవాబు: రైతులు భూముల సర్వే నెంబర్ల హద్దురాళ్లను జాగ్రత్తగా చూసుకోవాలి. ఒక వేళ రాళ్లు ఊడిపోయినా వాటిని ఉన్నచోట ప్రత్యేక శ్రద్ధతో పాతుకోవాలి.

ప్రశ్న: హద్దురాళ్లు లేకపోతే భూములను రైతులు ఎలా సర్వే చేయించుకోవాలి. ?

జవాబు: భూముల సర్వే కోసం రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, ఆర్ఓఆర్, పహాణీ జిరాక్స్‌లతోపాటు మూడు సర్వే నంబర్ల వరకు రూ.250లు బ్యాంక్ చలానా కట్టి రసీదుతో తహశీల్దార్‌కు దరఖాస్తులు చేసుకోవాలి. తహసీల్దార్ ఆదేశాల మేరకు 45 రోజుల గడువులో సదరు రైతుల భూమిని సర్వే చేసి హద్దురాళ్లను పాతిస్తాం.

ప్రశ్న: సర్వేకు సంబంధించి ఎన్ని దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి.?

జవాబు: 20 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. త్వరలోనే పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను క్లియర్ చేస్తాం.

కల్చరల్ భవనానికి శంకుస్థాపన

అచ్చంపేట రూరల్: పట్టణంలోని 17వ వార్డు, వెంకటేశ్వరనగర్ కాలనీలో సోమవారం సాయంత్రం కల్చరల్ భవనానికి ఎమ్మెల్యే గువ్వల బాలరాజు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో నగరపంచాయతీ చైర్మన్ తులసీరాం, కౌన్సిలర్ భీమారాణి, ఎంపీపీ పర్వతాలు, టీఆర్‌ఎస్ నాయకులు మనోహర్, నర్సింహగౌడ్, కోట కిషోర్, నర్సింహరెడ్డి, రమేషరావు, సోమ సాయిబాబు, శ్యాంసుందర్‌గౌడ్, శేఖర్ పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు చేసే వరకు పోరాడుతాం

బల్మూర్: ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని రద్దు చేసే వరకు సంఘటితమై పోరాడుతామని గ్రామ కార్యదర్శులు ధన్‌రాజ్, కళావతి, రవి, వెంకటేష్ అన్నారు. సీపీఎస్ రద్దు కోరుతూ సెప్టెంబర్ ఒకటిన హైదారాబాద్‌లో జరిగే మహాధర్నాకు మద్దతుగా మండల పరిషత్ సిబ్బంది, కార్యదర్శులు సోమవారం మాస్ లీవ్ లెటర్‌ను ఎంపీడీఓ రాజేందర్‌సింగ్‌కు అందజేశారు. కార్యక్రమంలో జయమ్మ, బాలమణి, పాష, కిషోర్ పాల్గొన్నారు.

నాటిన ప్రతిమొక్కను సంరక్షించాలి

లింగాల: హరితహారంలో భాగంగా నాటిన ప్రతి మొక్కను సంరక్షిస్తేనే లక్ష్యం నెరవేరుతుందని ఎంపీపీ చీర్ల మంజుల, జెడ్పీటీసీ సభ్యురాలు మాకం పార్వతమ్మ అన్నారు. సోమవారం లింగాల నుంచి చెన్నంపల్లి వెళ్లే మార్గంలో రోడ్డుకు ఇరువైపులా వారు మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకట్‌ప్రసాద్, ఏపీఓ భాస్కర్, నాయకులు చీర్ల కృష్ణ, మల్లేష్, కోనేటి తిరుపతయ్య, ఫీల్డు అసిస్టెంట్ శ్రీకాంత్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐకి ఘన సన్మానం

లింగాల: స్థానిక ఎస్ఐ విష్ణుకు ఉత్తమ అవార్డు రావడంతో సోమవారం ఎంఈఓ పాండుతో పాటు స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు మాకం పార్వతమ్మ, పీడీ పాండు, ఉపాధ్యాయులు శ్యాంసుందర్‌గౌడ్, వెంకటయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న గణపయ్య పూజలు



అచ్చంపేట: వ్యవసాయ మార్కెట్‌లో అన్నదానం



ఉప్పునుంతల: కాంసానిపల్లిలో భక్తుల పూజలు

అచ్చంపేట/అచ్చంపేట రూరల్/లింగాల/అమ్రాబాద్/ఉప్పునుంతల/మన్ననూర్: అచ్చంపేట పట్టణంతో పాటు నియోజకవర్గంలోని గ్రామాల్లో వినాయక చవితి వేడుకలను భక్తులు నాలుగో రోజు ఘనంగా జరుపుకుంటున్నారు. సోమవారం వినాయక మండపాల వద్ద భక్తులు, ప్రజలు ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. బుధవారం అచ్చంపేటలో నిమజ్జనం జరగనుంది. పట్టణంలోని బృందావన్ కాలనీలో సోమవారం రాత్రి ఎమ్మెల్యే గువ్వల బాలరాజును వినాయకమండపం వద్ద ఘనంగా సన్మానించారు. లింగాల, ఉప్పునుంతల మండలాలతో పాటు మన్ననూర్‌లో వినాయక ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. అమ్రాబాద్ మండల కేంద్రంలో నాయీబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుడిని ఆదివారం రాత్రి నిమజ్జనానికి తరలించారు.



లింగాల: తుమ్మలవాడలో..



అమ్రాబాద్: పూజలు నిర్వహిస్తున్న నాయకులు



మన్ననూర్: పూజలు చేస్తున్న భక్తులు

హలో సాక్షి..

కొల్లాపూర్ : 9705347090, 9492279709,
కొల్లాపూర్ రూరల్ : 9494271940,
పెద్దకొత్తపల్లి : 9948539858
కోడేరు : 9000917982
పెంట్లవెల్లి : 9553196005,

కుంట కాదు.. అంతర్గత రోడ్డు



కొల్లాపూర్‌రూరల్: మండలంలోని చుక్కాయిపల్లిలో పాఠశాల సమీపంలో ఉన్న అంతర్గత రోడ్డు మురుగు కుంటలా మారింది. రోడ్డుపైకి గ్రామానికి చెందిన కాలనీవాసులు వృథా నీటిని వదలుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9492279709

కలగానే.. భూ పట్టాలు!


దళితులకు ఇచ్చిన శిస్తు భూములు

- మల్లబస్వాపురం ఫారెస్ట్ భూములను శిస్తు చేస్తున్న కుడికిళ్ల దళితులు
- 70ఏళ్లయినా.. చేతికందని పట్టాలు
- ఇబ్బంది పడుతున్న దళిత రైతులు

కొల్లాపూర్‌రూరల్: మండలంలోని కుడికిళ్ల దళిత రైతులు నార్లాపూర్ సమీపంలోని మల్లబస్వాపురం శివారులో దాదాపుగా 120 ఎకరాల ఫారెస్ట్ భూములను 70ఏళ్లుగా శిస్తు చేస్తున్నారు. ఇప్పటివరకు రెవెన్యూ అధికారులు, ఫారెస్ట్ అధికారులు వారికి పట్టాలివ్వలేదు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ సీఎంగా ఉన్నప్పుడు ఫారెస్ట్ భూములను శిస్తు చేస్తూ.. అనుభవిస్తున్న వారికి పట్టాలివ్వాలని జీఓ విడుదల చేశారు. అప్పుడు కూడా ఫారెస్ట్ అధికారులకు కుడికిళ్ల గ్రామస్తులు దరఖాస్తులు చేసుకున్నారు. నేటికీ పట్టాలు చేతికందలేదు. ఇప్పటి వరకు 60కుటుబాల వారు 120 ఎకరాలను శిస్తు చేసుకున్నారు. ఎన్నోసార్లు ఫారెస్ట్, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సర్వే కూడా చేశారు. పట్టాలివ్వకపోవడంతో రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

మంత్రి చొరవ చూపాలి..

ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, మంత్రి జూపల్లి ప్రత్యేక చొరవ తీసుకుని కుడికిళ్ల దళిత రైతులకు శిస్తు చేసుకుని అనుభవిస్తున్న ఫారెస్ట్ భూములకు పట్టాలివ్వాలని కోరుతున్నారు. సర్వేనంబర్ 36/1, 36/2లో 120 ఎకరాల భూమిని రైతులు శిస్తు చేస్తున్నారు. అందులో పదెకరాల వరకు రెవెన్యూకు సంబంధించిన భూమి కూడా ఉంది. ఆ భూమిలో పట్టాలివ్వమని రెవెన్యూ అధికారులకు కూడా గతకొన్నేళ్ల నుంచి వినతులు ఇస్తున్నారు. ఇప్పటి వరకు రెవెన్యూ అధికారులు పరిష్కారం చూపకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఇప్పటికై నా ఫారెస్ట్, రెవెన్యూ అధికారులు సర్వే చేసి రెవెన్యూ, ఫారెస్ట్ భూముల్లో విడివిడిగా పట్టాలివ్వాలని కోరుతున్నారు.

శిస్తుభూములకు పట్టాలివ్వాలి



మల్లబస్వాపురం ఫారెస్ట్ భూములకు ప్రభుత్వం వెంటనే స్పందించి పట్టాలివ్వాలి. 70ఏళ్లుగా దళిత రైతులు శిస్తు చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వంలోనైనా అధికారులు స్పందించి పట్టాలివ్వాలి.

– శ్రీనివాసులు, కుడికిళ్ల

ప్రభుత్వం విఫలం



దళితులు శిస్తు చేసుకుని అనుభవిస్తున్న భూములకు పట్టాలివ్వడంలో ప్రభుత్వం విఫలమైంది. రెవెన్యూ, ఫారెస్ట్ అధికారులు సంయుక్తంగా సర్వే చేసి పట్టాలివ్వాలి.

– ఈశ్వర్, సీపీఎం మండల కార్యదర్శి

న్యూస్ బాక్స్

పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు

పెద్దకొత్తపల్లి: మండల పరిధిలోని దేవల్‌తిర్మలాపూర్, పెద్దకొత్తపల్లి, సాతాపూర్ ఉన్నత పాఠశాలలో సోమవారం పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు చేపట్టినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రాంచందర్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీపీఎస్ విధానం రద్దు చేసే వరకు పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామన్నారు. ఉపాధ్యాయులంతా పీఆర్‌టీయూలో సభ్యత్వాలను తీసుకోవాలని కోరార. మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సాయిప్రకాష్‌రెడ్డి, బాల్‌నాగయ్య, కుపేందర్‌రావు పాల్గొన్నారు.

సమ్మెకు సహకరించాలని వినతి



కొల్లాపూర్‌రూరల్: మున్సిపాలిటీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని నగర పంచాయతీ పరిధిలోని కార్మికులందరం మంగళవారం నుంచి సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె చేసేందుకు సిద్ధమవుతున్నామని సోమవారం నగర కమిషనర్ రామలింగానికి సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఈశ్వర్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ.. నగర పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని, వేతనం పెంచాలని, నగర పంచాయతీ కార్మికులకు అన్ని వసతులు కల్పించాలని కోరారు.

డేరా బాబాకు శిక్ష సరైనదే..

కొల్లాపూర్‌రూరల్: గుర్మీత్ రాంరహీం డేరాబాబాకు కోర్టు శిక్ష విధించడం హర్షించదగ్గ విషయమని మాచినేనిపల్లి సింగిల్‌విండో మాజీ చైర్మన్ శ్రీనివాసరావు అన్నారు. సోమవారం మండలంలోని ఎన్మన్‌బెట్లలో ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశవ్యాప్తంగా దొంగబాబాలు చలామణి అవుతూ దేశాన్ని కొల్లగొడుతున్నారన్నారు. అందులో భాగంగా డేరాబాబా రాష్ట్రాలనే శాసించేలా తయారయ్యాడని విమర్శించారు. కోర్టులు కల్పించుకుని ఇలాంటి బాబాలకు శిక్షలు వేసి శిక్షించాలన్నారు.

పాఠశాలల్లో బోధనాతీరు పరిశీలన


కుడికిళ్ల ప్రభుత్వ పాఠశాలలో బృందం సభ్యులు

కొల్లాపూర్: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన తీరును జిల్లా సెక్టోరియన్ బృందం పరిశీలించింది. సెక్టోరియల్ అధికారి అహ్మద్ నేతృత్వంలోని నలుగురు సభ్యుల బృందం సోమవారం మండలంలో పర్యటించింది. కొల్లాపూర్‌లోని ప్రభుత్వ పాఠశాలలతోపాటు, కుడికిళ్లలో ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించారు. త్రీ ఆర్‌ఎస్ ప్రోగ్రాం అమలును వారు పర్యవేక్షించారు. విద్యార్థులకు సరళతరంగా, అర్థమయ్యే రీతిలో బోధన చేపట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో బృందం సభ్యులు శ్యాంసన్, వెంకటేష్, పరమేశ్వర్, ఎంఈఓ శ్రీనివాసచారి ఉన్నారు.

శివాలయంలో నవగ్రహ విగ్రహాల ధ్వంసం

దుండగులను అరెస్టు చేయాలని ఆందోళన


కిందపడిపోయిన నవగ్రహ విగ్రహాలు

కొల్లాపూర్: పట్టణంలోని శివాలయంలో గుర్తుతెలియని దుండగులు నవగ్రహ విగ్రహాలను ధ్వంసం చేసిన సంఘటన సోమవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. ఆలయ పూజారి మధ్యాహ్న భోజనానికి ఇంటికి వెళ్లి సాయంత్రం 5గంటలకు తిరిగివచ్చారు. ఈ సమయంలోనే గుర్తుతెలియని దుండగులు ఆలయంలోకి ప్రవేశించి నవగ్రహ విగ్రహాలున్న మందిరం తాళం పగులగొట్టారు. లోపలికి చొరబడి విగ్రహాలన్నింటినీ పెకిలించి వేశారు. రెండు విగ్రహాలు పగిలిపోయాయి. విగ్రహాలు ధ్వంసమైనట్లు చూసిన అర్చకులు రాజమోళిశర్మ పోలీసులకు సమాచారం ఇచ్చారు. సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ వెంకటసత్యనారాయణ అక్కడికి చేరుకుని సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. పడిపోయిన విగ్రహాలను మళ్లీ యథాస్థానంలో ఉంచారు. ఈ ఘటనపై దర్యాప్తు జరిపి నిందితులను గుర్తిస్తామని సీఐ వెల్లడించారు. భక్తులు సంయమనం పాటించాలని కోరారు.


రాస్తారోకో చేపట్టిన నాయకులు

నేడు కొల్లాపూర్ బంద్‌కు పిలుపు

బీజేపీ, అనుబంధ సంఘాలు, శివభక్తుల కమిటీ సభ్యులు పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో సాయంత్రం రాస్తారోకో చేపట్టారు. విగ్రహాలను ధ్వంసం చేసిన వారిని గుర్తించి శిక్షించాలని డిమాండ్ చేశారు. విగ్రహాల ధ్వంసాన్ని నిరసిస్తూ మంగళవారం కొల్లాపూర్ పట్టణ బంద్‌కు పిలుపునిచ్చారు. వ్యాపారులు సహకరించాలని కోరారు. బీజేపీ, ఏబీవీపీ, భజరంగ్‌దళ్ నాయకులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

అస్తవ్యస్తంగా డ్రెయినేజీ



కొల్లాపూర్‌రూరల్: కుడికిళ్లలో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. కాల్వలు మురికి కుంటలుగా మారాయి. పంచాయతీ సిబ్బంది పట్టించుకోకపోవడంతో ఎక్కడికక్కడ కాల్వల నుంచి నీరుపోవడంలేదు. అధికారులకు సమాచారమిచ్చినా పట్టించుకునే పరిస్థితి లేదు.

– మాచుపల్లి రామచంద్రం, కుడికిళ్లవాసి

చెంచు భూములను కాపాడాలి



మొలచింతలపల్లిలో నివాసం ఉంటున్న చెంచు గూడెంకు చెందిన ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన అటవీ భూముల్లో ఫారెస్ట్ అధికారులు చెట్లు నాటుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి చెంచులకిచ్చిన ఫారెస్ట్ భూముల్లో దాడులు చేయకుండా ఉన్నతాధికారులు ఆపాలి.

– వెంకటస్వామి, మొలచింతలపల్లి

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో



వెండితెర



కొల్లాపూర్‌లో
వెంకటేశ్వర: జయ జానకి నాయక
సత్యసాయి:అర్జున్‌రెడ్డి

ఎస్‌ఎస్‌ఏ కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

కొల్లాపూర్: సర్వశిక్షాఅభియాన్‌లో కాంట్రాక్టు ప్రాతిపదికన పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని ఆ సంఘం రాష్ట్ర నాయకులు సుధాకర్‌సింగ్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ఆయన జిల్లా కేంద్రంలో నిర్వహించే ఆందోళనకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మార్సీ కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలన్నారు. జీఓ14 ప్రకారం వేతనాలు చెల్లించాలన్నారు. మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు ఇవ్వాలన్నారు. విధినిర్వహణ సమయంలో మరణించే వారికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులకు ఈఎస్‌ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరారు.

కాంట్రాక్టర్లకు తొత్తుగా ప్రభుత్వం

- నీళ్లు, నిర్వాసితుల సమస్యలపై అఖిలపక్ష పార్టీల ధర్నా
- హాజరైన రాజకీయ, ప్రజాసంఘాల నాయకుల

కొల్లాపూర్: రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రా కాంట్రాక్టర్లకు తొత్తుగా మారిందని అఖిలపక్షం నాయకులు ఆరోపించారు. సోమవారం కొల్లాపూర్‌లోని గాంధీచౌక్‌లో నీళ్లు, నిర్వాసితుల సమస్యలపై అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సతీష్‌మాదిగ, జిల్లా అధ్యక్షుడు డాక్టర్.పగిడాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బీరం.హర్షవర్ధన్‌రెడ్డి హాజరై ప్రసంగించారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో పటేల్, పట్వారీ వ్యవస్థను మళ్లీ అమల్లోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అందుకే త్వరలో భూ సమగ్ర సర్వే చేపట్టబోతున్నారన్నారు. పరిపాలన పూర్తిగా దొరల చేతుల్లోకి వెళ్లిందని.. వారిని గ్రామాల నుంచి తరమాల్సిన రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. పాలమూరు ప్రాజెక్టు వల్ల కొల్లాపూర్‌కు పూర్తిగా అన్యాయం జరుగుతోందన్నారు. ప్రాజెక్టును జూరాల వద్దనే నిర్మించాలన్నారు. ఉత్తర తెలంగాణ తరహాలోనే కొల్లాపూర్‌లోని నిర్వాసితులకు కూడా ఎకరాకు రూ.12లక్షల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. శ్రీశైలం ప్రాజెక్టు నిర్వాసితులకు ఇంటికో ఉద్యోగం కల్పించాలన్నారు. నీళ్లు, నిర్వాసితులు సమస్యల పరిష్కారం కోసం అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాలు చేస్తామన్నారు. ధర్నాలో సీపీఐ జిల్లా నాయకులు ఎస్‌ఎండీ.ఫయాజ్, సీపీఎం నాయకులు ఈశ్వర్, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు పసుపుల రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు రత్నప్రభాకర్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, గాలియాదవ్, టీడీపీ నాయకులు చంద్రశేఖర్‌శెట్టి, పసుపుల నర్సింహా, శివానందం తదితరులు ప్రసంగించారు.



మాట్లాడుతున్న బీరం హర్షవర్ధన్‌రెడ్డి

Zone Guide

రేపటి నుంచి రుణాలకు ఇంటర్వ్యూలు

కొల్లాపూర్: నగర పంచాయతీ పరిధిలో ఎస్సీ కార్పొరేషన్ రుణాలు 52యూనిట్లు మంజూరయ్యాయి. 30, సెప్టెంబర్ 1వ తేదీన ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు కమిషనర్ రామలింగం వెల్లడించారు. 30న ఎస్‌బీహెచ్, ఎస్‌బీఐ పరిధిలో ఉదయం 10గంటలకు ఎంపీడీఓ కార్యాలయంలో, సెప్టెంబర్ 1న ఉదయం సీబీఐ, మధ్యాహ్నం ఆంధ్రాబ్యాంకులోఇంటర్వ్యూలు ఉంటాయన్నారు.

రైతులకు చెక్కులు మంజూరు

పెద్దకొత్తపల్లి: మిషన్ భగీరథ పనుల్లో భూములు కోల్పోయిన చెన్నపురావుపల్లి, కల్వకోల్, కొత్తపేటకు చెందిన 133మంది రైతులకు రూ.60లక్షల 34వేల 700ల చెక్కులు మంజూరు అయినట్లు తహసీల్దార్ అశోక్ తెలిపారు. చెక్కులను కలెక్టరేట్‌లో పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

విశ్వబ్రాహ్మణ మండల కమిటీ ఏర్పాటు

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద సోమవారం విశ్వబ్రాహ్మణులు సమావేశం నిర్వహించి మండల కమిటీ ఎన్నుకున్నట్లు ఆ సంఘం గౌరవాధ్యక్షుడు నిరంజనచారి తెలిపారు. నూతన అధ్యక్షుడుగా బ్రహ్మచారి, ఉపాధ్యక్షులుగా యాదగిరిచారి, ప్రధాన కార్యదర్శిగా జనార్దనచారితోపాటు ఇతర కమిటీని ఎన్నుకున్నారు.

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

కొల్లాపూర్ రూరల్:/పెద్ద కొత్తపల్లి: నాటిన ప్రతి మొక్కను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని.. ప్రతి ఇంటి ముందు పది మొక్కలు నాటి సంరక్షించాలన్నాని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. హరితహార కార్యక్రమంలో భాగంగా సోమవారంకొల్లాపూర్ మండలం రామాపురం, కొల్లాపూర్ ప్రధాన రహదారులపై, పెద్దకొత్లపల్లి మండలం కల్వకోల్‌లో సాయంత్రం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ సుధాకర్, జెడ్పీటీసీ వెంకటయ్య, ఎంపీపీ వెంకటేశ్వర్‌రావు, వైస్‌ఎంపీపీ రాముడు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపీడీఓ విజయ్‌కుమార్‌శర్మ, కొల్లాపైర్ ఎంపీపీ చిన్న నిరంజన్‌రావు, జెడ్పీటీసీ హన్మంతునాయక్, సింగిల్‌విండో చైర్మన్ రఘుపతిరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంచంద్రారెడ్డి టీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


మొక్కకు నీరు పోస్తున్న మంత్రి జూపల్లి

బాధిత కుటుంబానికి చెక్కు పంపిణీ

కొల్లాపూర్‌రూరల్: పట్టణానికి చెందిన శ్రీనివాస్‌యాదవ్ ఇటీవల ప్రమాదవశాత్తు మృతిచెందాడు. సీఎం సహాయ నిధి నుంచి రూ.2లక్షలు మంజూరయ్యాయి. ఆ చెక్కును భార్య వరాలమ్మకు మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం అందజేశారు. టీఆర్‌ఎస్ నేత నర్సింహారావు, మహేష్, రహీంపాష తదితరులు ఉన్నారు.

మిషన్ భగీరథ పైపులైన్లపై అవగాహన

పెద్దకొత్తపల్లి: గ్రామాలలో మిషన్ భగీరథ పైపులైన్లు ఎలా వేయాలన్న దానిపై సర్పంచ్‌లకు సోమవారం అవగాహన సదస్సు నిర్వహించినట్లు మిషన్ భగీరథ పైపులైన్ అధికారి సురేష్ అగర్వాల్ వివరించారు. మేయిన్ పైపులైన్‌తోపాటు సబ్ పైపులైన్ ఎలా వేయాలో వివరించారు. ఎంపీపీ వెంకటేశ్వర్‌రావు, ఎంపీడీఓ విజయ్‌కుమార్‌శర్మ, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

భారీ వర్షానికి పంటనష్టం

పెంట్లవెల్లి: మండలంలోని గోప్లాపూర్‌లో ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి బోయ సహదేవుడు అనే రైతు వేసిన 20ఎకరాల వరి పంటకు పూర్తిగా నష్టం కలిగింది. పైనుంచి వచ్చే వరద నీరు, దానికితోడు జూరాల నీరు జమకావడంతో కాల్వలు తెగి వరిపొలాలు నీళ్లపాలయ్యాయి. అధికారులు పంటలను పరిశీలించి ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందించాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వినాయక మండపాల పరిశీలన

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సీఐ శ్రీనివాసరావు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా యువక బృందాలతో మాట్లాడుతూ.. ఎలాంటి గొడవలు పడకుండా నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని, ఎవరికీ ఇబ్బంది కలగకుండా సౌండ్ సిస్టమ్ పెట్టుకోవాలన్నారు. ప్రతి వినాయకుడి వద్ద పర్మిషన్ పరిశీలించారు.

మద్యపాన నిషేధం అమలుపర్చాలి

కొల్లాపూర్: పెద్దకొత్తపల్లి మండలం కల్వకోల్‌లో మద్యపాన నిషేధాన్ని అమలుపర్చాలని కోరుతూ గ్రామానికి చెందిన పలువురు కొల్లాపూర్‌లోని ఎక్సైజ్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామంలో సంతకాల సేకరణ కూడా చేశామని వివరించారు. బొక్కలయ్య, వెంకటస్వామి, సుధాకర్, రాముడు, శివఉన్నారు.

విద్యార్థులకు రుబెల్లా వ్యాక్సిన్

పెంట్లవెల్లి: మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సోమవారం రుబెల్లా వ్యాక్సిన్‌ను అందజేశారు. ఏఎన్‌ఎం మంజుల, తహసీల్దార్ వెంకటరమణ, ఏఓ నరేష్‌కుమార్, ఏడీ నాగులు, హెచ్‌ఎం ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

గొర్రెలకాపరుల మండల కమిటీ ఎన్నిక

తెలకపల్లి: గొర్రెలకాపరుల మండల కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడగా చెన్ననర్సింహా, ఉపాధ్యక్షులుగా ఎల్లయ్య, శ్రీనివాసులు, కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎల్లయ్యతోపాటు ఇతర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

కోడేరు: ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం ప్రజావాణికి 20మంది తమ సమస్యలను పరిష్కరించాలని దరఖాస్తు చేసుకున్నారు. విరాసత్ కు ఆరు, పింఛనకు 8 ఇతర ఫిర్యాదులు వచ్చాయని ఎంపీడీఓ రాములుతెలిపారు.

కొల్లాపూర్: తహసీల్దార్ కార్యాలయానిక8వినతులు వచ్చాయి. తహసీల్దార్ సరస్వతి, ప్రత్యేక అధకారి సుధాకర్, కమిషనర్ రామలింగం పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: తహసీల్దార్ కార్యాలయానికి రెండు ఫిర్యాదులు అందినట్లు స్పెషల్ ఆఫీసర్ వేణుగోపాల్ తెలిపారు.


ప్రజావాణిలో దరఖాస్తులు ఇస్తున్న ప్రజలు

పెంట్లవెల్లి: తహసీల్దార్ కార్యాలయంలో ఒక్క ఫిర్యాదు అందలేనదని తహసీల్దార్ వెంకటరమణ తెలిపారు.

విధులను నిర్లక్ష్యం చేస్తే సహించం

కోడేరు: ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే వైద్య సిబ్బంది విధి నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేదే లేదని డాక్టర్ రాజశేఖర్ హెచ్చరించారు. సోమవారం కోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణలో నిర్వహించిన వైద్య సిబ్బంది సమావేశంలో ఆయన మాట్లాడారు. గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం గురించి విస్తృతంగా ప్రచారం చేయడమేకాక గర్భిణులు ప్రభుత్వ ఆస్పత్రిలోనే కాన్పులు చేయించుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. ల్యాబ్ టెక్నీషియన్ నారాయణ, వెంకటేష్, పార్వతమ్మ ఉన్నారు.


పెద్దకొత్తపల్లిలో..

కొనసాగుతున్న పూజలు

కొల్లాపూర్/పెద్దకొత్తపల్లి: కొల్లాపూర్‌లో వినాయక విగ్రహాల వద్ద సోమవారం పూజలు కొనసాగాయి. పలుచోట్ల వినాయక విగ్రహాలకు నిమజ్జనాలు చేశారు. పట్టణంలోని గ్రంథాలయం ఎదురుగా మొబైల్ షాపుల నిర్వాహకులు ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద ఉట్లుకొట్టే కార్యక్రమం నిర్వహించారు.


కొల్లాపూర్: మొబైల్‌షాపుల నిర్వాహకులు



ఒరిగిన విద్యుత్ స్తంభాలు



ఒరిగిన విద్యుత్ స్తంభం

వంగూరు: మండలంలోని వంగూరు, సర్వారెడ్డిపల్లి శివార్లలోని వ్యవసాయ పొలాల్లో విద్యుత్ స్తంభాలు ఒరిగిపోయాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9440779792

హరితహారం లక్ష్యం..
అమలులో నిర్లక్ష్యం



మొక్కలు లేక ఖాళీ అయిన నర్సరీ

- నర్సరీల్లో కనిపించని మొక్కలు
- నాటిన మొక్కలు ఎండుతున్న వైనం
- పట్టించుకోని అధికారులు

వంగూరు: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హరితహార పథకం అధికారుల నిర్లక్ష్యం, ముందుచూపు లేకపోవడంతో నీరుగారిపోతుంది. ప్రకృతి సహకరించకపోవడంతో నాటిన మొక్కలు ఎండిపోతున్నాయి. వర్షం వస్తే మొక్కలు నాటుదామంటే నర్సరీల్లో మొక్కలు లేవు.

వివిధ గ్రామాల్లో..

మండలంలోని వివిధ గ్రామాల్లో మూడు రోజుల క్రితం వర్షం కురిసినప్పటికీ నాటేందుకు మండలంలో ఉన్న 5నర్సరీల్లో మొక్కలు లేవు. శనివారం తుమ్మలపల్లిలో నిర్వహించిన హరితహారంలో మొక్కలు నాటేందుకు ఇతర మండలాల నుంచి తెప్పించినట్లు తెలుస్తుంది. వంగూరు మండలంలో 5 ఫారెస్టు, ఒక ఈజీఎస్ నర్సరీలు ఉన్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం, నిర్వహణలోపం కారణంగా మొక్కలు లేవు. ఉన్న మొక్కలు ఎండిపోయాయి. నర్సరీలకు అందని నిర్వహణ డబ్బులు మండలంలో ఉన్న నాలుగు ఫారెస్టు నర్సరీలకు నిర్వహణకు సంబంధించి అందాల్సిన డబ్బులు 8నెలల నుంచి అందడం లేదు. డబ్బులు అందకపోవడంతో అక్కడ పని చేసే కూలీలు సక్రమంగా పని చేయకపోవడం, సమయానికి నీరు పోయకపోవడంతో మొక్కలు ఎండిపోయినట్లు తెలుస్తుంది.

లక్ష్యం 9.6లక్షలు, నాటిన మొక్కలు 2.25లక్షలు

హరితహారంలో భాగంగా ప్రతి గ్రామపంచాయతీకి 40వేల మొక్కల చొప్పున వంగూరు, చారకొండ మండలాల్లోని 24 గ్రామపంచాయతీల్లో 9.6లక్షల మొక్కలు నాటాల్సి ఉంది. ఇప్పటివరకు 2.25లక్షల మొక్కలు మాత్రమే నాటారు. నాటిన మొక్కలకు అతీగతీ లేదు. పలు ప్రాంతాల్లో ఎండిపోతున్నాయి.

డబ్బులు అందడంలేదు...

తన వ్యవసాయపొలంలోని కొంతభాగాన్ని ఫారెస్టు శాఖ నిర్వహిస్తున్న హరితహారంలో మొక్కలు పెంచేందుకు లీజుకు ఇచ్చాను. 10నెలల నుంచి లీజు డబ్బులు లేవు. రోజూ నీళ్లు పోస్తున్న కూలీలకు డబ్బులు అందడం లేదు. ఎన్నిసార్లు అధికారులకు తెలిపినా పట్టించుకోవడం లేదు.

– కృష్ణయ్య, వంగూరు

న్యూస్ బాక్స్

డయల్ యువర్ డీఎంకు 8 ఫిర్యాదులు

కల్వకుర్తి రూరల్: పట్టణంలోని ఆర్టీసీ డిపోలో సోమవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి నియోజకవర్గం పరిధిలోని ఎనిమిదిమంది ప్రయాణికులు ఫోన్‌చేసి పలు సూచనలు చేసినట్లు డీఎం సుధాకర్ తెలిపారు. వంగూరు, డిండి వైపు నడిపే బస్సు వేళలో మార్పులు చేయాలని షటిల్ బస్సు సమయాన్ని మార్చాలని, కల్వకుర్తి, మాడ్గుల, ఇబ్రహీంపట్నం, చారకొండ, డిమడి మీదుగా శ్రీశైలానికి బస్సు నడపాలని, కల్వకుర్తి నుంచి కొల్లాపూర్‌కు నూతన బస్సు వేయాలని కోరారు. మహేశ్వరం గేట్ వద్ద బస్సు ఆపాలని వినియోగ దారులనుంచి వినతులు వచ్చినట్లు డీఎం చెప్పారు. వీటన్నింటిని పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

గ్రామ పంచాయతీ భవనానికి భూమిపూజ

ఊర్కొండ: మండల కేంద్రంలోని ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.13.50లక్షలలో నూతన గ్రామ పంచాయతీ భవనానికి సోమవారం సర్పంచ్ శ్రీనివాసులు, ఎంపీటీసీ నిర్మలమ్మ భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు గోపాల్‌రెడ్డి, సుగుణమ్మ, లక్ష్మయ్య, నారాయణ, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని గణనాథుడికి వినతి

కల్వకుర్తి రూరల్: పట్టణంలోని ఏడోవార్డులో నెలకొన్న సమస్యలను పాలకులు పట్టించుకోవడంలేదని కాలనీవాసులు వినాయక విగ్రహానికి మంగళవారం వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో మల్లేష్ యాదవ్, అరుణ, స్వరూప, అలివేల, యశోద, శ్యామలమ్మ, చరన్, ఉమేశ్, సాయి అనిల్, సందీప్, చింటు ఉన్నారు.

బోర్ డ్రిల్లింగ్ పనులు ప్రారంభం

కల్వకుర్తి రూరల్: మండలంల్నో తాండ్రలో సోమారం బోర్ డ్రిల్లింగ్ పనులు ప్రారంభించారు. సర్పంచ్ తనయుడు సురేందర్‌రెడ్డి విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి నిధుల నుంచి బోర్ డ్రిల్లింగ్‌ను ప్రారంభించారు. గ్రామంలో తీవ్రమైన తాగునీటి ఎద్దడి నివారణకు బోర్ డ్రిల్లింగ్ పనులు చేపట్టినట్లు సురేందర్‌రెడ్డి చెప్పారు.

'ప్రజావాణి'కి ఫిర్యాదుల వెల్లువ



వెల్దండ: ఫిర్యాదు ఇస్తున్న తుమ్మలకుంటతండా గిరిజనులు

వెల్దండ: మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి ఆయా గ్రామాల ప్రజలు అధికారులకు పిర్యాదు చేశారు. తుమ్మలకుంటతండాను కుప్పగండ్లలో పంచాయతీలోని కొనసాగించాలని గిరిజనులు వినతిపత్రం అందజేశారు. అలాగే వివిధ గ్రామాలకు చెందిన మహిళలు అధిక సంఖ్యలో సిలిండర్ గ్యాస్ కనెక్షన్ కోసం దరఖాస్తుచేసుకున్నారు. ప్రజలు ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి హన్మంత్, తహసీల్దార్ సైదులు, ఎంపీడీఓ వెంకటేశ్వర్లరావు, పీఆర్ ఏఈ చంద్రశేఖర్, ఎంఈఓ రాంగోపాల్, ఏపీఎం రాములునాయక్, ఏఓ మంజుల, ఐసీడీఎస్ అధికారి పద్మ, ఆర్టీకల్చర్ అధికారి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

స్పందన కరువు

ఊర్కొండ: మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి ఒక ఫిర్యాదు వచ్చినట్లు తహసీల్దార్ రాంరెడ్డి తెలిపారు. ఫిర్యాదులను పరిశీలించి వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు.

ఐక్యంగా పోరాడుదాం



గ్రామ కమిటీకి నియామకపత్రం అందజేస్తున్న నాయకులు

వెల్దండ: ముదిరాజ్ హక్కులను సాధించుకోవడానికి ఐక్యంగా పోరాటం చేయాలని ముదిరాజ్ మహాసభ యువజన రాష్ట్ర కార్యదర్శి గొడుగు చెన్నయ్య పేర్కొన్నారు. మండలంలోని చౌదర్‌పల్లిలో ముదిరాజ్ కులస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ముదిరాజ్‌లను పట్టించుకోవడం లేదన్నారు. ముదిరాజ్‌లు ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలన్నారు. అనంతరం గ్రామ కమిటీని, యువజన విభాగం కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ మండల అధ్యక్షుడు అన్నేపు వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి పురుగుల నర్సింహ, లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

సకాలంలో వ్యవసాయ రుణాలు ఇవ్వాలి



వంగూరు: బ్యాంకుల్లో సకాలంలో వ్యవసాయ రుణాలు ఇవ్వాలి. కొత్తరుణాలకు వెళితే నెలలు పడుతుంది. గతంలో తీసుకున్న రుణాలను చెల్లించి కొత్త రుణం కావాలంటే కూడా నెలకు పైగా పడుతుంది. దీంతో వ్యవసాయ పనులు మానేసి బ్యాంకుల చుట్టూ తిరగాల్సి వస్తుంది. ఐటీబీలో సకాలంలో వ్యవసాయ రుణాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి. –సత్యం, రైతు, తుమ్మలపల్లి

సీసీ రోడ్లు నిర్మించాలి



వంగూరు: మండల కేంద్రంలోని అన్ని కాలనీల్లో సీసీ రోడ్లు నిర్మించాలి. అలాగే మురుగు కాల్వలు ఏర్పాటు చేస్తే వర్షాకాలంలో ఇబ్బందులు ఉండవు. వర్షాకాలం కావడంతో మురుగు చేరుకుని దోమలు అధికమై వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. – కృష్ణ, వంగూరు

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

సాక్షి
నాగర్‌కర్నూల్
మంగళవారం । ఆగస్టు । 29 । 2017
మన కల్వకుర్తి
12



వెండితెర



కల్వకుర్తిలో..

పార్థసారథి : అర్జున్‌రెడ్డి
అశోక : వీఐపీ–2
నేషనల్ : జయ జానకి నాయక

స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని ధర్నా



సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా చేస్తున్న గ్రామస్తులు

వంగూరు: మండలంలోని సర్వారెడ్డిపల్లి, కోనేటిపూర్ గ్రామాల సమీపంలో నిర్మిస్తున్న 420కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో భూములు కోల్పోయిన స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని, అలాగే నాణ్యమైన పనులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ సోమవారం సబ్‌స్టేషన్ ఎదుట స్థానికులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా సర్వారెడ్డిపల్లి, కోనేటిపూర్ సర్పంచులు పుల్లయ్య, వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ కోనేటిపూర్, సర్వారెడ్డిపల్లిల సమీపంలో ఉన్న సబ్‌స్టేషన్‌కు నల్గొండ జిల్లా డిండిపేరు పెట్టడం ఏంటని ప్రశ్నించారు. ధర్నాకు స్పందించి ట్రాన్స్‌కో కన్‌స్ట్రక్షన్ ఎస్‌ఈ రామకోటి ఫోన్‌లో మాట్లాడి సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, జగన్, శ్రీశైలం, సూర్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు సమాజ మార్గదర్శకులు

కల్వకుర్తి రూరల్: ఉపాధ్యాయులు సమాజ మార్గదర్శకులని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని గుండూరు పాఠశాల హెచ్‌ఎం శివరామశర్మ పదవీవిరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం శివరామశర్మను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి, ప్రజాకవి గోరేటి వెంకన్న, జెడ్పీటీసీ అశోక్‌రెడ్డి, ఎంపీపీ రామేశ్వరమ్మ, పీఏసీఎస్ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, గుర్తింపు సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాశ్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శాంతియుతంగా జరుపుకోవాలి

ఊర్కొండ: గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్‌ఐ బాలకృష్ణ సూచించారు. సోమవారం మండలంలోని వివిధ గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మద్యం సేవించి ఉత్సవాల్లో పాల్గొనరాదన్నారు.

Zone Guide

ఉపాధికి దరఖాస్తుల ఆహ్వానం

వెల్దండ: ప్రభుత్వం గిరిజన నిరుద్యోగులకు మాడా పథకం ద్వారా ఉపాధి పొందడానికి నిధులను విడుదల చేసిందని ఎంపీడీఓ వెంకటేశ్వర్లరావు పేర్కొన్నారు. నిరుద్యోగ యువతీ, యువకులు యూనిట్ల కోసం దరఖాస్తుల చేసుకోవాలన్నారు. సెప్టెంబర్ 15వరకు చివరి గడువు ఉందన్నారు. పూర్తి వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని ఆయన తెలిపారు.

ఆధునిక వ్యవసాయంతోనే అధిక దిగుబడి

వంగూరు: వ్యవసాయంలో అధిక దిగుబడి సాధించాలంటే ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంభించాలని వ్యవసాయ శాఖ ఏడీ శ్రీనివాసరాజు అన్నారు. సోమవారం వంగూరు మండల కేంద్రంలో పత్తిపంటను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు.

బోరు డ్రిల్లింగ్ పనులు ప్రారంభం

వెల్దండ: మండలం బొల్లంపల్లి పంచాయతీ పరిధిలోని కల్యాణ్‌వాగుతండాలో సోమవారం ఎంపీటీసీ జయప్రకాష్ బోరు డ్రిల్లింగ్ పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో సింగల్‌విండో ఛైర్మన్ మోహన్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ వెంకటయ్యగౌడ్, నాయకులు సంజీవ్‌కుమార్, అంజయ్య, రామచందర్, సురేష్, లచ్చిరాం, హన్మంత్, దాస్, సూర్యా, భిక్షపతి, కీమ్యా,జావర్, మర్యా పాల్గొన్నారు.

చిత్తశుద్ధితో పనిచేయాలి

- ఎమ్మెల్యే గువ్వల బాల్‌రాజ్
- మండల సర్వసభ్య సమావేశం
- సమస్యలపై సభ్యుల గళం



మాట్లాడుతున్న అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాల్‌రాజ్

వంగూరు: ప్రజాసమస్యల పరిష్కారం, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల అమలులో అధికారులు, ప్రజాప్రతినిధులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాల్‌రాజ్ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ భాగ్యలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు సమస్యలను లేవనెత్తారు. గ్రామాల్లో నెలకొన్న తాగునీటి ఎద్దడిని తీర్చాలన్నారు. అలాగే గతంలో ట్యాంకర్ల ద్వారా నీటిని అందించిన బిల్లులను చెల్లించాలని కోనేటిపూర్ సర్పంచ్ వెంకటేశ్వర్‌రావు డిమాండ్ చేశారు.

రేషన్‌కార్డుల్లో పేర్లు మారడంతో..

రేషన్‌కార్డులలో పేర్లు మారడం, గ్రామాల్లో ఉన్న మినరల్‌ప్లాంట్లకు అనుమతులు లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని సిరసనగండ్ల ఎంపీటీసీ సభ్యులు నర్సింహారెడ్డి అన్నారు. ఉపాధిహామీ పథకంలో మరుగుదొడ్లు కట్టుకున్నప్పటికీ బిల్లులు రావడం లేదని వంగూరు ఎంపీటీసీ సభ్యులు సత్యనారాయణ సభదృష్టికి తెచ్చారు.

సమస్యలు పరిష్కరించాలి

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కృషిచేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రాష్ట్రప్రభుత్వం చేపడుతున్న భూసమగ్ర సర్వేకు అందరూ సహకరించాలన్నారు. ఉపాధి హామీ సిబ్బంది నిర్లక్ష్యాన్ని వీడకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. వంగూరు మండలంలో ఎంతో ప్రాధాన్యతగల దండు బాట రోడ్డుకు త్వరలో నిధులు మంజూరు చేయిస్తానని ఆయన తెలిపారు. సమావేశంలో జెడ్పీటీసీ భీముడునాయక్, ప్రత్యేక అధికారిణి బాలమణి, తహసీల్దార్ సుశీల్‌కుమార్, ఎంపీడీఓ జయసుధ, ఉపాధ్యక్షులు ఛక్రు, మార్కెట్ వైస్‌ఛైర్మన్ జైపాల్, పీఏసీఎస్ వైస్‌ఛైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

సద్వినియోగం చేసుకోవాలి

భాగ్యలక్ష్మి, ఎంపీపీ, వంగూరు

(అంశం : ప్రభుత్వ పథకాలు)



వంగూరు: అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ భాగ్యలక్ష్మి అన్నారు. సోమవారం ఆమె 'సాక్షి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించారు.

ప్రశ్న: ప్రజలకు నేరుగా ఉపయోగపడే పథకాలేమిటి.?

జవాబు: వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు నెల నెలా పింఛన్లు ఇవ్వడం, కల్యాణలక్ష్మి, పథకం, రుణమాఫీ తదితర పథకాలు నేరుగా ప్రజలకు అందుతున్నాయి.

ప్రశ్న: వివిధ గ్రామాల్లో కొందరు వృద్ధులకు పింఛన్లు అందడం లేదా.?

జవాబు: 200మంది అర్హులకు పింఛన్లు రావడం లేదు. ఈ విషయమై డీఆర్‌డీఏ అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. త్వరలో పింఛన్లు ఇప్పిస్తాం.

ప్రశ్న: సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేందుకు మీరు చేస్తున్న కృషి ఏమిటి.?

జవాబు: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పలు సంక్షేమ పథకాలను ప్రజలకు చేరేందుకు తనవంతుగా కృషి చేస్తున్నాను. అన్ని ప్రభుత్వశాఖల అధికారులు సహకరిస్తే మరింతగా పనిచేయడానికి అవకాశం ఉంది.

వినాయక నిమజ్జనానికి చెరువుల పరిశీలన

వెల్దండ: మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాల నిమజ్జనానికి సంబంధించి చెరువులు, కుంటలను ఎస్‌ఐ రాంమూర్తి సోమవారం పరిశీలించారు. కొండకత్వలో నీరు అందుబాటులో ఉండడంతో వెల్దండలో ప్రతిష్ఠించిన విగ్రహాలను ఇక్కడే నిమజ్జనం చేసుకోవాలన్నారు. అలాగే బొల్లంపల్లి, చెర్కూర్, పెద్దాపూర్‌లోని చెరువులను పరిశీలించారు. నిమజ్జనంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

కల్వకుర్తి రూరల్: మండలంలోని మార్చాల గ్రామానికి చెందిన జగదయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందాడు. దహన సంస్కారాలకు వారం క్రితం వాసవీక్లబ్ ఆధ్వర్యంలో రూ.10వేలు ఆర్థికసాయం అందించారు. సోమవారం గ్రామానికి చెందిన చిన్న అల్వాల్‌రెడ్డి కుమారుడు శ్రీధర్‌రెడ్డి సమకూర్చిన రూ.10వేల ఆర్థిక సాయం మాజీ ఉప సర్పంచ్ పుల్లారెడ్డి జగదయ్య భార్యకు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వట్టెం కృష్ణయ్య, మాజీ ఎంపీపీ మాధవయ్య, వార్డు సభ్యులు నరేశ్‌గౌడ్, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

పంజుగులలో అభివృద్ధి పనులు

కల్వకుర్తి రూరల్: మండలంలోని పంజుగుల గ్రామంలో సోమవారం సర్పంచ్ యాదగిరి రెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. అనంతరం గ్రామంలో సీసీ రోడ్లు, మురుగు కాల్వల అభివృద్ధి పనులకు సర్పంచ్ యాదగిరి రెడ్డి శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్‌రెడ్డి, ఉప సర్పంచ్ కొండలు, ఎంపీటీసీ రామకిష్టయ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

కనుల పండువగా నవరాత్రి ఉత్సవాలు



కల్వకుర్తి రూరల్: పూజలు చేస్తున్న ఎస్‌ఐ జలంధర్



కల్వకుర్తి రూరల్: దాండియా ఆడుతున్న మహిళలు

కల్వకుర్తి రూరల్: కల్వకుర్తి పట్టణంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఏకదంతుడి నవరాత్రి ఉత్సవాలు వేడుకగా జరుగుతున్నాయి. రాత్రివేళలో అన్ని మండపాలల్లో పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. మహిళలు, యువతులు దాండ్య నృత్యాలతో ఉత్సవాలకు మరింత వన్నె తెస్తున్నారు. భక్త బృందాలు దాతల సహకారంతో అన్నదానం చేపడుతున్నారు. విద్యానగర్, కాటన్‌మిల్లు వద్ద అన్నదాన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. విద్యానగర్‌లో ఎస్‌ఐ జలయంధర్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి అన్నదానం చేశారు. కార్యక్రమంలో నగర పంచాయతీ ఛైర్మన్ శ్రీశైలం, ఆలయ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు కె.గోవర్ధన్, కాటన్‌మిల్లు కార్మిక అధ్యక్షుడు సూర్యప్రకాశ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

వెల్దండ: మండలంలో ప్రతిష్ఠించిన గణనాథులకు భక్త బృందాల ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. కుప్పగండ్లలో హన్‌మాన్ భక్త బృందం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుడికి ఎంపీటీసీ అనుసుజ ప్రత్యేక పూజలు చేశారు.



వెల్దండ: కుప్పగండ్లలో..